తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు, fb.com/vaartha

PUBLISHED FROM ONGOLE, GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 106, పేజీలు : 12 వెల : 6.50



ఆదివారం గత వారం సంచికలపై వివరాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


ఆర్జేడి ఎమ్మెల్యే, ఎంపి ఇళ్లలో సిబిఐ సోదాలు 9లో

బెంగాల్‌ను త్యాగం చేస్తే కాంగ్రెస్‌కు మద్దతు: మమత

## జూన్ 15 లోగా ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

### -మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ,మే16, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్‌ల కోసం దరఖాస్తులన్నింటిని పరిష్కరిస్తామని ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు అందిన అభ్యర్థనలన్నింటిని పరిశీలిస్తున్నామన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు అందివ్వాలనే ఉద్దేశానికి అనుగుణంగా కరెంటు కనెక్షనులను జూన్ 15లోగా మంజూరు చేస్తామన్నారు. ఆ దిశలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంగళవారం ఇంధనశాఖ నుంచి విడుదలైన ప్రకటనలో సీఎం జగన్ తీసుకుంటున్న పకడ్బంది చర్యలతో రైతులకు వ్యవసాయానికి పగటిపూట విద్యుత్తును తొమ్మిది గంటలపాటు నిరాటకంగా అందిస్తోందన్నారు. రైతులకు పగటిపూటఅందించే విద్యుత్తు విషయంలో ఇబ్బందులుండకూడదన్నారు. ≫2



## వడగాడ్పులతో విలవిల

## నిప్పుల కొలిమిలా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

48°లకు చేరిన ఉష్ణోగ్రతలు

వడదెబ్బకు ఎపిలో ఆరుగురు, తెలంగాణలో ముగ్గురు మృతి

పోలవరంలో వంద ఎకరాల్లో వరికుప్పలకు మంటలు

మరో 3 రోజులు ఇదే పరిస్థితి

**న్యూస్‌నెట్ వర్క్ / ప్రభాతవార్త**

వాయువ్య భారతదేశం నుంచి వీస్తున్న ఉష్ణగాలుల ప్రభావంతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు స్థాయిని మించి గరిష్టానికి చేరుకున్నాయి. ఏకంగా 45 నుంచి 48 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు రోడ్లపైకి రాలేని పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర తీరంలోని ప్రాంతాల్లో తేమతో కూడిన వాతావరణం కొనసాగడంతో ఉక్కపోతలు అధికంగాఉన్నాయి. రాత్రివేళల ఉష్ణోగ్రత్తల్లో కూడా స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. ఉత్తరాంధ్ర, కోస్తా ఆంధ్రప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. తెలంగాణలో ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, నల్గొండ ప్రాంతాల్లో వడగాలుల ప్రభావం అధికంగా ఉంది. మంచిర్యాలలో ≫2



## నైరుతి పవనాలు 4 రోజులు ఆలస్యం!

## జూన్ 4న కేరళలోకి ప్రవేశం?

ఈ యేడు సగటున సాధారణ వర్షపాతమే

సీజన్ ద్వితీయార్థంలో 67% వర్షపాతం ఉండొచ్చని అంచనా

కొన్నిచోట్ల అధిక వర్షపాతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది కేరళలోకి కొంచెం ఆలస్యంగా ప్రవేశిస్తాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. జూన్ 4వ తేదీకి నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించే అవకాశం ఉందని వెల్లడించింది. సాధారణంగా ఏటా జూన్ 1నకేరళలోకి రుతుపవనాలుప్రవేశిస్తాయి. ఈఏడాది మాత్రం కాస్త ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. 2022లో మే 29న, 2021లో జూన్ 3న, 2020లో జూన్1న కేరళలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ≫2

# ప్రతి అడుగులోనూ మంచి చేస్తున్నాం



మంగళవారం బాపట్ల జిల్లా నిజాంపట్నంలో 'వైఎస్సార్ మత్స్యకార భరోసా' సాయం లబ్దిదారుల ఖాతాల్లో జమచేసిన సభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్ మోహన్ రెడ్డి

వైఎస్సార్ మత్స్యకార భరోసా సభలో సిఎం జగన్

ఐదో విడత నిధులు విడుదల

చంద్రబాబు అంటే గుర్తుకొచ్చేది వెన్నుపోటే

**గుంటూరు- ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్ష నేత చంద్రబాబు పొత్తులు, ఎత్తులు,కుయుక్తులనే నమ్ముకున్నారని, ఆయనకు ఒంటరిగా 175 స్థానాల్లో పోటీ చేసే దమ్ములేదని సిఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉంటే అమరావతి, అధికారంపోతే జూబ్లీహిల్స్ లో ఉంటారన్నారు. ఎపిలో దోచుకుని హైదరాబాద్‌లో ఉండటం వీరిపని అని విమర్శించారు. ఎపిలోనే నా శాశ్వత నివాసం ఉంది.. ప్రతిపక్షంలో ఉన్నపుడే తాడేపల్లిలో ఇళ్లుకట్టుకుని ఉంటున్నానని ఆయన గుర్తుచేశారు. ప్రధానులు, రాష్ట్రపతులను చేశానన్న పెద్ద మనిషి, ఒంటరిగా బరిలోకి దిగే దమ్ముందా? అని సవాలు విసిరారు. 175 స్థానాల్లో పోటీ చేసే సత్తా చంద్రబాబుకు లేదని, ఆయనకు మైదానాల్లో సభలు పెట్టే ధైర్యం కూడా లేదన్నారు. చంద్రబాబు, ఆయన పార్టీ వెంటిలేటర్‌పై ఉందని ఎద్దేవా చేశారు. అలాంటి వాళ్ల ప్రజలకు మంచి చేయగలరా? అని ప్రశ్నించారు. బాపట్ల జిల్లా నిజాంపట్నం వేదికగా ఐదో విడత వైఎస్సార్ మత్స్యకార భరోసా నిధులను సిఎం జగన్ విడుదల చేశారు. కంప్యూటర్‌లో బటన్ నొక్కి 1,23,519 మత్స్యకార కుటుంబాల ఖాతాల్లో రూ.231 కోట్లు జమచేశారు. నిజాంపట్నం బహిరంగ సభలో సిఎం జగన్ ప్రజల నుద్దేశించి మాట్లాడారు. దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం నిజాంపట్నం నుంచి చేస్తున్నామన్నారు. చేపల వేట నిషేధ సమయంలో సముద్రాన్నే నమ్ముకున్న మత్స్యకార అన్నదమ్ముల కుటుంబాలన్నింటికీ కూడా ఎలాంటి ఇబ్బంది రాకూడదని, వారికి అన్నిరకాలుగా తోడుగా ఉండాలని, సముద్రానికి వెళ్లే పరిస్థితి వారికి ఉండదు కాబట్టి ≫2



## నిరుద్యోగ రహితం చేయడమే ప్రధాని లక్ష్యం

### కేంద్రమంత్రి కౌశల్ కిశోర్

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశంలో నిరుద్యోగంలేకుండా చేయాలనే లక్ష్యంతోనే ప్రధాని నరేంద్రమోడీ సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వహిస్తున్నారని కేంద్ర మంత్రి కౌశల్ కిశోర్ అన్నారు. విజయవాడ రైల్వే డీఆర్‌ఎం కార్యాలయంలో 5వ రోజ్‌గార్(జాబ్) మేళాకు ముఖ్యఅతిధి ఆయన హాజరయ్యారు. విజయవాడ డివిజన్ పరిధిలో వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో 300మందికి నియామక పత్రాలు కౌశల్ కిశోర్ అందజేసారు. రోజ్‌గార్ కింద దేశ వ్యాప్తంగా 10లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారన్నారు. అందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక నియామక పత్రాలు అందజేస్తున్నారన్నారు. రోజ్‌గార్‌మేళాలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా నియమితులైన సుమారు 71,000 మంది యువతకు ఆన్‌లైన్ ద్వారా నియామక పత్రాలు ఇచ్చారని తెలిపారు. ఆత్మనిర్భర భారతదేశాన్ని తయారు చేయడమే లక్ష్యం అన్నారు. 5కోట్ల మందికి గృహనిర్మాణం చేయడం, ప్రతి ఇంటికి నీటి వసతి ఉండేలా పైన్ లైన్లు వేయడం లక్ష్యంగా వెల్లడించారు. నియామక పత్రాలు తీసుకునే వాళ్ళు మాదక ద్రవ్యాలు తీసుకోకుండా సంబరాలు చేసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళ 45 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. ≫2




# ప్రతి అడుగులోనూ మంచి చేస్తున్నాం



మంగళవారం నిజాంపట్నంలో జరిగిన మత్స్యకార భరోసా సభలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సిఎం జగన్

≫ వారి కోసం మంచి ఆలోచన చేసి వైఎస్సార్ మత్స్యకార భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. నాలుగేళ్ల గడవక ముందే వరుసగా ఇవాళ ఇచ్చే ఈ సొమ్ముతో ప్రతి మత్స్యకార కుటుంబానికి కేవలం మత్స్యకార భరోసా కార్యక్రమం ద్వారా రూ.50వేలు వారి చేతిలోపెట్టామన్నారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు సముద్రంలోకి వెళ్లేపరిస్థితి ఉండదని, వేట నిషేధ సమయ పరిస్థితుల్లో ఎవరూ ఇబ్బందిపడకూడదని, ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఇస్తున్నామన్నారు.. ఇవాళ అదే కార్యక్రమంలో భాగంగా 1,23,519 మంది మత్స్యకార సోదరులకు, ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేల చొప్పున మొత్తం రూ.123 కోటుల్ల వారి ఖాతాల్లో జమచేస్తున్నామని తెలిపారు.

**ఇప్పటి వరకు గంగపుత్రులకు రూ.538 కోట్ల సాయం:** ఇవాళ జమ చేస్తున్న ఈ రూ.123 కోట్లతో కలుపుకుని ఇప్పటి వరకు కేవలం ఒక్కపథకానికి రూ.538 కోట్లు నేరుగా వారి ఖతాల్లోకి జమ చేశామని అన్నారు. కడలిని నమ్ముకున్న కుటుంబాల కోసం ఇంతమంచి కార్యక్రమం దేవుడి దయతో ఈ రోజు మీ బిడ్డ చేయగలుగుతున్నాడని అన్నారు. ఇంత మంచి అవకాశం నాకు ఇచ్చినందుకు దేవుడికి సదా రుణపడి ఉంటానని అన్నారు.

**మత్స్యకార భరోసా నాడు-నేడు తేడా:** గతంలో కేవలం రూ.4వేలు ముష్టివేసినట్టు ఇస్తూ..దాన్ని కూడ కొద్దిమందికే ఇవ్వటంతోపాటు ఎప్పుడిస్తారో తెలియని పరిస్థితి ఉండదేని సిఎం జగన్ అన్నారు. నేడు ఎలా ఉందోగమనించాలని కోరుతున్నానని అన్నారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో వేల నిషేధ సమయంలో మత్స్యకారులకు చేసినసాయం కేవలం రూ.104కోట్లు అదీ సగటున 60వేల మంది మత్స్యకారులకు ఇస్తే..ఈఏడాది వైకాపా ప్రభుత్వం 1.23లక్షల మందికి ఇస్తోందని అన్నారు. అపుడిచ్చిన రూ.4వేలకు ఇప్పుడిస్తున్నరూ.10వేలకుతేడా మీరే చూడండి అని అన్నారు. అపుడు చంద్రబాబు హయాంలో ఐదేళ్లఉ రూ.104 కోట్లు ఇస్తుంటే. ఇపుడు ఏడాదిలోనే రూ.123 కోట్లు ఇస్తున్నామని తెలిపారు.

**బాబు పరిహారంలో పరిహాసం:** గతంలో చంద్రబాబు హయాంలో సముద్రంలో వేటకువెళ్లిన మత్స్యకారులు ఎవరైనా ప్రమాదవశాత్తూ చనిపోతే వారి కుటుంబానికి పేరుకు రూ.5లక్షలు ఇస్తామని చెప్పే వారని, అది ఎపుడంటే దురదృష్టవశాత్తూ సముద్రంలో గల్లంతైన ఆ మత్స్యకార సోదరుడి మృతదేహం కన్పింస్తే తప్ప పరిహారం ఇవ్వని పరిస్థితి అన్నారు. కానీ ఈరోజున వైకాపా ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఎక్కడ ప్రమాదం వచ్చినా కుటుంబం తల్లడిల్లుతుందని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్న ఉద్దేశ్యంతో ఆ కుటుంబాలకు తోడుగా ఉండేందుకు పరిహారాన్ని రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచటమే కాకుండా, దుర్ఘటన జరిగిన వారం రోజుల్లోపు రూ.5లక్షలు ఇచ్చేటట్టుగా, ఆరు నెలలు తిరక్కమునుపే మరో రూ.5లక్షలు కలిసి రూ.10లక్షలు ఇస్తున్నామన్నారు. ఇలా ప్రతి మత్స్యకార కుటుంబాన్ని ఆదుకుంటూ ఇప్పటి వరకు ఈ ఒక్క దానికే రూ.13.50 కోట్లు ఖర్చుపెట్టామని సిఎం జగన్ వివరించారు.

**రూ.400 కోట్లతో నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్:** పక్కనే నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ రూ.400 కోట్లతో పనులు వాయువేగంతో జరుగుతున్నాయని సిఎం జగన్ తెలిపారు. ఎక్కడెక్కడికో పోవాల్సిన అవసరం లేకుండా మనబోట్లతో మనం ఇక్కడే వ్యాపారం చేసుకునే పరిస్థితుల్లోకి ఆలోచనలు ఎపుడూ జరగలేదన్నారు. ఇవాళ అలాంటి వాటిపై ఏంచేస్తే ఈపరిస్థితులు మారుతాయని మనసు పెట్టి ఆలోచన చేశామని అన్నారు.

**రూ.16వేల కోట్లతో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, షిప్ ల్యాండింగ్ సెంటర్లు:** సముద్రంలో వేటలవేటకు వెళ్లే మత్స్యకారులకు అందరికీ మంచి జరగాలని , ఈ సమస్యలన్నింటికీ కూడా శాశ్వత పరిష్కారం చూపాలని ఇవాళ రాష్ట్రంలో ఎప్పుడు కనీవినీ ఎరుగని విధంగా ఇవాళ ప్రపంచస్థాయిలో 4 కొత్తపోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు నిర్మిస్తున్నామని తెలిపారు. పోట్ కోసం రూ.16వేల కోట్లు ఖర్చుపెడుతున్నట్లు సిఎం తెలిపారు. అందులోకేవలం 10 ఫిషింగ్ హార్బర్లకు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లకు మాత్రమే చూసుకుంటే రూ.3,800 కోట్లు ఖర్చుచేసి మత్స్యకార కుటుంబాలకు మంచి జరగాలని తపన, తాపత్రయంతో అడుగులు వేస్తున్నామన్నారు.

**నైపుణ్యం కోసం ఫిషరీస్ యూనివర్శిటీ:** మన మత్స్యకారులందరూ ఇక్కడే ఫిషింగ్ హార్బర్లువస్తున్నాయని ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు రాబోతున్నాయని తెలిపారు. ఉన్న 6పోర్టులకు అదనంగా మరో 4 పోర్టులు కొత్తగా వస్తున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మన వాళ్లకు పడవులు నేర్పాలని, మన మత్స్యకారుల నైపుణ్యాలు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా వారి నైపుణ్యాన్ని మత్స్యకార కుటుంబాలకు మెరుగైన జీతాలతో ఈ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లలో ఉపాధి లభించేమే కాకుండా , వాళ్ల స్వయం, ఉపాధితో బోటులు కొనుగోలుచేసి అడుగులు ముందుకు వేయగలుగుతారని అన్నారు. వీటన్నింటి దరికి శాశ్వతంగా మంచి జరగాలని ఫిషరీస్ యూనివర్సిటీ నిర్మాణం ప్రారంభించినట్లు తెలిపారు.

**ఆక్వా పార్కుకు శంకుస్థాపన:** ఆక్వా కల్చర్ అభివృద్ధిలో భాగంగా ఇక్కడ నుంచి 5 కి.మీ దూరంలో దిండి గ్రామం, వలసపాలి ప్రాంతంలో 280 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి రూ.185 కోట్లు ఖర్చుచేస్తూ ఆక్వాపార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు.దీనివల్ల ఆక్వా రైతులకు నాణ్యమైన ఫీడ్, సీడ్అందించటం జరుగుతుందన్నారు.



మంగళవారం నిజాంపట్నంలో ఆక్వా పార్కుకు శంకుస్థాపన చేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రులు, అధికారులు

## నిరుద్యోగ రహితం చేయడమే ప్రధాని లక్ష్యం

≫ ఈ సంకల్పానికి మద్దతిస్తూ కేంద్ర ప్రభుత్వ విభాగాలు ప్రభుత్వరంగ సంస్థలలో నియామకాలు చేసారని తెలిపారు. ఉపాధి కల్పనకు ఉన్నత ప్రాధాన్యతను ఇవ్వాలనేదే ప్రధాని నరేంద్రమోడీ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. భవిష్యత్తులో ఉద్యోగకల్పనకు ఈ ఉద్యోగ మేళా ఆదర్శ కార్యక్రమంగా నిలుస్తుందన్నారు. దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావడానికి ఇదొక మంచి అవకాశంగా తెలిపారు. వివిధ ప్రభుత్వ విభాగాల్లో కొత్త గా నియమితులైన వారు ఆన్‌లైన్ ఓరియెంటేషన్ కోర్సు కర్మయోగి ప్రారంభ్ ద్వారా శిక్షణ తీసుకుని వస్తారని తెలిపారు. భారత దేశాన్ని మరింతగా ప్రగతి దిశలో ముందుకు తీసుకుని వెళ్ళేందు నరేంద్రమోడీ స్థిరచిత్తంతో ఆయన పనిచేస్తున్నారన్నారు. భారత్ ప్రధాని మోడీ ఉండటం ప్రతి ఒక్కరికి గర్వకారణమన్నారు. ప్రపంచదేశాల్లో భారత్ ఇప్పుడు శాస్త్ర సాంకేతికరంగాల్లో అగ్రదేశాల పాటుగా నిలిచిందన్నారు. పేదలకు, మధ్యతరగతి వర్గాలకు మోడీ అనేక పథకాలను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలన్ని ప్రధాని నరేంద్రమోడీ ఏర్పాటు చేసినవన్నారు. దేశాన్నిపూర్తిగా సమర్ధవంతంగా, నిర్మాణాత్మకంగా తీర్చిదిద్దాలన్నదే ప్రధాని లక్ష్యమన్నారు.



ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంటి వద్ద సీబీఐ అధికారులు

## వైఎస్ అవినాష్‌రెడ్డికి సిబిఐ నోటీసులు

**పులివెందుల, మే 15, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసుకు సంబంధించి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి మరోమారు సీబీఐ అధికారులు నోటీసులు జారీచేశారు. మంగళవారం హైదరాబాదులోని సీబీఐ కార్యాలయానికి హాజరు కావాలని ఇదివరకే నోటీసులు జారీచేశారు. కానీ వైఎస్ అవినాష్‌రెడ్డి నాలుగురోజుల వరకు పలు కార్యక్రమాలు ఉన్నాయని, తరువాత హాజరవుతానని సీబీఐకి తెలపడంతో మోమారు మంగళవారం మధ్యాహ్నం సీబీఐ అధికాఉలు పులివెందులలోని వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. అవినాష్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డి డ్రైవరు నాగరాజుకు నోటీసు ఇచ్చారు. ఈ నోటీసులో ఈనెల 19న మధ్యాహ్నం 3.00గంటలకు హైదరాబాదులోని సీబీఐ కార్యాలయానికి హాజరు కావాలని తెలిపారు.

## యువగళం సందర్భంగా భూమా అఖిల ప్రియ, ఏవి వర్గాల మధ్య ఘర్షణ

**నంద్యాల, మే 16, ప్రభాతవార్త:** నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా నంద్యాల నియోజకవర్గానికి ప్రారంభమై అందరు ఘనస్వాగతం పలికారు. కొన్ని మీటర్ల దూరం రాగానే భూమా అఖీల ప్రియ, ఏవి సుబ్బారెడ్డి వర్గాల మధ్య ఘర్షణ వాతవరణం చోటుచేసుకుంది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు బాహాబాహీగా తపడ్డారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈఘర్షణలో ఏవి సుబ్బారెడ్డిపై కొందరు వ్యక్తులు దాడిచేశారు. చొక్కా చీనిగిపోయి పోలీసులు జోక్యంచేసుకొని ఏవి సుబ్బారెడ్డిని ఆప్రాంతం నుంచి కారులో తరలించారు. పట్టణంలో టిడిపి పార్టీ బలోపేతానికి నారా లోకేష్ ప్రయత్నం చేస్తున్నప్పటికి స్థానిక నాయకుల మధ్య ఐకమత్యం లేకపోవడంతో బుధవారం జరిగే పాదయాత్రలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయోనని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## 31నుంచి రాహుల్ అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ, మే 16:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈనెల 31వ తేదీ అమెరికా పర్యటనకువెళుతున్నారు. పదిరోజులపాటు ఆయన అక్కడే ఉంటారు. జూన్‌నాల్గవ తేదీ న్యూయార్క్‌లోని మ్యాడిసన్ స్క్వేర్‌గార్డెన్‌లో జరిగే ర్యాలీలో సుమారు ఐదువేల మంది ఎన్ఆర్ఐలు పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం వెల్లడించింది. రాహుల్ తన పర్యటనలో వాషింగ్టన్, కాలిఫోర్నియాలో జరిగే ప్యానల్ డిస్కషన్‌లో పాల్గొంటారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ప్రసంగిస్తారు. అలాగే పలువురు రాజకీయ నేతలు పారిశ్రామికవేత్తలను కలుసుకుంటారు. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్22న అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అద్యక్షుడు జోబైడెన్ ప్రథమ మహిళ జిల్ బైడెన్‌లు శ్వేతసౌధంలో ఇచ్చే విందులో కూడా పాల్గొంటారు. ప్రధాని పర్యటనకు కొన్ని రోజులముందు రాహుల్ అమెరికాకు వెళుతుండటం ఇపుడు చర్చనీయాంశంగా మారింది.

## అమెరికాలో మళ్లీ కాల్పుల మోత..
## ముగ్గురు మృతి..ఇద్దరు పోలీసులకు గాయాలు

**వాషింగ్టన్, మే 16:** అమెరికాలో మళ్లీ కాల్పుల మోత మోగింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, తొమ్మిది మందికిగాయాలయ్యాయి. ఇందులో ఇద్దరు పోలీసులున్నారు. ఈ ఘటన న్యూ మెక్సికో పట్టణంలోని పాఠశాలలో జరిగింది. కాల్పులు జరిగిన వ్యక్తిని సంఘటనా స్థలంలోనే పోలీసులు కాల్చిచంపారు. వాయువ్య న్యూ మెక్సికోలో సోమవారం నాడు భయంకరమైన కాల్పులు జరిగాయి.ఈ ఘటనలో కనీసం ముగ్గురు మరణించారు. ఈ దాడిలో ప్రజలే కాకుండా పోలీసులకు కూడా గాయాలయ్యాయి. ఇంతలో పోలీసులు వెంటనే మేల్కొని నేరస్థుడిని కాల్చి చంపారు. దాదాపు 50వేల మంది జనాభా ఉన్న ఫార్మింగ్‌టన్‌లో ఉదయం 11 గంటల ప్రాంతంలో సాయుధుడు కాల్పులు జరిపాడు. అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కాల్పులుజరిపిన నిందితుడిని హతమార్చారు. ఈ దాడిలో ఓ పోలీస్ అధికారి సహా ఇద్దరు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వీరంతా క్షేమంగా ఉన్నారని న్యూమెక్సికో పోలీసులు తెలిపారు. అనుమానిత దుండగుడు ఎవరనేది తెలియరాలేదు. కాల్పులకు కారణం ఏంటో ఇంత వరకు తెలియరాలేదు. కాల్పుల్లో పోలీసులు ఇంకా మరణించిన లేదా గాయపడిన వారి పేర్లు తెలియలేదు. కాల్పులకు గల కారణాల గురించి ఇంకా వివరాలు అందుబాటులో లేవు. దాడి గురించి స్కూల్ టీచర్ నిక్ అక్సిన్స్ మాట్లాడుతూ, దాడి జరిగిన ప్రదేశం స్కూల్ ఉన్న ప్రాంతమని చెప్పారు. ఇది అపార్ట్‌మెంట్‌లతో సహా జనసాంద్రత కలిగిన ప్రాంతం అని ఆయన తెలియచేశారు. ఫార్మింగ్టన్ నగరం న్యూ మెక్సికో, కొలరాడో, ఉటా, అరిజోనా సరిహద్దులో ఉంది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:16/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 847435
2nd Prize Rs.7000/- 81741
3rd Prize Rs.3500/-
25824 26349 30108 38047 42868
50556 67993 76170 77987 89254
4th Prize Rs.200/-
0458 2453 2697 5563 5676 5765 5780
6749 7055 8468
5th Prize Rs.100/-
0256 0343 0427 0970 3802 3849 7457
8716 8835 9519
6th Prize Rs.50/-
0195 1546 2547 4307 5863 6949 9150
0307 1561 2674 4363 5905 6968 9163
0395 1624 2718 4540 5932 7133 9333
0574 1731 2904 4699 5957 7140 9450
0583 1796 2982 4728 6034 7340 9489
0666 1802 3087 4995 6104 7378 9528
0714 2072 3112 5096 6300 7748 9562
0747 2088 3285 5375 6372 7802 9601
0758 2109 3427 5541 6387 7914 9668
0875 2211 3451 5565 6407 7960 9675
0974 2298 3860 5575 6421 8096
0977 2412 3923 5647 6432 8444
1230 2457 3941 5721 6643 8450
1323 2481 4257 5737 6715 8900
1443 2504 4295 5810 6938 9112

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 512756
2nd Prize Rs.7000/- 11396
3rd Prize Rs.3500/-
06814 23215 33436 58993 61086
75616 76895 77283 85104 92989
4th Prize Rs.200/-
0778 1964 2410 3566 5569 5733 6662
7033 8225 8524
5th Prize Rs.100/-
2141 2960 3413 5614 6152 7674 8004
8079 8440 8475
6th Prize Rs.50/-
0336 1405 3143 4690 6220 7407 9291
0456 1508 3145 4744 6384 7422 9365
0492 1775 3189 4981 6479 7444 9505
0643 1821 3259 5137 6504 7726 9584
0667 2073 3431 5293 6713 8035 9635
0824 2292 3440 5300 6755 8255 9692
0870 2420 3650 5686 6942 8326 9699
0874 2459 4207 5751 6987 8348 9752
0943 2815 4227 5816 7175 8596 9756
1020 2849 4272 5846 7176 8690 9846
1049 2873 4282 5936 7231 8922
1116 2975 4335 5991 7329 8949
1144 2997 4380 6017 7355 9064
1291 3029 4400 6034 7365 9086
1375 3137 4606 6054 7373 9265

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:16/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 614999
2nd Prize Rs.7000/- 61755
3rd Prize Rs.3500/-
15946 17390 23294 25642 36985
54785 55688 62179 95846 97763
4th Prize Rs.200/-
0782 0807 1624 1940 2846 4853 5249
5790 6101 9790
5th Prize Rs.100/-
1054 1545 1595 2847 4210 4992 5262
9014 9074 9269
6th Prize Rs.50/-
0149 1862 3051 4355 5591 7550 9077
0232 1902 3142 4377 5673 7631 9142
0344 1983 3164 4441 5815 7851 9145
0587 2116 3211 4693 5932 7973 9403
0683 2143 3221 4842 6058 8010 9452
0740 2195 3379 4928 6201 8112 9576
1059 2324 3489 4969 6220 8308 9655
1076 2387 3500 5141 6290 8390 9769
1174 2447 3843 5219 6376 8466 9802
1189 2516 3897 5251 6558 8472 9808
1235 2578 4139 5352 6706 8536
1407 2708 4160 5480 6771 8678
1444 2804 4183 5505 6907 8695
1706 2884 4213 5509 6986 8829
1804 2925 4352 5542 7064 8897

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 822528
2nd Prize Rs.7000/- 95270
3rd Prize Rs.3500/-
29664 30777 35833 40393 42011
71693 86072 87685 94295 97515
4th Prize Rs.200/-
1644 2893 3673 3761 4382 4686 5121
7493 7818 9970
5th Prize Rs.100/-
0369 2176 2614 5918 6115 7553 8205
9340 9679 9742
6th Prize Rs.50/-
0068 1495 3144 4984 6034 7613 8736
0165 1621 3243 5003 6188 7664 8961
0180 1679 3260 5084 6234 7674 9001
0258 1776 3575 5282 6252 7745 9090
0271 1806 3604 5374 6455 7792 9208
0281 1997 4064 5415 6646 7799 9291
0338 2086 4269 5477 6779 7828 9327
0444 2242 4354 5604 6906 7856 9352
0536 2368 4484 5683 6945 7959 9672
0990 2451 4517 5723 6962 8139 9868
1023 2510 4611 5735 7109 8158
1076 2742 4621 5749 7129 8403
1087 2753 4634 5859 7312 8432
1138 3036 4779 5872 7416 8660
1160 3108 4876 5897 7471 8734

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:16/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 652837
2nd Prize Rs.7000/- 42406
3rd Prize Rs.3500/-
06520 11972 16233 21839 32289
34752 43332 49025 72033 95640
4th Prize Rs.200/-
0173 0384 0695 1868 1897 2029 4829
4953 5385 8063
5th Prize Rs.100/-
3897 4601 4657 4962 5215 5474 6085
8638 9715 9897
6th Prize Rs.50/-
0279 1731 3368 4414 5415 7101 9197
0404 1753 3416 4456 5504 7106 9216
0469 1783 3513 4558 5637 7182 9248
0543 1789 3600 4621 5649 7350 9253
0552 1818 3611 4780 5717 7371 9258
0701 1954 3613 4814 5781 7408 9564
0884 2100 3680 4895 6033 7567 9587
0955 2134 3777 4934 6052 7598 9712
0967 2207 3834 5025 6151 7734 9935
1221 2348 3874 5060 6450 8318 9960
1308 2353 3945 5107 6860 8360
1411 2383 3968 5122 6983 8411
1432 2921 4055 5194 7020 8778
1500 3186 4176 5272 7028 8972
1556 3318 4366 5308 7040 9183

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 138410
2nd Prize Rs.7000/- 54221
3rd Prize Rs.3500/-
00133 08484 14016 48526 69780
75918 81132 81146 89201 97373
4th Prize Rs.200/-
0068 1147 4250 4335 7028 7128 7145
7751 9041 9351
5th Prize Rs.100/-
0482 1420 3644 3727 3743 4339 4763
7864 8547 9409
6th Prize Rs.50/-
0111 1506 2961 4243 6043 7621 9046
0125 1627 3057 4323 6176 7794 9239
0169 2013 3069 4377 6191 8056 9252
0421 2029 3077 4544 6249 8112 9447
0532 2039 3269 4615 6432 8167 9465
0622 2066 3508 4860 6565 8329 9565
0692 2069 3602 4861 6569 8342 9623
0711 2227 3714 4979 6640 8345 9645
0913 2242 3730 5102 6752 8378 9702
0992 2479 3771 5216 6876 8668 9785
1051 2503 3839 5361 6918 8828
1054 2578 3886 5516 7404 8901
1062 2660 3888 5670 7571 8926
1271 2733 3971 5937 7577 8946
1372 2908 4020 6001 7607 9033

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:16/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 267182
2nd Prize Rs.7000/- 85455
3rd Prize Rs.3500/-
07482 26987 28498 30299 47925
55141 76707 76972 81370 82292
4th Prize Rs.200/-
0020 0203 0379 1810 2341 4596 4677
4952 7593 7995
5th Prize Rs.100/-
0060 0682 1746 2654 2811 4569 4761
7665 7708 8239
6th Prize Rs.50/-
0025 0997 2314 3614 5453 6741 8792
0052 1181 2344 3743 5592 6860 8950
0089 1206 2432 3803 5607 6988 9026
0145 1392 2451 4380 5650 7113 9195
0167 1530 2452 4425 5774 7322 9221
0240 1612 2532 4699 5926 7514 9244
0262 1683 2564 4713 6001 7528 9422
0304 1843 2578 4758 6111 7540 9453
0315 1867 2586 4918 6309 7784 9607
0348 1892 2699 5041 6421 8062 9861
0456 2009 3049 5084 6487 8145
0513 2046 3142 5087 6612 8270
0701 2050 3263 5212 6643 8422
0746 2109 3532 5259 6686 8549
0868 2234 3613 5383 6705 8615

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 518785
2nd Prize Rs.7000/- 08930
3rd Prize Rs.3500/-
16464 17206 25305 47485 50005
59629 66712 69768 85121 89630
4th Prize Rs.200/-
1774 3355 6443 6820 7394 7608 7780
8057 8401 9242
5th Prize Rs.100/-
0504 0988 1704 3548 5007 5036 5875
6771 7034 7261
6th Prize Rs.50/-
0037 1390 2745 5003 6293 7859 9174
0042 1497 2778 5177 6297 7885 9201
0121 1543 2819 5383 6361 7910 9306
0210 1567 2880 5420 6397 7956 9357
0294 1763 2950 5449 6420 8205 9391
0339 1815 3327 5497 6589 8252 9591
0485 1901 3626 5512 6713 8374 9615
0794 2029 3687 5520 6890 8404 9650
0836 2164 3750 5582 6937 8545 9673
0881 2320 3926 5652 6979 8576 9952
1002 2343 4010 5852 6997 8591
1084 2434 4036 5872 7186 8660
1088 2645 4228 5944 7187 9070
1182 2732 4498 6078 7532 9097
1287 2733 4734 6280 7815 9107

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:16/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 441981
2nd Prize Rs.7000/- 45179
3rd Prize Rs.3500/-
05601 13824 17536 19869 32997
38531 42805 57170 62026 72904
4th Prize Rs.200/-
0524 1057 2796 2893 5070 5225 5504
8571 8979 9025
5th Prize Rs.100/-
0393 0676 1013 2259 4348 5250 5277
6798 9414 9590
6th Prize Rs.50/-
0462 1415 3609 5296 6383 8371 9530
0500 1499 3646 5322 6427 8397 9556
0587 1920 3697 5383 6474 8453 9674
0664 1973 3982 5389 6498 8513 9735
0717 2232 4007 5497 6517 8763 9762
0726 2256 4126 5540 7066 8787 9901
0925 2304 4385 5617 7122 8833 9919
1052 2432 4393 5655 7175 8844 9938
1063 2534 4438 5723 7185 9102 9968
1090 2817 4443 5862 7295 9105 9969
1137 2988 4575 5866 7346 9129
1225 3229 4598 5888 7374 9131
1243 3353 4761 6038 7393 9190
1272 3387 4833 6223 8021 9337
1309 3547 5054 6373 8149 9474

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 235101
2nd Prize Rs.7000/- 55221
3rd Prize Rs.3500/-
01954 31477 53351 53593 67875
74697 78295 80868 82661 95245
4th Prize Rs.200/-
0557 1996 2972 5241 6660 6944 8355
8535 9035 9289
5th Prize Rs.100/-
0310 1572 2357 2622 3417 6610 6693
7306 8063 9532
6th Prize Rs.50/-
0003 1476 2923 4186 5601 7192 9133
0030 1502 2947 4313 5642 7372 9135
0240 1633 2998 4314 5816 7562 9223
0383 1756 3032 4414 5825 7764 9429
0455 1827 3039 4591 5840 7805 9617
0505 1911 3077 4596 5866 7889 9648
0508 2059 3123 4891 5964 7914 9834
0664 2080 3392 4931 6036 8043 9840
0672 2138 3501 4943 6116 8226 9954
0841 2475 3525 4955 6166 8231 9964
0940 2593 3669 5006 6670 8441
0985 2596 3671 5052 6702 8576
1138 2782 3783 5351 6784 8588
1154 2830 3804 5515 6949 8917
1430 2876 4025 5540 7147 9059

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:16/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 859926
2nd Prize Rs.7000/- 72112
3rd Prize Rs.3500/-
15922 26739 37538 48534 59240
61434 72437 83301 94131 94848
4th Prize Rs.200/-
0104 1179 1828 2092 2151 2798 4799
6653 8157 8922
5th Prize Rs.100/-
0059 2077 3259 3703 4611 5321 6099
6349 6809 8347
6th Prize Rs.50/-
0010 1619 4034 5104 6605 7797 9222
0100 2108 4138 5385 6622 8034 9224
0171 2214 4173 5729 6734 8064 9255
0181 2400 4270 5960 6790 8105 9337
0413 2435 4330 5974 6869 8140 9455
0524 2473 4416 5984 6901 8296 9456
0628 2783 4426 6026 7069 8342 9719
0842 2909 4430 6034 7134 8381 9813
0843 3034 4593 6148 7274 8415 9850
1161 3226 4631 6237 7296 8463 9980
1207 3366 4647 6346 7401 8802
1311 3490 4659 6473 7484 8821
1520 3636 4661 6482 7494 8904
1559 3743 4923 6489 7573 9039
1618 4000 4979 6563 7765 9218

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 558707
2nd Prize Rs.7000/- 82576
3rd Prize Rs.3500/-
14395 14878 25674 36112 47123
58359 69125 69709 71829 93141
4th Prize Rs.200/-
0925 2903 3457 6168 6711 8415 8525
8535 8646 9528
5th Prize Rs.100/-
1004 1050 1073 1832 2994 3038 3640
5894 5900 7403
6th Prize Rs.50/-
0240 0935 2456 4116 5540 7283 9151
0338 0957 2480 4166 5627 7320 9276
0379 1081 2525 4428 5755 7622 9282
0463 1224 2892 4648 5844 7697 9445
0534 1649 2900 4689 6063 7950 9458
0546 1710 3121 4747 6113 7973 9644
0608 1787 3246 4797 6310 8074 9662
0674 1903 3377 4807 6524 8124 9788
0720 1912 3530 4912 6564 8164 9837
0783 1921 3578 4958 6859 8581 9955
0813 1996 3600 4968 6862 8617
0854 2008 3629 5058 6985 8649
0869 2023 3756 5155 7083 8933
0883 2115 3941 5290 7172 9022
0917 2297 3995 5451 7205 9076

# వడగాడ్పులతో విలవిల

≫ సోమవారం కానిస్టేబుల్ మృతి చెందగా, మంగళవారం అదే జిల్లా జాఫర్‌నగర్‌లో సలీం అనే యువకుడు, హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్‌లో ఒక మహిళ వడదెబ్బ బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. వడదెబ్బ కారణంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడలో 20 మంది ఆసుపత్రిలో చేరారు. ఉష్ణోగ్రతల పరంగా పరిశీలిస్తే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో 45 నుంచి 48 డిగ్రీలు నమోదు అయ్యాయి. ఏలూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. గుంటూరు, చిలకలూరిపేటలలో 47, తిరుపతిలో 46, కొత్తగూడెం, మిర్యాలగూడలలో 47 డిగ్రీలు, పాల్వంచలో 46 డిగ్రీలు, నల్గొండ, ములుగు ప్రాంతాల్లో 46, వరంగల్‌లో 43 డిగ్రీలు నమోదు అయ్యాయి. ఏలూరు జిల్లా పోలవరం మండలంలో సుమారు వంద ఎకరాల్లో వరికుప్పలు మంటల బారిన పడ్డాయి. ఎండల వేడిమికి మంటలు వ్యాపించాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాల జిల్లా రాంపూర్‌లో వరికోత మిషన్ మంటలబారిన పడింది. అదేసమయంలో ఆ మార్గంలో అగ్నిమాపక శకటం వెళుతూ మంటలు గమనించి అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే వరికోత యంత్రం 60 శాతం తగలబడిపోయింది. రెండు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు తొమ్మిది మంది వరకు మృతి చెందారు. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాబోయే మూడు రోజుల పాటు ఇదేస్థాయిలో ఎండలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 19వ తేదీ నుంచి ఉష్ణోగ్రత్తలు మరింతగా పెరిగే అవకాశం ఉందని ప్రకటించారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు ఎండల్లో తిరగరాదని, వడదెబ్బ తగలకుండా చూసుకోవాలని హెచ్చరించారు. వేసవి సెలవులు ఇచ్చిన కారణంగా పిల్లల్లో మైదానాల్లో ఆటలకు వెళ్లడానికి ఆసక్తి చూపుతారని, వీరిని మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్లనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. మధ్యాహ్నం సమయంలో సాధ్యమైనంత వరకు బయటకు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే తగినంత మోతాదులో మంచినీరు తీసుకోవాలని, ఎండ నేరుగా తలపై పడకుండా టోపీలుగాని, గొడుగులు కాని ఉపయోగించాలని సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలిన సూచనలు కనిపించిన వెంటనే నీడ ఉన్న స్థలానికి చేరుకుని సుమారు అరగంట వరకు సేదతీరాలని, ఆ సమయంలో నీటిని తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. నీటిని గాని, కొబ్బరిబొండంగాని, పండ్ల రసాలు కాని సేవించాలని, ఎట్టిపరిస్థితుల్లో కూల్‌డ్రింక్స్ తీసుకోకూడదని వారు హెచ్చరిస్తున్నారు. ఓఆర్ఎస్ డ్రింక్‌లు కాని, ఓఆర్ఎస్ కలిపిన నీటిని కాని తీసుకోవడం ద్వారా వడదెబ్బ ప్రభావం నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఎండలో వచ్చిన వెంటనే నీరు తాగడం చేయకూడదని, పది నిమిషాలు ఆగిన తరువాతే నీటిని సేవించాలని సూచించారు.

## నైరుతి పవనాలు 4 రోజులు ఆలస్యం!

≫ భారత్‌లోకి భూభాగంపై తొలుత కేరళలో ప్రవేశిస్తాయి. నైరుతి రుతుపవనాల రాకతో వర్షాలు పడే అవకాశాలు ఉంటాయి. అందుకే నైరుతి రుతుపవనాల రాకకోసం రైతులు ఆశగా ఎదురు చూస్తుంటారు. ఇదిలా ఉండగా, 2023లో నైరుతి రుతుపవనాల కారణంగా సాధారణ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. హిందూ మహాసముద్ర ద్విధ్రువ,ఉత్తర అర్ధగోళంలోని పరిస్థితుల కారణంగా ఎల్‌నినో ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. సీజన్ ద్వితీయార్థంలో ఈ ప్రభావం కనిపించవచ్చని వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో భారత వాతావరణ శాఖ ఈ వివరాలను తెలియజేసింది. ఈ ఏడాది లోటు వర్షపాతం ఉంటుందని,కరువు ఏర్పడే అవకాశాలు కూడా ఉన్నాయని ప్రైవేటు వాతావరణ సంస్థ అయిన స్కైమెట్ వెల్లడించిన మరుసటి రోజే ఐఎండీ ఈ మేరకు ప్రకటన చేసింది. ఐఎండి అంచనాల ప్రకారం: భారత్‌లోని వాయవ్య,పశ్చిమ,మధ్య,ఈశాన్య ప్రాంతాల్లో సాధారణం నుంచి లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. తూర్పు భారతం, ఈశాన్య,వాయవ్య భారతంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం ఉంటుంది. వర్షాకాలంలో ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడవచ్చు. సీజన్ ద్వితీయార్థంలో ఈ ప్రభావం కనిపించవచ్చు. సాధారణ కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం 67శాతం ఉందని ఐఎండీ వాతావరణ శాస్త్ర డైరెక్టర్ జనరల్ ఎం.మోహపాత్ర వెల్లడించారు. ఉత్తరార్థగోళంలో యురేషియాపై హిమపాతం ఉండే ప్రాంతం.. డిసెంబర్ 2022 నుంచి మార్చి 2023 వరకు సాధారణ కంటే తక్కువగా ఉందన్నారు. ఇది భారత్‌లో నైరుతి రుతుపవనాల వర్షపాతానికి అనుకూలమైనదిగా పరిగణించవచ్చని ఆయన వివరించారు.

## వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

≫ఈ విషయంలో ఇందన శాఖ అన్ని విధాలుగా కార్యచరణ చేపడుతుందన్నారు.ఈ అంశానికి సంబంధించి సీపీడీసీఎల్ పరిధిలో సమీక్షను నిర్వహించి అధికారులకు కీలకాదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వంకట్టించే ప్రతి ఇంటికి ఉచితంగా విద్యుత్తును అందించాలన్నారు.జగనన్న హౌసింగ్ కాలనీలకు విద్యుద్దీకరణ నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.ఇందుకోసం కార్యచరణ వేగవంతంగా జరుగుతుందన్నారు.జగనన్న కాలనీల్లో ప్రతి ఇంటికి ఉచితంగానే విద్యుత్తును అందిస్తున్నామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని కరెంటు కోతలు లేకుండా ముందస్తుగానే చర్యలు తీసుకున్నామన్నారు. కోర్టు కేసుల కారణంగా దీర్ఘకాలం నుంచి ఉన్న పెండింగ్ బకాయిల వసూలుపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.టెండర్ల ప్రక్రియ పూర్తయిన సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలన్నారు.33 కేవీ సబ్‌స్టేషన్ల పరిధిలో జవాబుదారీ తనాన్ని పెంచడానికి స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులతో సబ్‌స్టేషన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.మెరుగైన విద్యుత్తు సరఫరా చేసేలా కమిటీలు సహకరిస్తాయన్నారు.మార్చి నెలాఖరు నాటికి 1.20లక్షల కొత్త వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు అందించినట్లు అధికారులందించిన సమాచారమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వివరించారు.

### వారం - వర్జ్యం

17-5-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె కృత్తిక
త్రయోదశి రా.10-06; రేవతి ఉ.07-46
వర్జ్యం తె.03-19 ల 04-52
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

### వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి. ఉన్నతాధికారులను కలుస్తారు.

**వృషభం:** ఖర్చులధికం. శారీరక, మానసిక వత్తిడి ఉంటుంది.

**మిథునం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు. ఓర్పు అవసరం.

**సింహం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కన్య:** ముఖ్యమైన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**ధనుస్సు:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**మకరం:** ఊహించని వార్తలు వింటారు. సంయమనంతో వుండండి.

**కుంభం:** ఉన్నతాధికారుల ప్రశంసలు లభిస్తాయి. సామాన్య ధన లాభం.

**మీనం:** ముఖ్యమైన సమస్యలు పరిష్కారం. అకారణంగా ఆందోళనకు లోనవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కరీంనగర్ వాసుల చెంతకు ఏడుకొండలవాడి ఆలయం

**తిరుమల ఆలయం తరహాలో నిర్మాణం**

**31న శాస్త్రోక్తంగా భూమిపూజ**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి సేవలను, నిత్యకైంకర్యాలను తెలంగాణరాష్ట్రం కరీంనగర్ వాసులకు చేరువ చేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ రూపొందించింది. అక్కడ ఆలయం నిర్మాణం కోసం తెలంగాణాప్రభుత్వం అవసరమైన 10 ఎకరాల భూమిని కేటాయించింది. ఆ స్థలంలో ఈనెల 31వతేదీ ఏడుకొండల వాడి ఆలయ నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించనున్నారు. ఇందుకు 31వతేదీ బుధవారం ఉదయం 7.26గంటలకు ముహూర్తం ఖరారుచేశారు. ఆ రోజు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, ఆ రాష్ట్ర మంత్రులు, తిరుమల తిరుపతిదేవస్థానం పాలకమండలి పెద్దలు కూడా హాజరుకానున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీలో కీలకపాత్ర పోషించిన కెసిఆర్ ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు చేపట్టడం, ఆ సమయంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి విశ్వాసంతో కొన్ని కోరికలతో మొక్కారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మొక్కులు తీర్చుకునేందుకు కెసిఆర్ తిరుమలకు వచ్చిన సందర్భంలోనూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పట్ల భక్తివిశ్వాసం ఉందని వెల్లడించారు. ఇదే భక్తితో



కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ కేంద్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం చేపట్టాలని తెలంగాణప్రభుత్వం కోరింది. దీనిపై సానుకూలంగా స్పందించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి కూడా ఆలయ నిర్మాణానికి ఆమోదించింది. ఆ మేరకు ఆ ప్రభుత్వం 10ఎకరాల స్థలాన్ని టిటిడికి కేటాయించింది. ఆ స్థలాన్ని ఇప్పటికే టిటిడి ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. అన్ని విధాలా అనువైన ప్రాంతంగా గుర్తించి ఈనెల 31న ఉదయం భూమిపూజ చేపట్టనున్నారు. కరీంనగర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఆ రాష్ట్రమంత్రి కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ తమవంతుగా ప్రయత్నాలు చేశారు. ఆలయ నిర్మాణానికి వేదపండితులు, స్థపతులతో చర్చించారు. ఆలయ నిర్మాణానికి తిరుమల ఆలయ నమూనాను పరిశీలించేందుకు తెలంగాణ ప్రతినిధులు రానున్నారు. తిరుమలలో ఏడుకొండలదేవుని ఆలయానికి ఉన్న గోపుర నమూనాలను, బాహ్యప్రాకారం, అంతరాలయం, పోటు తదితరాలను పరిశీలించనున్నారు. వీలైనంత త్వరగా ఆలయ నిర్మాణపనులు పూర్తిచేసే కరీంనగర్ వాసులకు ఆపదమొక్కులవాడి ఆలయాన్ని దగ్గరచేసి సేవలను ప్రారంభించాలని ఆ ప్రభుత్వం యోచిస్తోంది. తిరుమలకు రోజువారిగా ఏడుకొండలస్వామి దర్శనానికి లక్షమంది వరకు తరలివస్తున్న భక్తుల్లో తెలుగురాష్ట్రాల నుండేగాక తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర ప్రాంతాల భక్తులు అధికంగానే ఉంటున్నారు. అన్ని ప్రాంతాలకు తిరుమలేశుని ఆలయాలను మరింతగా దగ్గరగా చేయాలనేది టిటిడి ఆలోచన. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతం రంపచోడవరంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 17వతేదీ నుంచి 22వరకు మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. జమ్మూలోని మజీన్‌గ్రామంలో నిర్మించిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ మహాసంప్రోక్షణ జూన్8న నిర్వహిస్తున్నారు. త్వరలో అహ్మదాబాద్, రాయ్‌పూర్‌లలో ఆలయాల నిర్మాణపనులను చేపడుతున్నారు. ముంబైలోత్వరలో ఆలయనిర్మాణానికి భూమిపూజకు సిద్ధమవుతున్నారు.



## వెంకన్న చెల్లి గంగమ్మకు భక్తితో టిటిడి ఉద్యోగుల సారె

**తిరుపతి,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి చెల్లెలుగా పిలిచే తిరుపతి నగరంలో కొలువైన తాతయ్యగుంట గంగమ్మకు తిరుమలతిరుపతి దేవస్థానం అధికారులు భక్తితో సారెను తీసుకువచ్చి సమర్పించారు. గంగమ్మ ఆలయంలో జాతర చివరిరోజు మంగళవారం ఉదయం టిటిడి ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల కిరణ్, ఉపాధ్యక్షుడు రంగానాయక్, సునీల్‌కుమార్, కోశాధికారి రేఖ, వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీపురం పవన్ తదితరులు తమతమ కుటుంబంతో కలిసి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారెను తీసుకువచ్చి సమర్పించారు. సాంప్రదాయంగా టిటిడి ఉద్యోగులు గంగమ్మకు పసుపు,కుంకుమ,పూలు,పళ్ళు,గాజులు, పట్టుచీరె సారెను సమర్పించడం ఆనవాయితీ. గంధంబొట్టుపెట్టుకుని వేపాకు చేతబూని వివిధవేషధారణలతో కోలాటాలతో సారెను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# పొన్నాలమ్మకు పొంగళ్లు: భక్తుల సంబరాలు

**శ్రీకాళహస్తిపుణ్యక్షేత్రంలో జాతర సంబరాలు**

**శ్రీకాళహస్తి, మే 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వేసవి సమయంలో జాతర్లు, పొంగళ్ళు సంబరాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరతో పాటు శ్రీకాళహస్తిలోని బాబూ అగ్రహారంలో జాతర నిర్వహించటం ఆనవాయితి. ఈనేపథ్యంలో ఆదివారం రాత్రి చాటింపుతో జాతరసంబరాలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ జాతరను యువకులు నిర్వహిస్తున్నారు. వారం రోజుల నుంచి అగ్రహారం జాతర సన్నాహాల్లో నిర్వహణ కమిటి తలమునకలై ఉన్నారు. ఓ వైపు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించటంతో పానగల్ అగ్రహారం ప్రాంతాలు ఫ్లెక్సీల మయమయ్యాయి. మంగళవారం ఉదయం నుంచి అగ్రహారంలో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. ఓ వైపు వేషాలు, మరో వైపుఅమ్మవారికి అలంకారాలు చోటు చేసుకున్నాయి.

**పొన్నాలమ్మకు పొంగళ్ళు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన గ్రామదేవతగా 'పానగల్‌లోని పొన్నాలమ్మ' ఆలయంలో పొంగళ్ళు సంబరాలు చోటు చేసుకున్నాయి. పొన్నాలమ్మ ఆలయం చుట్టుపక్కల ఏడు గ్రామాలకు ఈ ఆలయం వేదికగా ఉంది. పానగల్, అగ్రహారంలలో జాతర సందర్భంగా ఇక్కడ పొంగళ్ళు నిర్వహించటం ఆనవాయితి. ఈ ఆలయ నిర్వాహకులు పొంగళ్ళు నిర్వహించుటకు చక్కటి ఏర్పాట్లు చేసారు. గతంలో నిరాదరణకు గురైన ఈ ఆలయం ప్రస్తుత చైర్మెన్ పుదూరు లక్ష్మణరెడ్డి సారథ్యంలో చక్కగా అభివృద్ధి చెందింది. ఇక్కడ నిరుపేదలు వివాహాలు జరిపించుకోవటానికి కళ్యాణ మండపాలు నిర్మించారు. అవి ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఆలయం అభివృద్ధిని పరిశీలించిన దాతలు భూరి విరాళాలు,



నగలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో జాతర్ల సందర్భంగా పొంగళ్ళు పెట్టుకోవటానికి వేల సంఖ్యలో మహిళలు కదలి వస్తారు. వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచినీటి సదుపాయం స్థలం కేటాయించారు.

**మంగళవారం కిట కిట లాడిన పొన్నాలమ్మ ఆలయం:** శ్రీకాళహస్తి బిపి అగ్రహారంలో జాతర సందర్భంగా మంగళవారం ఉదయంయం నుంచి పొన్నాలమ్మ ఆలయం మహిళ భక్తులతో కిటకిట లాడింది. వందలాది మంది మహిళలు ఇక్కడ పొంగళ్లు పెట్టుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. దాంతో అగ్రహారంలో జాతర సంబరాలు చోటుచేసుకున్నాయి. ఈ ఏడాది అగ్రహారం జాతరను భారీ ఎత్తున నిర్వహించుటకు చర్యలు తీసుకున్నారు. జాతరకు సంబంధించి తమిళనాడునుంచి ప్రత్యేక నిపుణులను రప్పించారు. అగ్రహారం మొత్తం విద్యుత్ దీపాల తోరణాలతో దేదీప్యమానంగా తీర్చిది ద్దారు. పొన్నాలమ్మ ఆలయం వద్ద పొంగళ్ళ సంబరాలు చోటు చేసుకున్నాయి.



## 2,872 శ్లోకాలు..16గంటలు

**నిరంతరాయంగా ఏడుకొండల్లో సుందరకాండ అఖండపారాయణం**

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** హనుమత్‌జయంతి వేడుకల్లో భాగంగా మూడవరోజు మంగళవారం ఉదయం తిరుమలక్షేత్రం ధర్మగిరి వేదపాఠశాలలో 16 గంటల పాటు 2,872శ్లోకాలను 67మంది వేదపండితులు నిరంతరాయంగా పారాయణం చేశారు. ఉదయం 6గంటలకు మొదలైన సుందరకాండ అఖండపారాయణం శ్లోకాలు రాత్రి 10.30గంటల పండితులు పారాయణం చేశారు. హనుమంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్ళి సీతమ్మజాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియజేసే పూర్తి ఘట్టంలోని ఈ శ్లోకాలు విశ్రాంతి లేకుండా రామకార్యం కోసం వెళ్ళిన విధంగా పండితులు నాలుగుబృందాలు నిరంతరాయంగా సంపూర్ణ సుందరకాండను పారాయణం మొదట సంక్షిప్త రామాయణం నుండి 100శ్లోకాలను తరువాత సుందరకాండలోని శ్లోకాలనుపారాయణం చేసి ప్రపంచంలోని ప్రజల నుంచి అభినందనలు అందుకున్నారు. ఈసందర్భంగా ప్రాంగణంలో వివిధచోట్ల ఆంజనేయుడి దివ్యరూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు ఈకార్యక్రమంలో పాలొన్నారు. టిటిడి ఇఒఎవి ధర్మారెడ్డి, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్యరాణి సదాశివమూర్తి, ఆగమసలహాదారుడు మోహనరంగాచార్యులు, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ విభీషణశర్మ, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, వేదపండితులు భక్తిపారాయణంలో పాల్గొన్నారు.

# బుడ్డల బియ్యం ధరలకు రెక్కలు: కిలో రూ.34లు



ఇడ్లికి వాడే ఎడిటి 37 బియ్యం(బుడ్డలు)

**శ్రీకాళహస్తి,మే 16 ప్రభాతవార్త:** పంటలకు రక రకాల తెగుళ్ళు. దిగుబడి తగ్గటంతో మార్కెట్లో కొన్ని రకాల బియ్యానికి డిమాండ్‌తో పాటు ధరలు పెరుగుతున్నాయి. అయితే స్థానికంగా పండించే బుడ్డల బియ్యం ధరలు పెరుగుతున్నాయి. నెల రోజుల క్రితంతం మార్కెట్‌లో కిలోరూ.27లుఅమ్మిన బుడ్డలునేడు రూ.34కి పెరిగాయి. గతంలో వాల్‌సంబావ బియ్యానికి ఎంతో గిరాకి ఉండేది. ఈ బియ్యంతో తయారు చేసిన అన్నంను సద్దిగా చాలా బాగుండేదని' ఉపయోగించే వారు. గత కొన్ని సంవత్సరాలుగా 'బుడ్డల బియ్యానికి' అంత గిరాకి వచ్చింది. మార్కెట్లో డిమాండ్ పెరిగింది. ఈ ఏడాది దిగుబడి లేకపోవటంతో ధరలు పెరుగుతాయని రైతులు ఆశించారు. కానీ వారి ఆశకు నిరాశ కల్గింది. ఈ ఏడాది ఈ ప్రాంతాల్లో అధికంగా లెవి ఇచ్చే 1010లు పండించారు. ఇడ్లి, దోసెలకు వాడే బుడ్డలకు గిరాకి వచ్చింది. కానీ రైతు చేతికి పంట వచ్చే సమయానికి కొనుగోలు చేసే మాఫీయా ధరలను తగ్గించారు. ఖరీఫ్ సీజన్లో రైతులు పండించుటకు నార్లు పోసుకుంటున్నారు. మరి ఆ పంటకు నీటి మాటేమిటో భగవంతునికే ఎరుక.

**తగ్గుతున్న ధరలు: రైతులు బెంబేలు:** ఇడ్లి తయారికి వాడే మేలైన రకం బియ్యం ఎడిటి 37 బుడ్డలు. నెల క్రితం కిలో బుడ్డలబియ్యం రూ.26లకు విక్రయిస్తుండగా క్రమేపి నేడు రూ.34నుంచి 35లు పలుకుతుంది. దాంతో పండించిన రైతులు బెంబేలెత్తున్నాడు. రైతుల వద్ద పంట ఉన్నపుడు మార్కెట్‌లో బియ్యం ధరలు పడిపోవటం ఈ సారి పంట చేతికొచ్చిన దశలో వరి ధాన్యం ధరలు పడిపోవటంతో రైతుల్లో నిరాశ నిస్పృహలు చోటు చేసుకున్నాయి. ధరలు తగ్గటంతో వ్యాపారులు తూకాల్లో తమ హస్తలాఘం చూపుతున్నారు. ధరలు తగ్గటంతో పాటు 25 కిలోల బస్తాను కొన్ని చోట్ల 21 కిలోలకు మరి కొన్ని చోట్ల 22కు పరిమితం చేసి వినియోగదారుల్ని ఆకట్టుకొనుటకు ప్రయత్నిస్తున్నారు.

**జనంలో ఆదరణ పెరిగిన బుడ్డలు:** పదేళ్ళ క్రితం ఈ బియ్యం రకం వరి ధాన్యాన్ని ఎపిసీడ్స్ రైతులకు అందించినపుడు తీసుకోలేదు. కారణం కొత్త రకం దిగుబడి ఎలా ఉంటుందో మార్కెట్‌లో ధరలు ఎలా ఉంటాయో ఏమో అని రైతులు చొరవ చూపలేదు. అప్పటిలో బిపిటి 5204లకు ప్రాధాన్యత ఇచ్చారు. అయితే క్రమేపి మార్కెట్‌లో ఎడిటి 37రకం ధాన్యంకు ఎనలేని డిమాండ్ వచ్చింది. నేడు మార్కెట్లో ఈ బియ్యానికి మంచి గిరాకి ఉంది. ఈ బియ్యాన్ని ప్రతి ఒక్కరు ఇడ్లి తయారికి ఉపయోగిస్తున్నారు. నిరుపేదలు అ బియ్యాన్నే అన్నంగా తయారు చేసుకుంటున్నారు. సాధారణంగా దీనిని స్వల్ప కాలిక పంటగా పండిస్తారు. 90రోజుల్లో పంట చేతికొస్తుంది. ఎకరాకు 40 నుంచి 50 బస్తాలు పండిచే రైతులున్నారు. ముఖ్యంగా చెర్లోపల్లి, టిఎంవికండ్రిగ, ఊరందూరు, తొండమనాడు పరిసరాల్లో ఈ వరిని అత్యధికంగా పండిస్తున్నారు. ముందస్తు ఖరీఫ్‌లో ఈ వరిని పండించి తరువాత రబీ సీజన్‌లో వేరుశెనగ పంటను పండిస్తున్నారు. మొదట అనాశక్తి చూపిన అన్నదాతలు ఈ రకానికి మార్కెట్లో మంచి గిరాకి రావటంతో పోలోమని పండించుటకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది ఎపిసీడ్స్ కార్పొరేషన్ చేసిన ఉత్పత్తి వరిలో అత్యధిక శాతం ఎడిటి 37ను రైతులు తీసుకున్నారు. ఈ రకాన్ని తమిళనాడులోని ఆంధ్ర బోర్డ్‌లో కూడా విస్తారంగా పండిస్తున్నారు.

**కొనబోతే కొరికి అమ్మబోతే అడవి:** మార్కెట్లో నేడు అన్నదాతల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు రూపొందించి అమలు చేస్తున్నా వ్యవసాయమే ప్రధాన జీవనంగా గడుపుతున్న రైతన్నకు మాత్రం గిట్టుబాటు ధరలు లేకుండా తల్లడిల్లుతున్నారు. ఈ ప్రాంతాల్లో బుడ్డల వడ్లు విస్తారంగా పండించటం జరుగుతుంది. రెండేళ్ళుగా వాన చుక్క జాడలేదు. దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారింది. అన్నదాతలు ఆకాశం వైపు చూడటం తప్ప వరుణుని కరుణ లభించటం లేదు. దాంతో దుక్కులు దున్నుకొని దిక్కులు చూస్తున్నారు. ఎడిటి 37 రకం వరి పండించటానికి సన్నాహాలు చేసుకున్న రైతులు మాత్రం మార్కెట్‌లో బియ్యం ధరలు చూసి తీవ్ర మనస్థాపానికి గురౌతున్నారు. తాము పండించినపుడు కల్లాల్లోనే 75కిలోల బస్తా వారి తూకాల ప్రకారం రూ.700 నుంచి 800ల లోపల తీసుకెళ్ళిన వ్యాపారస్తులు నేడు రెట్టింపు రేట్లు విక్రయించటం గమనిస్తే తాము 'కొనబోతే కొరివిగాను అమ్మబోతే అడవి'గా మారిందని వాపోతున్నారు. కిలో 5-6 రూపాయలకు కూడా పలకని ధరనేడు మార్కెట్లో కిలో రూ.35ల ధరల పరిస్థితి అర్థమౌతుంది. అంతేకాక మార్కెట్లో ప్రతి ఒక్క ధర స్వల్పంగా పెరుగుతున్నాయి. కానీ రైతులు పండించిన బుడ్డలు బియ్యానికి మాత్రం ధరలు పడిపోవడం మార్కెట్ మాయాజాలం అని రైతులు వాపోతున్నారు. పామోలిన్ ధరలు తగ్గుతుంది. శెనగనూనె ధర. కిలో రూ.200లు అయ్యిందికానీ తరువాత తగ్గలేదు. ఉల్లిపాయలు పూన రకాలు కిలో రూ.20లకు పడిపోయింది.



## ఎండల్లో శిలాతోరణం చేరిన భక్తులలైన్లు

**వేసవి సెలవులతో ఏడుకొండలు కిటకిట: సర్వదర్శనానికి 24గంటలు**

**తిరుమల, మే16 ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లో విద్యాసంస్థలకు వేసవి సెలవులు మొదలై రెండువారాలు కావస్తుండటం, పది, ఇంటర్ ఫలితాలు వెలువడటంతో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య విపరీతంగా ఉంది. వేసవిసెలవులతో భక్తుల రద్దీ మోస్తరుగా ఉంటూ వచ్చినా సోమవారంనుంచి విపరీతంగా పెరిగింది. మంగళవారం ఉదయం 6గంటలకే తిరుమలలో లక్షమందికిపైగా భక్తులు చేరారు. సాధారణ సర్వదర్శనానికి సామాన్యభక్తులు శిలాతోరణం వరకు అదనపు వెలుపల క్యూలైన్లలో నిరీక్షిస్తున్నారు. వైకుంఠమ్ 1,2 లోని అన్నికంపార్టుమెంట్లు నిండిపోయాయి. తిరుమలకొండ భక్తజనసంద్రంగామారింది. ఉదయానికి సర్వదర్శనానికి 24గంటలు సమయం కేటాయించారు. 300 రూపాయలు ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు ఆరుగంటలు సమయం పైగానే వెంకన్న దర్శనానికి పడుతుంది. అదనపు వెలుపల క్యూలైన్లలో వేచివున్న భక్తులకు టిటిడి శ్రీవారిసేవకులు మంచినీరు. అన్నప్రసాదాలు, మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం వరకు 53 వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. తిరుమలకు వచ్చి కష్టాలు పడి వెంకన్న దర్శనం ముగించుకున్న భక్తులు తిరుగుప్రయాణమవడానికి కూడా బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తోంది. బస్టాండ్‌లకు వచ్చిన బస్సుల్లో వచ్చినట్లే భక్తులు ఎగబడేందుకు పరుగులు తీస్తున్నారు.

# కన్నకొడుకు కష్టాన్ని చూసి చలించిన నారా భువనేశ్వరి

## మీ రుణం ఎలా తీర్చుకోవాలో! అని వాలంటీర్లకు పరామర్శ

**నంద్యాల, మే 16, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ పాలన పట్ల ప్రజల్లో వచ్చిన విసుగు వ్యతిరేకతతో టిడిపిజాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టారు. 100రోజులు పూర్తి అయిన సందర్భంగా నందమూరి నారాకుటుంబ సభ్యులు సోమవారం పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం రాత్రి నారా లోకేష్ తల్లి నారా భువనేశ్వరీ పాదయాత్ర చేసిన తీరును తెలుసుకొని నడిచే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని గత వందరోజులుగా సుమారుగా 1200 కిలో మీటర్ల పాదయాత్ర చేసి అలిసినప్పటికి, కాళ్ల వాసినప్పటికి తల్లి కష్టాన్ని చూసి చలించిపోయింది. అతనితో పాటు వాలంటీర్లగా వ్యవహరిస్తున్న వారిని అప్యా యంగా పలకరించి నా బిడ్డతో పాటు మీరు నడుస్తున్నారని మీ రుణంఎలా తీర్చుకోవాలో అర్థం కావడం లేదని యువగళం పాదయాత్రలో లోకేష్‌తో కలిసి నడుస్తు కంటికి రెప్పలా చూసుకుంటున్న యువగళంవాలంటరీ బృందానికి ప్రత్యేకధన్యవాదాలుచెప్పిన భువనేశ్వరీ, నేను ఒక అరపూట నడిస్తేనే చుక్కలు కనబడ్డాయి. అలాంటిది మీరు 100 రోజులుగా ఎండను, వర్షాన్ని లెక్కచేయకుండా రాత్రి, పగలు కష్టపడి మీబాధ్యతలు నిర్వహిస్తున్నారు. యువగళం కోసం మీ కుటుంబాలను కూడ వదలిపెట్టారు. అది చాల పెద్ద విషయం ఈ పాదయాత్రకు మీ కుటుంబ సభ్యులు కూడ ఒప్పుకొని ఇక్కడికి పంపినందుకు మీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భువనేశ్వరీ తెలిపారు. రాత్రి వాలంటీర్లలందరికి సమావేశమై స్వయంగా యోగ క్షేమాలు తెలుసుకొని వారందరికి తనే భోజనం వడ్డించి అప్యాయంగా పలకరించడం వాలంటీర్లు ఎంతో ఆనందంతో ఉప్పొంగిపోయారు. బండిఆత్మకూరు శిబిరంలో జిల్లాలోని ఎన్ఎంఆర్, టైంస్కెల్ ఉద్యోగులు యువనేత లోకేష్‌తో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో 10 వేలు ఉండగా కొందరు అనారోగ్యానికి గురై మరణించారని మరికొందరు పదవి వీరమణ చేశారని ప్రస్తుతం 4,365 మంది ఫుల్‌టైం, 380 మంది పార్ట్‌టైంగా సేవలు అందిస్తున్నామన్నారు. లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగులను దారుణంగా మోసగించారని అధికారం కోసం రక రకాల హామిలు ఇచ్చి ముఖ్యమంత్రి అయిన తరువాత అందరిని నట్టేట ముంచారన్నారు. మా ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తరువాత ఉద్యోగుల సమస్యలు పరిష్కరి స్తామని తెలిపారు. పార్నపల్లె గ్రామంలో పాదయాత్రలో భాగంగా రోడ్డుపై వస్తుండగా 60 సంవత్సరాల ముస్లీం మహిళ షేక్ హుస్సేన్‌బేగ్ సైకిళ్ళకు పంక్చర్‌వేస్తు కనిపించింది. ఆమెతో లోకేష్ మాటమంతి కలిపి ఆమె వివరాలు సేకరించి చలించిపోయారు. ఈవృద్ద ముస్లీం మహిళను ఆదర్శంగా తీసుకోవాలని ఈమె చిరకాల కోరిక అయిన హజ్‌యాత్రకు పంపేందుకు నేను నావంతు సహా యం కృషిచేస్తానని హామి ఇచ్చారు. అవ్వాతాతలకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం నంద్యాల నియోజకవర్గంలోని కొత్తపల్లె గ్రామంలో నంద్యాల నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు క్రెయిన్‌తో గజమాలతో స్వాగతం పలికారు. నియోజకవర్గ ఇంచార్జి భూమా బ్రహ్మానందరెడ్డి, ఎన్ఎండి ఫిరోజ్, మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ, రాష్ట్ర ముస్లీం మైనా ర్టీ అధ్యక్షులు మౌలాన ముస్తాక్ అహమ్మద్, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, ఎవిఆర్ ప్రసాద్, ప్రముఖ న్యాయవాది మాజీ లీగల్‌సెల్ అధ్యక్షులు తాతి రెడ్డి తులసిరెడ్డి, అడ్వకేట్ బొమ్మిరెడ్డి రాంమోహన్‌రెడ్డితో పాటు వేలాది మంది కార్యకర్తలు జై లోకేష్, జై చంద్ర బాబు, జై తెలుగుదేశం అనే నినాదాలతో ఆప్రాంతమంతా మారుమోగిపోయింది. కొత్తపల్లెలో స్థానికులతో మాట మంతి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఉన్న సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. నంద్యాల శివారులోని టిడిపి హయాంలో రూ.3 కోట్ల నిధులతో కాపు భవన్ ఏర్పాటు చేశారు. ఆ భవన నిర్మాణం ఈ ప్రభుత్వంలో పూర్తిగా పట్టించుకోక అలాగే ఉండిపోయింది. దానిని బాగుచేసే బాధ్యతను టిడిపి తీసుకుంటుందని తెలిపారు. అనంతరం మూలమఠం సమీపంలో ఏర్పాటు చేసిన విడిది బసలో ఉండిపోయారు.

## రైళ్ల హోల్డింగులు యధాతథం

**ఆదేశాలు జారీ చేసిన రైల్వే బోర్డు**

**గుంతకల్లు రైల్వే, మే 16 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయాణికుల సౌకర్యార్థం, ప్రస్తుతం దేశవ్యాప్తంగా నడుపుతున్న వివిధ రైలు సర్వీసులకు కల్పించిన హోల్డింగ్ (స్టాపింగ్) సదుపాయాన్ని తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు యధాతథంగా కొనసాగిస్తున్నట్లు పేర్కొంటూ రైల్వేబోర్డు ఆదేశాలు జారీ చేసింది. ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో రైల్వేశాఖ దేశ వ్యాప్తంగా రైలు సర్వీసులను రద్దు చేయడం, అనంతరం వాటిని దశలవారీగా స్వల్ప మార్పులు, చేర్పులతో పునరుద్ధరిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రయాణికుల డిమాండ్‌ను, స్థానిక అవసరాల దృష్టిలో ఉంచుకుని పలు రైలు సర్వీసులకు ప్రయోగాత్మకంగా కల్పించిన హోల్డింగ్/స్టాపింగ్‌లను తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు యధావిధిగా కొనసాగిస్తున్నట్లు రైల్వే బోర్డు తమ ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## యువ శాస్త్రవేత్తల తయారీపై ఇస్రో దృష్టి

**దేశ వ్యాప్తంగా యువికా శిక్షణా తరగతులు ప్రారంభం**

**శ్రీహరికోట (తడ), మే 16 ప్రభాతవార్త:** చిన్నతనం నుంచే విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి పెంచడానికి ఇస్రో యువ విజ్ఞాన కార్యక్రమం (యువికా) చేపట్టింది. ఇందులో భాగంగా దేశంలోని ఏడు ప్రాంతాల్లో యువికా 2023 ప్రోగ్రామ్ ప్రారంభించారు. ఇందులో రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోట కూడా ఉంది. ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ బెంగళూరు నుంచి వర్చువల్ విధానం ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఆయా కేంద్రాల డైరెక్టర్లు, ఉన్నతాధికారులు ఈ నెల 27వ తేదీ వరకు దీన్ని కొనసాగించనున్నారు. అంతరిక్ష విజ్ఞానంపై శిక్షణతో పాటు మరిన్ని విధానాలలో వీరికి అవగాహన కల్పిస్తారు. ఇస్రో సీనియర్ శాస్త్రవేత్తల ప్రసంగాలు, రాకెట్ ప్రయోగాలపై అవగాహన, ఉపగ్రహాల ఉపయోగాలు వంటి వాటి గురించి ఆయా కేంద్రాల్లో అవగాహన కల్పిస్తారు. ప్రతి ఏటా యువికా కార్యక్రమాన్ని జరిపినట్లే ఈ సారి కూడా ప్రస్తుతం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. శ్రీహరికోట లోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో 56 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తుండగా, షార్‌డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

## నేడు మహాయజ్ఞానికి పూర్ణాహుతి: హాజరు కానున్న సిఎం జగన్



**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడనగరంలోని ఇందిరా గాంధీ క్రీడామైదానంలో జరుగుతున్న చండీ. రుద్ర, రాజశ్యామల. సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం గత అయిదు రోజులు హైందవ సనాతన సంప్రదాయాలను అనుసరించి ఘనంగా జరుగుతుంది. యాగంలో భాగంగా సప్త నదులు, మూడు సముద్రాలు, ప్రత్యేకించి మానస సరోవరం నుంచి తెప్పించిన పవిత్ర జలాలతో, కశ్మీర్ నుంచి తెప్పించిన సుగంధ ద్రవ్యాలతో, కుంకుమ పువ్వును, ప్రత్యేకించి కస్తూరి జలంతో అంగరంగ వైభవంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారికి విశేష అభిషేకాలు చేసారు. ఆద్యంతం ఈ మహాక్రతువును కన్నుల పండువగా, అత్యంత వైభవోపేతంగా రుత్వికులు నిర్వహించారు. వైఖానసం, పాంచరాత్రం, శైవం, వైదిక స్మార్తం అనే చతురాగమశాలనందు ప్రత్యేకంగా రుత్వికులచే శాస్త్రోక్తంగా 108 కుండాలలో విశేష పూజలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు. సుదర్శన హోమం, నరసింహస్వామికి పాంచరాత్రంలో భాగంగా నిర్వహించారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ(నాని) సందర్శించారు. సాయంత్రం జరిగిన అర్చక శిక్షణ అకాడమీ సంచాలకులు డాక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి ధారి మ్రక ప్రవచనం ఆకట్టుకుంది. యల్లా జోశ్యుల అనురాధ నృత్యదర్శకత్వంలో వెంకటేశ్వరవైభవం, అన్నమయ్య సంకీర్తనం నృత్య రూపకం అలరించింది. ఈ యాగం పూర్ణాహుతి ఈ నెల 17న ఉదయం 11.38గంటలకు జరుగుతుందని దేవాదాయ, ధర్మదాయశాఖ నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. యాగంను మహా యజ్ఞసంకల్పం తీసుకుని ప్రారంభానికి నాంది పలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్ణాహుతిలో పాల్గొ ంటారని తెలిపారు. సీఎం జగన్ మహాయజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరవుతున్న విషయాన్ని సీఎంవో కార్యాలయం వెల్లడించింది. సీఎం జగన్ రేపు ఉదయం 8.50 గంటలకు తాడేపల్లిలోని నివాసగృహం నుంచి బయలుదేరి యాగశాలకు చేరుకుంటారు. పూర్ణాహుతి ముగిసిన అనంతరం ఆయన తిరిగి తన ఇంటికి చేరుకుంటారు.

## లక్ష్యాలకు చేరని బ్యాంకర్లు

**ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగత్‌కిషన్‌రావు కరాద్**

**విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త:** ప్రాధాన్యత రంగానికి బ్యాంకర్స్ ఇవ్వాల్సిన రుణాలు వాటి లక్ష్యాల కంటే తక్కువగా ఉన్నాయని ప్రైవేట్ బ్యాంకులు రుణాలు తక్కువగా ఇస్తున్నాయని కౌలు రైతులకు లోన్ పెంపు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికి ఇంకాఆశించిన స్థాయిలో ఫలితాలు ప్రైవేట్ బ్యాంకులు చూపించడంలేదని డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు అన్నారు. విశాఖలోని దసపల్లా హోటల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



కేంద్ర ఆర్థిక శాఖసహాయ మంత్రి భగత్‌కిషన్ రావు కరాద్ అధ్యక్షతన నిర్వ హించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకి ఇస్తున్న రుణాలు, టిడ్కో హౌసింగ్‌కి ఇచ్చే లోన్లు మ రింత పెంపుదలచేయాలని గ్రామీణాభివృద్ధిశాఖమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధ న్‌రెడ్డి ఫైనాన్స్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శంషేర్ సింగ్ రావత్ పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
నెం.02/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది:15.05.2023
కార్యపాలక ఇంజనీరు, పి.ఆర్.ఐ.డివిజన్, ఒంగోలు పరిధిలో 11 పనులకు అంచనా విలువ: రూ.51.95 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ లభ్యమగు తేది: 22.05.2023, సా.5 గం. నుండి. పూర్తి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in లో చూడగలరు.
సం/-. కార్యపాలక ఇంజనీరు, పి.ఆర్.ఐ.డివిజన్, ఒంగోలు.
DIPR.No.9501/CL/Advt/1/1/2022-23 తేది:16.05.2023

వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్‌రోగర్స్

# పంచాయతీలను పటిష్టం చేయాలి!


జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేస్తున్నట్లు ఎప్పటికప్పుడు అధికారంలో ఉన్న నాయకులు చెప్తున్నా, నేటికీ గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉన్నది. రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానికసంస్థల ప్రతినిధులకు పూర్తిగా అప్పగించని దురదృష్ట పరిస్థితులు కొనసాగుతూనేఉన్నాయి. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు చెప్తూనే ఉన్నారు. వాటి పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. వాటికి కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ వారి మాటలకు, చేతలకు పొంతన లేకుండాపోతున్నది. గ్రామసర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూ వస్తూనే ఉన్నారు. అధికారంలేని ఉత్సవ విగ్రహాలుగా మార్చే ప్రయత్నం నిరంతరం కొనసాగుతూనే ఉన్నది. వాస్తవంగా ఒకనాడు సర్పంచులకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కానీ అది నేడు కానరావడం లేదు. ఇందుకు కారణాలు వారూవీరూ అనే దానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారనే చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగుదేశంకాలంలో గ్రామస్థాయిలో ఎన్నో కమిటీలు పెట్టి సర్పంచుల ప్రాధాన్యత తగ్గించారు. వారి ప్రమేయం లేకుండానే ఎన్నో కార్యక్రమాలు ఆయా గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకువచ్చారు. ఒకరకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. దీంతో సర్పంచులకు అంతకుముందు ఉన్న ప్రాధాన్యత కూడా తగ్గడం ప్రారంభమైంది. కానీ భారతదేశంలో స్థానికసంస్థలకు ప్రాచీన చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందునుంచే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికపువ్యవస్థ ఎంతోప్రాముఖ్యత ఇచ్చింది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో ఒకరూపంలో భారతదేశంలో కొనసాగుతూనే వస్తున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తికల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్య లక్ష్యంలో స్థానిక సంస్థలను పరిపుష్టి చేయాలన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిసూచించారు. 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలో కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్య క్రమాన్ని ప్రారంభించింది. గ్రామాలనుపటిష్టం చేసి వాటిని నిర్మాణాత్మకంగా అభివృద్ధిచేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. లక్ష జనాభాతో ఒక యూనిట్ ఏర్పాటు చేసి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంతకాలంసాగిన తర్వాత అవి ఏమేరకు ప్రజలకుఉపయోగపడుతున్నాయి? అసలుఅవిప్రజలకు చేరి, ఉపయోగపడుతున్నాయా? లేవా? వాటిని మరింత దగ్గర చేసేందుకు ఏమైనా మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు 1957లో ఒక కమిటీనివేశారు. బల్వంత్‌రాయ్ మెహతా అధ్యక్షతన ఈబృందం దేశంలోని అనేకప్రాంతాల్లో పర్యటించి క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించి 1958లో ఒక సమగ్రమైన నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునేఅధికారం, స్వేచ్ఛ, స్థానిక సంస్థలకుఉండాలని స్పష్టంగా సూచించింది. అవి మూడంచెల విధానం ఉంటే బాగుంటుందని కూడా తమ నివేదికలో పేర్కొన్నారు. ఆ నివేదిక సూచనల మేరకేదేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మొదటిగా రాజస్థాన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామపంచాయతీ చట్టం, ఎం.పి పాయ్ కమిటీ నివేదికను అనుసరించి బ్లాక్‌ల కుదింపు, 1985లోసమితుల రద్దు, 1986లో మండలప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్ ఏర్పాటు ఇలా ప్రభుత్వాలు మారినప్పుడు వారి ఆలోచనావిధానాలు మారినప్పుడు పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నోమార్పులు చేర్పులు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులోఉండాలని ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించి 1994 మే 30వ తేదీ నుంచి ఈ శాసనం అమలులోకి వచ్చింది. ఈచట్టం ప్రకారం ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రాదేశిక నియోజక వర్గాలను ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు అని కొత్తపదవులు సృష్టించారు. ఒకపక్క సర్పంచ్, మండలాధ్యక్షుడుఉండగా వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారో?, అసలు వారు ఏం చేయాలో? ప్రజలకే కాదువారికి కూడా తెలియకుండాపోయింది. ఇది ఓవర్‌లాపింగ్ అవుతుందని, ఎంతో మంది ఎన్నిసార్లు, ఎన్ని విధాలుగా చెప్పినా పాలక పెద్దలకు చెవికెక్కలేదు. ఏదిఏమైనా రానురాను పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీ ర్యం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు చేపడుతున్న ఎన్నో పథకాలకు స్థానిక సంస్థల భాగస్వామ్యమే లేకుండాపోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో వలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టడంతో సర్పంచ్‌ల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది వంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని కేంద్రముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సి న అధికారాలు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి.

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



ఐసెన్‌బర్గ్

ఒక మనిషిని అతని శత్రువులను బట్టి మాత్రమే గాక స్నేహితులను బట్టి కూడా నిర్ణయించాలి.



జోసెఫ్ కన్రాడ్

# ప్రజావాక్కు

## విద్యాశాఖలో ఇన్‌ఛార్జీలే చిక్కు

తెలంగాణ రాష్ట్రంలో 33జిల్లాలుంటే 12మందే రెగ్యులర్ డిఈవోలు పనిచేస్తున్నారు. మిగిలిన 21 జిల్లాలకు ఇంఛార్జీలే దిక్కు. తెలంగాణలో 66 డిప్యూటీఈవో పోస్టులుంటే ఇద్దరే రెగ్యులర్ డిప్యూటీ ఈవోలుఉన్నారంటే పరిస్థితిఎలా ఉందో అర్థంచేసుకోవచ్చు. రాష్ట్రంలోని 596 మండలాలుంటే 20 మందే రెగ్యులర్ ఎంఈవోలున్నారు. మిగిలినచోట్ల ఉన్నత పాఠశాలల్లో పనిచేసే సీనియర్ హెచ్‌ఎంలకు ఇంఛార్జీ ఎంఈవోలుగా బాధ్యతలు అప్పగించారు. వీరిలో ఒక్కొక్కరికీ రెండు నుంచి 12 మండలాల బాధ్యతలు ఉన్నాయి. ఏకీకృత సర్వీస్ రూల్స్ ఉండటంతో ఎంఈవోల నియామకం జరగడం లేదు. మరోవైపు టీచర్ పోస్టులు రాష్ట్రంలో 16,122 ఖాళీగా ఉన్నట్లు సమగ్ర శిక్షా అభియాన్ పిఏబి సమావేశంలో కేంద్రం తెలిపింది. టీచర్ సంఘాలు మాత్రం సుమారు 21వేల వరకు టీచర్ పోస్టులురాష్ట్రంలో ఖాళీగా ఉన్నాయని పేర్కొంటున్నాయి. పండిట్, పీఈటి అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పెండింగ్‌లోనే ఉంది. 5571ప్రాథమిక పాఠశాలహెచ్‌ఎంపోస్టులనూ ప్రభుత్వం మంజూరు చేయాల్సి న ప్రతిపాదన ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

## ప్రజాస్వామ్యం గెలిచింది!

కర్ణాటక రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కర్ణాటక ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వడం సంతోషకరం. ప్రజాబలం లేకపోయినా దురాశ, పదవీ వ్యామోహంతో పెత్తనం చేద్దామనుకున్న వారికి ఈ తీర్పు కనువిప్పు. ఇదే సందర్భంలో ప్రజాస్వామ్య విలువలకుపాతరవేసి, ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ సంస్కృతిని అమలు చేస్తున్న బిజెపికి గట్టిగా బుద్ధి చెప్పినవైనం రాజకీయ పార్టీలకు గుణపాఠం కావాలి. ప్రజలు కూడా ప్రలోభాలకు, ఉచితాలకు తలొగ్గక ప్రగతికాముకలకు అవకాశం ఇవ్వాలి. తద్వారా సమాజానికి, భావితరాలకు మేలు కలగాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## సజ్జల భాష అభ్యంతరకరం!

ప్రభుత్వ సలహాదారు సజ్జల ప్రతిపక్షాలను తోడేళ్ల మంద అని వ్యాఖ్యానించడం వారి దురహంకారానికి అద్దంపడుతున్నది. ప్రభుత్వ వైఫల్యంతో రైతులు, గ్రామీణ పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పాత్ర కీలకం. పాలకపక్షం వారి సలహాలను, సూచనలను, విమర్శలను హుందాగా స్వీకరించాలి. దురదృష్టవశాత్తు పాలకపక్షంలో పరిపక్వత లోపించింది. ఈ కాలంలో కూడా ఇలాంటి అనాగరికులు ఉన్నారా అన్న భావన ప్రతి ఒక్కరిలో కలుగుతుంది.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

## కమలానికి పాఠం, కాంగ్రెస్‌కు ఊతం

కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆధిక్యాన్ని కట్టబెట్టారు అక్కడి ప్రజానీకం. రాష్ట్ర పాలనా పగ్గాలు చేతికి అందించి కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ మీద నమ్మకం నిలిపారు. బిజెపి జైత్రయాత్రకు బ్రేక్‌వేశారు. తొలుత నుండి అక్కడి ఫలితాలు కాంగ్రెస్‌పార్టీకి అనుకూలంగా రానున్నట్లు అంచనాలు ఎక్కువే ఉన్నప్పటికీ ఈ తరహా ఘనవిజయం మాత్రం ఎవరూ ఊహించలేదు. అక్కడి రాష్ట్రప్రభుత్వం పగ్గాల్ని ప్రతి ఎన్నికలకీ మార్పి ఇవ్వడం 1985 నుండి ఆనవాయితీ. ఈసారి ఆ ఆనవాయితీని తిరగరాసేలా అధికారంలో ఉన్న బిజెపి ఏమీ అద్భుతాలు సృష్టించలేదు. పైగా అవినీతి ముద్ర, భావోద్వేగాల అంశాలపై అతిగా ఆధారపడే ధోరణి, బలహీనమైన రాష్ట్ర నాయకత్వం ఆ అవకాశాన్ని మరింత క్లిష్టతరం చేశాయి. కనుకనే జాతీయ నాయకత్వం తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. జెడిఎస్ ఐదు శాతం ఓట్లు గతం కన్నా కోల్పోగా, అంతే శాతం ఓట్లు కాంగ్రెస్‌కి కలవడం విశేషం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## జనరిక్ మందులనే రాయండి!

కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లోని కొందరు వైద్యులు రోగులకు బ్రాండెడ్ మందులు రాస్తున్న దృష్టాంతాల నేపథ్యంలో వీటికి బదులు చౌకగా లభించే జనరిక్ మందులనే రాయాలని కేంద్ర ప్రభుత్వంహెచ్చరిక జారీచేయడంతోపాటుగా ఆస్పత్రుల ప్రాంగణాలకు మెడికల్ రిప్రజెంటేటివ్‌ల రాకపోకలను పూర్తిగా తగ్గించేలా చూడాలని సూచించడం చాలా హర్షణీయం. దీనివలన రోగులపై ఆర్థికభారం తగ్గుతుంది. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రులలోనే కాకుండా దేశం మొత్తం మీద ఉన్న అన్ని ఆస్పత్రులకు కూడా వర్తించే విధంగా పేదలకు వైద్య ఖర్చులు తగ్గుతాయి. దీనిని కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

## బాలకార్మికులకు విముక్తి కల్పించాలి

బాల కార్మికులను వారికి ఆ శ్రమ నుండి విముక్తి కలిగిస్తున్నాం అని చెబుతున్నా కూడా ఇంకా వారు షాపుల్లో, వేరే దుకాణాల్లో పనిచేస్తూనే ఉన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలు వారి బంధువుల నిరాదరణకు గురై షాపుల్లో చేరి పనిచేస్తున్నారు. ఇలాంటి వారినిగుర్తించి పాఠశాలలో చేర్పించి వారిని విద్యావం తులుగా తీర్చిదిద్దాలి. కొంతమందికి తల్లిదండ్రులు ఉన్నా కూడా వారే జీతం డబ్బులకోసం తమ పిల్లలజీవితాన్ని పాడు చేస్తు న్నారు. అధికారులు బాలకార్మికుల్ని గుర్తించి వారికి ముక్తి కలిగించాలి. వారిని పనిలో చేర్చుకున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-ఎస్.కె. యాకూబ్, ఖమ్మం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతులు 'కాడి' వదిలితే ఆహార సంక్షోభమే!

**ప్రపంచవ్యాప్తంగా ఏడాది రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీని కారణంగా కరవుపరిస్థితులు ఏర్పడి వ్యవసాయ దిగుబడులు తగ్గుతాయని కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ హెచ్చరించింది. ధరల పెరుగుదలతో ఆహారం అందని పరిస్థితులు నెలకొంటాయని మంత్రిత్వశాఖ ముందుగానే హెచ్చరిస్తుంది. గత సంవత్సరం వరదలు సంభవించి పాకిస్థాన్‌లో పంటలు మొత్తం పాడవడంతో అక్కడ ప్రజలు ఆకలితో అలమటించారు. ప్రభుత్వం ఇచ్చే రొట్టెల పిండికోసం తొక్కిసలాట జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఒకసారి గమనించాలి. ఆరుగాలం కష్టిం చి పండించిన పంట నేలపాలు అయితే ఏ రైతుభరిస్తాడు! అతని బతుకు తెరువు ఎలా? అతని కుటుంబ పోషణ ఎలా? ఆలోచనల్లో ఈ సమాజంఉందా అన్న ప్రశ్న తలెత్తక తప్పదు.**

డాక్టర్ రిక్కిరెడ్డిఆదిరెడ్డి

వాతావరణ మార్పుల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు, వడగండ్ల వానకు, ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి రైతులను నిండా ముంచుతున్నాయి. కళ్లాల్లో ఉన్న ధాన్యం. పొలాల్లో ఉన్న వరి, మొక్కజొన్న, వేరుశనగ మామిడితోటలు, మిరప, కూరగాయలు తోటలు ఒక్కమాటలో చెప్పాలంటే రైతు పండించే ప్రతి పంట మట్టిపాలు అయిందని చెప్పాలి. మార్చి 16 నుంచి 19వ తేదీ వరకు కురిసిన అకాల వర్షాల వల్ల 2.28 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారికంగా ప్రకటించింది. గతంలో ఎన్నడూ రైతులకు నష్టపరిహారం చెల్లించని ప్రభుత్వం మార్చినెలలో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో జరిగిన పంట నష్టం స్వయంగా ముఖ్యమంత్రి పరిశీలించారు. పంట నష్టపోయిన రైతుల గోడును చూసి తాను స్వయంగా రైతుని రైతు నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వ నష్టంగా భావిస్తూ పంట నష్టపోయిన ప్రతిరైతుకు ఎకరానికి పదివేల రూపాయలు చెల్లిస్తున్నట్లు ఈమొత్తం వెంటనే రైతుఖాతాలో జమ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తం రాష్ట్రంలోని 22 జిల్లాల్లో పంటలు కోల్పోయారని ప్రభుత్వం సూచాయగా అంగీకరించింది. కౌలు రైతులకు కూడా నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. 2.28 లక్షల ఎకరాలలో 1.51 లక్షల ఎకరాలకు నష్టపరిహారం చెల్లించే విధంగా అంగీకారం కుదిరింది. ఇందులో 77 ఎకరాలకు కోతపడింది. కానీ ఇప్పటివరకు పంట నష్టపోయినరైతులకు రైతుల ఖాతాల్లో ఒకపైసా కూడా జమ కాలేదు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అందకుండాపోతుందని, దంచికొట్టిన వానలకు వానల్లో కొట్టుకుపోయిన ధాన్యాన్ని చూసి, పంటలను చూసి రైతు గుండెలు బాదుకున్నాడు. రాష్ట్రంలో రైతుల కోసం పల్లెల్లో 572 కోట్ల ఖర్చుతో 2601 రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించి రెండు సంవత్సరాలు దాటినా వీటిలో ఎటువంటి కార్యక్రమాలు జరగక నిరుపయోగంగా ఉన్నాయి. అదేవిధంగా పనికిరాని పనులపై ప్రభుత్వం డబ్బులు కుమ్మరిస్తుందని విమర్శలు ఉన్నాయి. ఎల్‌నీనో వాతావరణ పరిస్థితులు కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏడాది రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీని కారణంగా కరవు పరిస్థితులు ఏర్పడి వ్యవసాయ దిగుబడులు తగ్గుతాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ హెచ్చరించింది. ధరల పెరుగుదలతో ఆహారం అందని పరిస్థితులు నెలకొంటాయని మంత్రిత్వశాఖ ముందుగానే హెచ్చరిస్తుంది. గత సంవత్సరం వరదలు సంభవించి పాకిస్థాన్‌లో పంటలు మొత్తం పాడవడంతో అక్కడ ప్రజలు ఆకలితో అలమటించారు. ప్రభుత్వం ఇచ్చే రొట్టెల పిండికోసం తొక్కిసలాట జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఒకసారి గమనించాలి. ఆరుగాలం కష్టించి పండించిన పంట నేలపాలు అయితే ఏ రైతు భరిస్తాడు! అతని బతుకు తెరువు ఎలా? అతని కుటుంబ పోషణ ఎలా? ఆలోచనల్లో ఈ సమాజం ఉందా అన్న ప్రశ్న తలెత్తక తప్పదు. సమాజం ఆలోచన ఎప్పటికప్పుడు తాజా పరిస్థితులను బట్టి ఉండాలి. లేకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న రాజకీయ నాయకుల మాటలకు మోసకపోకతప్పదు. ముఖ్యంగా అత్యధికంగా ఈ సమాజంలో ఎక్కువ మోసపోతున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే కేవలం వ్యవసాయదారుడు మాత్రమే అని చెప్పాలి. ఇటువంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న వ్యవసాయరంగానికి ప్రస్తుత పాలకులు ఏమాత్రం స్పందించక నష్టపోయిన రైతుకు పంట నష్టపరిహారం చెల్లించాల్సి న ఆలోచన లేకపోవడం దురదృష్టకరం. కేవలం నామమాత్రపు మాటలు, నామమాత్రపు పర్యటనలు తప్ప రైతుకు భరోసా ఇచ్చి ఆదుకునే నాథుడు లేకపోవడం ఈ దేశంలో రైతులు



చేసుకున్న పాపం అనేచెప్పాలి. వేదికలెక్కి రైతే రాజు దేశానికి అన్నం పెట్టే వ్యక్తి అనిచెప్పగానే చప్పట్లు కొట్టడమే తప్ప చప్పట్లు కొట్టిన చేతితో మనం ఐదు సంవత్సరాలకు ఒకసారి వేస్తున్న ఓటును గుర్తుచేసుకోవాల్సి న అవసరం ఎంతైనాఉంది. ఈ దేశాన్ని ఏలుతున్నవారు ఎవరు? లాభపడుతున్నవారెవరు? ముందు చూపు లేకపోతే మనం ఆలోచన చేయకపోతే ఈ సమాజంలో నెలకొన్న పరిస్థితులు మరింత పెరిగిపోయే ప్రమాదం లేకపోలేదు. సమాజంలో అట్టడుగువర్గాల అభివృద్ధి ఏమాత్రం పట్టించుకొని ప్రభుత్వాలు ప్రస్తుతం పరిపాలిస్తున్న నాయకులలో రైతుల పట్ల సానుభూతితో పరిపాలించే వ్యక్తులు ఎవరు లేరు. ఎందుకంటే గడిచిన 75 సంవత్సరాల కాలంగా రైతును రోజూ పొగుడుతున్నారే తప్ప రైతుకు చేయూత అందించడంలో విఫలమవుతున్నారు. ఎందుకంటేరైతుల పరిస్థితులు దేశంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రైతులు తీవ్రంగా వ్యతిరేకించి చట్టాలు రద్దు చేసే వరకు ఉద్యమించిన విషయాన్ని మనం ఒక్కసారి ఆ స్ఫూర్తిని నెమరవేసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది. పెట్టిన పెట్టుబడి, చేసిన కష్టం, పండించిన పంట అమ్ముకోవడానికి పోతే కొనేవారు లేక, సరైన ధర లేక తెచ్చిన అప్పులు తీర్చలేక రైతు తన పొలంలోని తుమ్మ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకుపాల్పడుతున్నారు. ఇది గమనించనంత కాలం రైతుల పరిస్థితులు ఈ విధంగానే కొట్టుమిట్టాడుతాయి. అటవిక సమాజం నుండి నాగరిక సమాజానికి నాంది పలికిన వ్యవసాయ రంగం లాభసాటిగా ఉంటుందా అన్న ప్రశ్న తలెత్తక మానదు. ఎందుకంటే ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు అంగట్లో రైతు పడుతున్న కష్టాలు, ఒక్కసారి నెమరవేసుకుంటే స్పష్టంగా తెలుస్తుంది. వ్యవసాయరంగం అంత అనుకున్నంత సులువుగా ఉండదు. మట్టిలో పుట్టి, మట్టిలోపెరగాలి. అప్పుడే వ్యవసాయరంగం అనే పేరు దానికి సరిపోతుంది. ఈ దేశంలో చాలా అమాయకంగా మోసపోతున్నది ఎవరు అనుకుంటే అది రైతే. కాబట్టి రైతును మనం గౌరవించాలి. సహాయపడాలి. రైతుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగాప్రణాళికలు రూపొందించాల్సి న అవసరం ఎంతైనా ఉంది. దేశంలో 85 శాతం చిన్న, సన్నకారు రైతులు పంటలు సాగు విషయంలో వెనుక ముందు ఆలోచించవలసి వస్తుంది. ఎందుకంటే ఆరుగాలం కష్టపడితే చేతికి అనేది ఎంత అన్న విషయాన్ని రైతు ఆలోచన చేయాల్సి న రోజులున్నాయి. పంటలు సాగు విషయంలో రైతులు అనుసరిస్తున్న విధానం తరతరాలుగా వస్తున్న విధానాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఆధునిక కాలంలో యంత్రాల వినియోగం పెరిగిపోయిందని చెప్పవచ్చు. చాలా మంది రైతులు అమాయకులని, నిరక్షరాస్యులని మోసం చేసే వారు ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వపరంగా రైతులకు అందుతున్నది ఒక వెంట్రుక శాతంమాత్రమే అనిచెప్పాలి. ఎందుకంటే రైతులకు భరోసా కల్పించడంలో సాగు విధానంలో ఆధునిక పద్ధతుల వివరాలను రోజు మనం పత్రికల్లో మీడియాలో ఊకదంపుడు ఉపన్యాసాలు చూస్తున్నవే, చదువుతున్నవే. 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకాన్ని ప్రారంభించింది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతింటే ఈ పథకం కిందరైతులకు నష్టపరిహారం అందిస్తారు. ఈ పథకం వలన రైతులకు ఎటువంటి ప్రయోజనం కలగడం లేదని మెరుగైన బీమా పథకాన్ని తెస్తామని 2019లో దీని నుంచి రాష్ట్ర ప్రభుత్వం వైదొలిగింది. 2018 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రైతుల రుణమాఫీ ఏకమొత్తంలో మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఐదేళ్లు గడిచిపోతున్నా ఇప్పటివరకు బ్యాంకుల్లో ఉన్న రైతుల లక్ష రూపాయల రుణమాఫీ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెచ్చిన అప్పులు తీర్చడమే కాకుండా కొత్తగా తెచ్చుకున్న రుణాలు కూడా ఈపంటతో తీరుస్తామని రైతులు ఎంతగానో భావించినా అకాల వర్షాల వల్ల అది సాధ్యం కాలేదు. రైతుల్లో మొత్తం రుణమాఫీ కావాలంటే రూ. 20,351 కోట్లు ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు కేవలం రైతులకు రూ. 6,385 కోట్లు మాత్రమే కేటాయించింది. ఇప్పటికైనా ప్రభుత్వం పంటనష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. లేదంటే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు అంటున్నారు. ●

# ప్రజాస్వామ్యం గాడిన పడేదెప్పుడు?


పూసాల సత్యనారాయణ

ఎంకిపెళ్లి సుబ్బిచావు కొచ్చినట్లు హైటెక్ అభివృద్ధి మనిషిని మరణం అంచునకు రాకెట్స్ స్పీడ్‌లో తీసుకెళుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా పరిపాలకులకు అధికారం చెలాయించడం తప్ప కమ్ముకొస్తున్న కాలుష్యాన్ని తరిమి కొట్టలేకపోయారు. స్త్రీలపై లైంగిక వేధింపులకు అత్యాచారాలకు కళ్లెం వేయలేకపోయారు. స్మశానంలో గుట్టలుగా పోగు అవుతున్న శవాలుఅభివృద్ధి కింద లెక్కవేయడమా? మతాలను రెచ్చగొట్టే రాజకీయ పార్టీలుదేశంలో శాంతి మంత్రాన్ని జపించగలవా? జాతీయ గీతం భరత మాత బిడ్డలకు మధుర సంగీతం వినిపించాలి. కాని ఐక్యతలో అపశృతి ఎందుకు? 143.86 కోట్ల వరకు జనాభాను పెంచి చైనాను మించి రికార్డు బద్దలు కొడితే అది అభివృద్ధేనా? దేశంలో మూఢనమ్మకాలు పిజ్జాసెంటర్‌లా విస్తరించితే పెట్రోల్ బంకుల్లా ఆకలి చావులు సంఖ్య పెరిగితే అది కూడా ఒక హైటెక్ అభివృద్ధిగా పిలువబడుతుందా? పాలకులు మతాలకతీతంగా ఉండి నిష్పక్ష పాతంగా నీతివంతంగా పరిపాలిస్తున్నారా? లౌకిక ప్రజాస్వామ్యంలో కులాల చిచ్చు ఎందుకు? పాలకులను ఎన్నుకున్నది ప్రజలే కనుక ఒక్కసారి ఆలోచించి సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి. అక్షరాస్యత ఉన్నవాళ్లు మేధావులు ఎట్టిపరిస్థితుల్లో కూడా నోట్ల కొరకు ఓట్లు అమ్ముకోవద్దు. అప్పుడే ప్రజాస్వామ్య పరిపాలన గాడిలో పడుతుంది. రాజకీయ నాయకులందరూ పాదయాత్రలు చేసేవారే ప్రజలపక్షం ఉన్నవారే. ఎవడు దొంగో ఎవడు దొరో అర్థం అయితే ఓట్లు. మనిషి తింటున్న ప్రతి దానిలో తాగే పానీయాలలో కల్తీ కరోనాలా అభివృద్ధి చెందుతుంది. చట్టాలు ఉన్నా అమలుకు నోచుకున్న పాపాన పోలేదు. మూల్యం చెల్లించుకునేది ప్రజలే కనుక నిగ్గదీసి అడగాలి. ప్రశ్నించే గొంతుక ఉండాలి. ఉద్యమాలు హోరెత్తాలి, పోరాటాలు చేయాలి. అప్పుడే పాలకుల అధికారుల ఆటలు సాగవు. శిలాజ ఇంధనాల వినియోగం కార్బన్ డైక్సైడ్ వంటి గ్రీన్‌హౌస్ వాయువులు ఉద్గారాలు అడవుల నరికివేతలు నదులలో సముద్రాలలో కలుస్తున్న పరిశ్రమల వ్యర్థాలు వాడి పారేస్తున్న ప్లాస్టిక్ విచ్చలవిడిగా వేస్తున్న బోర్లు క్రిమి సంహారక మందులు మొదలైనవి భూగోళాన్ని నిప్పుల కొలిమిలా చేసి భగభగ మండిస్తుంది. ప్రకృతితో గిల్లికజ్జాలు పెట్టుకొని తన గొయ్యిని తానే తవ్వుకునే మనిషి మారేది ఇంకెప్పుడు? ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరాలు మన్‌కిబాత్‌లో ఉన్నాయా? ప్రజలే గ్రహించాలి. కోట్లు కుమ్మరించి ఖజానా ఖాళీ చేసి ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళారులకు పంచిన ఫలహారమే అయినప్పుడు వాటితో లబ్ధిపొందిన వారెవ్వరూ! ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసి ఆర్థిక మాంద్యం సృష్టించి ప్రజలపై పన్నుల విధించే పాలకులు నేరస్తులు కాదా? రుతువులు గతులు తప్పడానికి అకాల వడగళ్ల వర్షాలకు ప్రకృతి బీభత్సవానికి కారకులెవ్వరు? చట్టాలు కఠినతరం చేసి ఉక్కుపాదం మోపి పర్యావరణ రక్షణకు చర్యలు వెంటనే చేపట్టాలి. అవగాహన సదస్సులు పెట్టి ప్రజలలో చైతన్యం తీసుకొని రావాలి. గంజాయి మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరుగుతుంటే ప్రపంచమంతా తెలంగాణవైపు చూస్తుంది. ఇదేనా హైటెడ్ అభివృద్ధి? ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఫీజులు ఇష్టారాజ్యంగా పెంచుతుంటే మధ్య తరగతి పోలీసుస్టేషన్‌లు మూఢనమ్మకాల లా వ్యాపిస్తున్న కోర్టులు వీధికో దేవాలయంలా వెలిగిపోతున్న హాస్పిటల్స్ అభివృద్ధికి ఐకాన్ అనుకునేరు సుమీ! ఎంతమాత్రం కాదు. చావు డప్పులతో స్మశానం వైపు తీసుకెళ్లుతున్న దారులు మాత్రమే. కోర్టు తీర్పుల కొరకు రెండు శతాబ్దాలు నిరీక్షించాలా? ఎక్కడుంది లోపం. కోర్టుల పనిదినాలు ఎందుకు పెంచడం లేదు. బడిపిల్లలకు సెలవులు ఇచ్చినట్లు కోర్టులకు అన్ని సెలవులు ఎందుకు? అమూల్యమైన జీవితాలు నిరీక్షణలో గడపాలా? ఇంటి ముందు ఇంకుడు గుంత తవ్వకుండా మొక్కలు పెట్టకుండా ఆస్తిపన్ను కట్టకుండా ఉండే వారిపై చర్యలేవి? ప్రతియేటా నాలాల మరణాలను ఆపలేకపోతుంది ఎందుకు? ఇది జిహెచ్‌ఎంసి చేస్తున్న నిర్వాకమే కదా. చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగానే అవుతుంది. బంగారు తెలంగాణకు మచ్చతెచ్చే అధికారులు ఉన్న ఒక్కటే లేకున్నా ఒక్కటే. ఎక్కడున్నావ్ కంబళి అంటే వేసిన చోటనే ఉన్నాను గొంగళి అన్నదట అలా ఉంది అధికారుల నిర్లక్ష్యానికి అమాయకమైన ప్రజలు బలైపోతున్నరన్నది నగ్నసత్యం. ఆ దృశ్యాలు ప్రసార మాధ్యమాలలో చూస్తూనే ఉన్నాం. వాహనాల అమ్మకాల జోరెందుకు? కాలం చెల్లిన వాటికి రోడ్డుపై నడిపే అనుమతి ఎందుకు? కొంతకాలం నిషేధించితే కాలుష్యం తగ్గుముఖం పట్టదా? జనావాసాల్లో సెల్ టవర్లు ఎందుకు? విడుదల చేసే రేడియేషన్ మెదుడు కేన్సర్‌కు తలనొప్పికి, గుండె జబ్బులకు కారణం అవుతుందని ఉన్నతాధికారులకు తెలియదా? నేటి టీవీ సీరియల్స్‌లో చేతబడులు, దయ్యాలు, భూతాలు విరివిగా చూపెట్టడమెందుకు? రచయితలు, నిర్మాతలు శాస్త్రీయ దృక్పథం అలవరుచుకోవాలి. డబ్బు సంపాదించడమే లక్ష్యంగా కాకుండా సమాజంలో చైతన్యంతెచ్చి మానవీయ విలువలను కాపాడుటకు నడుంబిగించాలి. మతాలతోముడిపడి ఉన్న ఏ రాజకీయపార్టీఅయినా అందరి మన్ననలను పొందలేదు. అధికారం ఎక్కువకాలం నిలబెట్టుకోలేదు. ఇది జగమెరిగిన సత్యం. ఆధ్యాత్మిక ముసుగులో స్వామీజీలు బాబాలు మఠాధిపతులు చేస్తున్న హత్యాచారాలు, హింసలు వెలుగులోకి వస్తున్నాయి. వారికి జైలు జీవితం తప్పడంలేదు. అట్టివారికి సాష్టాంగ నమస్కారం చేయడం, ఎర్రతివాచీలు పరచి స్వాగతం చెప్పడం నివ్వెరపోయే విషయం. ప్రజలు చైతన్యవంతులై పట్టాలు తప్పుతున్న ప్రభుత్వాన్ని సరైన దారిలో పెట్టి నడిపించాలి. ●

# బెడిసి కొట్టిన 'నట రాజకీయం'

సంపత్ గడ్డం

నటనతో ఒకటి, రెండు సార్లు గెలవచ్చు. అలా అనీ ప్రతీసారి నటనతో గెలుస్తామంటే కుదరదు. అటువంటి నట రాజకీయాలకు ప్రజలు సందర్భాన్ని బట్టి ధీటైన సమాధానం ఇస్తూనే ఉంటారు. అధికారాన్ని దుర్వినియోగం చేయడం, కుల, తమ, విద్వేషాలతో ప్రజాస్వామ్యంలో గెలుస్తామనుకోవడం భ్రమే. అందుకు కర్ణాటక ఫలితాలే సాక్ష్యం. కక్ష సాధింపులు, ప్రశ్నిస్తే ఈడీలు, ఐటీల చేత దాడులు చేయించే కక్ష రాజకీయాలు ఎప్పటికీ మంచివి కాదు. ఎన్నికలలో గెలవడం కోసమే బిజెపి పార్టీ ఎత్తులు వేస్తూ అధికారం కోసమే కాచుకొని చూస్తుంటుంది. అలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా అనేక అవినీతి రాజకీయాలకు బిజెపి పాల్పడింది. ప్రత్యక్షంగా స్పష్టమైన మెజారిటీతో గెలవలేని చోట ఇతర పార్టీలను నిలువునా ముక్కలు చేసి, తమ పార్టీని అధికారంలోకి తెచ్చేలా చర్యలను చేపట్టింది. ఇవేకాకుండా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా విద్వేషాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని చూస్తుంది. కానీ వాటన్నింటినీ కన్నడ ప్రజలు గమనించారు. విద్వేషాలు రెచ్చగొట్టే వారిని పక్కకుపెట్టి మానవత్వ విధానాలకు శ్రీకారం చుట్టారనిపిస్తుంది. మతం కంటే మానవత్వమే ముఖ్యమన్నట్లు స్పష్టమైన తీర్పునిచ్చారు. గతంలో 2018లో బిజెపి 224 స్థానాలకుగాను 104 స్థానాలలో గెలిచింది. కాంగ్రెస్, జెడిఎస్, ఇతరులు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేసినప్పటికీ అధికార బలంతో అలా కుదరదని ఎక్కువ స్థానాలు సాధించిన రెండో పార్టీగా బిజెపికి అవకాశం ఇచ్చింది. దీంతో యాద్యురప్ప బిజెపి నుంచి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటికీ కేవలం ఆరురోజులు మాత్రమే ఆ ప్రభుత్వం కొనసాగింది. ఆ తరువాత కాంగ్రెస్, జెడిఎస్‌లు కలిసి స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. కాగా కూటమి సిఎం అభ్యర్థిగా కుమారస్వామి బాధ్యతలు చేపట్టారు. కాగా కొన్ని నెలలపాటు కొనసాగిన ఈ సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ రాజీనామాలతో మొదలైన డ్రామా తిరిగి 2019లో బిజెపి సభ్యులను పెంచుకొని విశ్వాస పరీక్షల్లో నెగ్గి మళ్లీ బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి యాద్యూరప్పకు ముఖ్యమంత్రి బాధ్యతలు తిరిగి అప్పగించేలా చేశారు. కాగా రెండు సంవత్సరాల తరువాత తిరిగి బిజెపి అధిష్టానం ఒప్పందంలో భాగంగా బసవరాజ్ బొమ్మైని




2021 జూన్‌లో ప్రకటిస్తూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించారు. తెలంగాణ రాష్ట్రానికి అనుకొని ఉన్న ప్రాంతం కావడంతో మోడీ, అమిత్‌షా, ఇతర కేంద్ర మంత్రులుస్వయంగా రంగంలోకి దిగారు. అయినా ప్రజలు మాత్రం బిజెపి కుట్రలను పసిగట్టారనే చెప్పొచ్చు. కుల, మత, విద్వేషాలు రెచ్చగొట్టే ప్రచారానికి బిజెపి పాల్పడింది. సామాజిక వర్గాల వారిగా ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నం చేసినప్పటికీ బిజెపి కుట్రలను, నాటకాలను కన్నడ ప్రజలు పసిగట్టారని చెప్పవచ్చు. అధికారాన్ని వాడుతూ ప్రతిపక్ష నాయకులపై ఈడీతో దాడులకు పాల్పడింది. అందులో భాగంగా కర్ణాటక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిపై సైతం ఈడీ దాడి చేసింది. ఇదంతా బలమైన నాయకత్వాన్ని అణచాలనే ప్రయత్నం. ఇటువంటి నాటకాలతో అధికారాన్ని చేపట్టగలరేమో కానీ ప్రజల మనస్సులను మాత్రమే గెలవగలరు. గతంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో ఆయా పార్టీలను చీల్చి తమ ప్రభుత్వాలను బిజెపి ఏర్పాటు చేసుకుంది. ఇటువంటి అనేక సంఘటనలతో ప్రజలు విసుగు చెందుతున్నారు. కర్ణాటక ఎన్నికలలో దక్షిణ ప్రాంతంలో బలపడాలని చూసిన బిజెపికి ఇక్కడ చోటు లేదనే స్పష్టమైన తీర్పును ఇచ్చారు. గతంలో అనేకసార్లు రాష్ట్రపతి పాలనకు కేంద్రంగా మారింది. అటువంటి పరిస్థితి రాకుండా స్పష్టమైన మెజారిటీ ఇస్తూ మరోసారి కుట్ర రాజకీయాలకు తావు లేకుండా చేశారు. ఎన్నికల సమయాల్లో హామీలు ఇవ్వడం, విద్వేషాలు, మత రాజకీయాలతో ప్రజల బతుకుల్లో మార్పురాదు. ప్రజల కోసం ఏర్పడాల్సి న ప్రభుత్వం అధికారం కోసం కుట్రలకు పాల్పడడం నిజంగా దురదృష్టకరం. అవకాశం ఇచ్చిన సమయంలో ప్రజలకు చేసే సంక్షేమం, అభివృద్ధితోనే ప్రజల మన్ననలు పొందుతారు తప్పా నాటకాలతో కాదు. పార్టీ అధికారంలోకి రావాలని కోరుకోవడం తప్పులేదు. కానీ తమ పార్టీని అధికారంలోకి తెచ్చేలా కుట్రలకు పాల్పడడం మంచిదికాదు. ప్రజాస్వామ్యంలో ఎవరెన్ని చేసినా ప్రజలే న్యాయనిర్ణేతలు. నాయకులను కొనుగోలు చేయవచ్చు. కానీ ప్రజలను కొనుగోలు చేయడం ఎవరి వల్ల సాధ్యంకాదు. ఎందుకంటే ప్రజలకు కావాల్సి ంది సంపద కాదు. సంక్షేమం, ప్రభుత్వం తీసుకునే సంక్షేమ చర్యల వల్లే ప్రజల జీవన స్థితిగతులు మారుతాయి. అటువంటి నిర్ణయాలు తీసుకొని ప్రజలను సామాజిక, ఆర్థిక, సంక్షేమ భద్రత కల్పనతోనే వారి మనసులను గెలుచుకోగలుగుతారు. కక్ష, మత, విద్వేష రాజకీయాలు కాకుండా ప్రజల బతుకులు మార్చే రాజకీయాలకే ప్రజలు పట్టం కడతారు. భవిష్యత్తులో ఇటువంటి తీర్పులే ప్రజా సంక్షేమం కోరే వారినే ఎన్నుకునే అవకాశం ఉంది. ●

## రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే కందులకు తీవ్రగాయాలు

**యర్రగొండపాలెం, మే 16, ప్రభాతవార్త**



రోడ్డుప్రమాదంలో మార్కాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి తీవ్రంగా గాయాలైన సంఘటన య ర్రగొండపాలెం మండంలోని గురిజేపల్లి వద్ద సోమవారం అర్ధరాత్రి 1 గంట తరువాత జరిగింది. ఎస్సై జి.కోటయ్య కథనం ప్రకారం నారాయణరెడ్డి తన సొంత పనుల నిమిత్తం మార్కాపురం నుంచి హైదరాబాదుకు కారులో వెళ్తున్న సమ యంలో గురిజేపల్లి మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి సమీపంలోని పొలాల్లో బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో ఆయన తోపాటు కారు డ్రైవర్ డి.బుడ్డయ్యకు తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే సెల్‌పోన్‌ద్వారా తన అనుచరుకు ఆయన సమాచారం అందించారు. సమాచారం అందుకు వారు వెంటనే హుటాహుటిన సంఘటన స్దలానికి చేరుకొని గాయపడిన వారిద్దరిని యర్రగొండపాలెంలోని ఒక ప్రవేటువైద్యశాలలో చేర్పించి ప్రదమ చికిత్స చేయించారు. నారాయణరెడ్డికి కూడి కాలుకు,తలకు తీవ్రంగా గాయలు కావడం వలన మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకొని వెళ్లారు. ఈకేసును నమోదుచేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.



## జిల్లా కలెక్టర్ చొరవతో న్యాయం - నీలం నాగేంద్ర వెల్లడి

**ఒంగోలు టౌన్, మే 16, ప్రభాతవార్త**



ఎస్‌సి,ఎస్‌టి కేసుల్లో రిలీఫ్,ఉద్యోగాల విషయంలో బాధిత కుటుంబాలకు జిల్లా కలెక్టర్ చొరవతోనే న్యాయం జరిగిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర వెల్లడించారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఆయన మీడియాతో మాట్లాడుతూ తాళ్ళూరు మండలంలో మందా సామ్యేలు హత్య కేసులో భార్య పుష్పకు ఉద్యోగం ఇచ్చి కూడా నిబంధనల పేరుతో విధుల్లోకి తీసుకోకపోవడం,ఒంగోలులో గౌతమ్ కుమార్‌కు అటెండర్ ఉద్యోగం ఇచ్చి కూడా క్లారిఫికేషన్ అంటూ తాత్సారం చేయడం,మౌనిక బలవన్మరణం కేసులో సోదరికి ఉద్యోగం సంబంధించి ఫైల్ పెండింగ్‌లో ఉంచడం,సిఎస్‌పురం మండలంలో దాసరి రమణయ్య హత్య కేసులో కుమారునికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం విషయంలో ఖాళీలు లేవని కలెక్టరేట్‌లో చెప్పడం,దర్శి మండలంలో పేరయ్య బలవన్మరణానికి పాల్పడితే ఎంఆర్‌ఓ రిపోర్ట్ సరిగా లేదని బాధిత కుటుంబానికి రిలీఫ్ ఇవ్వకపోవడం,ఒంగోలులో శాంతి,చీమకుర్తిలో రత్తమ్మ హత్య కేసులో రిలీఫ్,ఉద్యోగం ఫైల్స్ డిఆర్‌ఓ వద్ద పెండింగ్,బాధిత కుటుంబాలకు ఇళ్ళ స్థలం మంజూరులో జాప్యం అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళామన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి డిఆర్‌ఓను పిలిపించి మంద పుష్పకు అటెండర్ ఉద్యోగం మంజూరు చేశారన్నారు. విలేకర్ల సమావేశంలో చప్పిడి వెంగళరావు,దారా అంజయ్య, కొమ్ము సుజన్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాం

**- బిజెపి ఒంగోలు కన్వీనర్ యానం చినయోగయ్య యాదవ్**

**ఒంగోలు టౌన్, మే 16, ప్రభాతవార్త**



నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళామని బిజెపి ఒంగోలు అసెంబ్లీ ఇన్‌ఛార్జి యానం చినయోగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఆయన మీడియాతో మాట్లాడుతూ కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని,ద్విచక్ర వాహనం ఉందని పెన్షన్‌లు తొలగించిన వైనాన్ని,ఇళ్ల స్థలాల కోసం పేద కుటుంబాలు ఎదురు చూస్తుండ డాన్ని, సచివాలయ సిబ్బంది,వాలంటీర్‌లు పట్టీపట్టనట్లు వ్యవహరించడాన్ని కలెక్టర్‌కు తెలిపామ న్నారు. శాంతి భద్రతల సమస్యను డిఎస్‌పిని కలిసి వివరించామన్నారు. విలేకర్ల సమావేశంలో ఎస్‌సి మోర్చా జోనల్ ఇన్‌ఛార్జి పేముల మోజెస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమాదేవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్, మండల అధ్యక్షులు మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ప్రమాదం

**- మహారాష్ట్రకు చెందిన ఒక మహిళ మృతి - ఇరువురి పిల్లలకు గాయాలు**

**కొరిశపాడు, మే 16, ప్రభాతవార్త**



జాతీయ రహదారిపై మేదరమెట్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా, నలుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. మహారాష్ట్రకు చెందిన నాయికేడ్ భానుదాస్, మహారాష్ట్రలోని పూనేలో తమ చెల్లిల వివాహానికి వెళ్లి తాను ఉద్యోగం చేస్తున్న చెన్నైయికి కారులో కుటుంబంతో కలిసి వెలుతున్నారు. మంగళవారం ఉదయం 6గంటల ప్రాంతంలో జాతీయ రహదారిపై మేదరమెట్ల ప్లైఒవర్ తమ్మవరం ప్లైఒవర్ మధ్యలో ఎవత్ దాబా సమీపంలో భానుదాస్ కారు నడుపుతూ నిద్ర మత్తులో ముందుగా వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. తరువాత ముందు వైపు ఆగివున్న లారీ వెనుక భాగంలో ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న తన భార్య సీమా (34) సంఘటన స్థలంలోనే మృతి చెందింది. అదే విధంగా దాస్ ఇరువురు పిల్లలు వరద, గేరిలలకు కూడ గాయాలు అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో ముందుగా ఢీకొట్టిన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న పల్నాడు జిల్లాకు చెందిన వినుకొండ నియోజకవర్గంలోని నాగులవరం గ్రామానికి చెందిన పాతకొట్టు అంకిరెడ్డి, మ ర్రి రామయ్యలు కారు ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనంపై నుండి పడిపోవడంతో వీరు ఇరువురికి కూడ గాయాలు అయ్యాయి. ఈ సంఘటనలో అటు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇరువురికి, భానుదాస్‌తోపాటు ఇరువురు పిల్లలకు మొత్తం ఐదుగురికి గాయాలు అయ్యాయి. వీరిని ఒంగోలులోని రిమ్స్‌కు వైద్యసేవల నిమిత్తం తరలించారు. ఈ సంఘటనపై మేదరమెట్ల ఎస్.ఐ. పేరం శివనాగి రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## పేదలకు న్యాయం జరిగేలా చూస్తాం :కలెక్టర్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**



క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితి ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి కుంట భూములో ఉంటున్న వారికి న్యాయం జరిగేలా చూస్తామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితో కలిసి ఒంగోలులోని గోపాల్‌నగరం చాకలికుంట, కమ్మపాలెం, దారా వారికుంట, ఊరచెరువు ప్రాంతం లో పర్యటించి ఆయా పరిసరాలను పరిశీలించారు. రికార్డుల ప్రకారం ఆయా ప్రాంతాలను నీటి వనరులుగా పేర్కొన్నప్పటికి క్షేత్రస్థాయిలో అలాంటివి ఏమి లేవని వారు గుర్తించారు. ఈ ప్రాంతాలలో కొన్నేళ్లుగా పేదలు తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నట్లు అధికారులు వారికి వివరించారు. తమకు ఇళ్ల పట్టాలు ఇచ్చి పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఈ సందర్భంగా వీరికి విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నివాస స్థలాలకు, ఇతర అవసరాలకు ఈ స్థలాలను వినియోగించుకోవాలంటే ముందుగా నీటి స్వభావాన్ని మార్చాల్సి (క్లాసిఫికేషన్ మార్పు) ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతాలలో ఉంటున్న పేద ప్రజలకు అన్ని విధాల అంగా ఉంటానని చెప్పారు. ఈ సమస్యను వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని ఆయన ప్రకటించారు. ఈ పర్యటనలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ఆర్‌డీఓ విశ్వేశ్వరరావు, డిప్యూటీ మేయర్ వేమూరి సత్యనారాయణ, తహశీల్దార్ మురళి, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





# ప్రకాశం



## జాతీయ డెంగ్యూ విజయోత్సవ ర్యాలీ

**ఒంగోలు టౌన్, మే 16, ప్రభాతవార్త**



జాతీయ డెంగ్యూ విజయోత్సవ ర్యాలీని కలెక్టరేట్ ఎదుట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించి నివారణ చర్యలను తెలియజేసేందుకు జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తున్నామని, దోమలు ప్రబలకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వారానికి ఒక రోజు డ్రైడే పాటించాలని ప్రజలను కోరుతున్నామన్నారు. ర్యాలీలో డిటిసిఓ డాక్టర్ సురేష్,మలేరియా అధికారి జ్ఞానశ్రీ, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కొండపి టిడిపిలో...

# నాలుగు ముక్కలాట..!

- వర్గ విభేదాలతో భగ్గమంటున్న టీడీపీ
- దామచర్ల కుటుంబంలో తారాస్థాయికి చేరిన రాజకీయ పోరు
- ఈసారి నేనే మంత్రి అంటూ స్వామి ఆర్భాటాలపై కేడర్ మండిపాటు
- పోతుల వర్గం, జయంత్‌బాబు వర్గం కార్యక్రమాలకు దూరం
- స్వామి తీరుపై తగ్గేదెలే అంటున టీడీపీ నేతలు
- చంద్రబాబు వద్దకు చేరిన కొండపి పంచాయతీ

**సింగరాయకొండ, మే 16, ప్రభాతవార్త**





పది సంవత్సరాలుగా ఎటువంటి గడ్డు పరిస్థితుల్లో సైతం కొండపి నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురువేసింది. నేడు కొండపి టిడిపి నాలుగు ముక్కలుగా విడిపోయి ఒకరికి ఒకరు పొంతన లేకుండా తీవ్ర అసంతృప్తితో రగిలిపోతుంది. చివరకు కార్యకర్తల్లో కూడా తీవ్ర అసంతృప్తి రావడంతో కొండపి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తీరు అగమ్యగోచరంగా మారింది. తొలుత నుండి మాజీ మంత్రి దివంగత ఆంజనేయులు నుండి తెలుగుదేశం పార్టీకి దామచర్ల కుటుంబం వెన్నుదన్నుగా నిలిచింది. ఆ రోజుల్లో తనదైన హవా తెలుగుదేశం పార్టీ చూపింది. అనంతరం పోతుల కుటుంబం కాంగ్రెస్ వైపు ఉండి కొండపిని కైవసం చేసుకున్నారు. కానీ ఇప్పుడు గాడ్ ఫాదర్‌గా ఉండే రెండు కుటుంబాలు తెలుగుదేశం వైపు ఉన్న ఈ పార్టీ నిత్యం తగాదాలతో నాలుగు భాగాలుగా విడిపోయిందని ఆ పార్టీ క్యాడరే బహిర్గతంగా తెలుపుతుంది. దీనికి ప్రధాన ఉదాహరణంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు ప్రధాన నాయకులందరూ గైర్హాజరయ్యారు. కొండపి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీలో బలమైన నాయకులుగా పోతుల వర్గం బెల్లం జయంత్ బాబు వర్గం దామచర్ల జనార్ధన్ వర్గం పూర్తిగా కొండపి ఎమ్మెల్యేలు స్వామి తీరును పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. దీనికి తోడు దామచర్ల కుటుంబాలో విభేదాలు పెరిగి దామచర్ల సత్య, జనార్ధన్‌లు అంతర్గత కలహాలు ఉండ టంతో నియోజకవర్గ ద్వితీ య శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఎవరి వద్దకు వెళ్లాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. దీంతో పార్టీ చేస్తున్న కార్యక్రమాలకు పూర్తిగా హాజరు కాక ఎవరికి వారు మిన్నకుండి పోతున్నారు. దీంతో స్వామి సత్య వర్గం ఒంటిపోకడగా తమ క్యాడర్‌కి తెలుపుకుంటూ తమదైన శైలిలో రాజ కీయం నిర్వహి స్తు న్నారు. పార్టీ కార్యక్ర మాలకు ప్లెక్సీ ల రగడ మరో తలనొప్పిగా మారింది. తమ వర్గం నేతలు కాని వారి ఫొటోలు వేయక పోవడంపై తీవ్రంగా యుద్ధ వాతావరణం జరుగుతుంది. ఇదిలా ఉంటే రాబోయే సార్వత్రిక ఎన్ని కల్లో టీడీపీ పార్టీప్రభుత్వం ఏర్ప డితే మంత్రి అయ్యేది నేనే అంటూ జిల్లా టీడీపీ పార్టీ నాయకుల్ని బెదిరిస్తున్నారని ఆరోపణలు కూడా పూర్తిగా వినిపిస్తున్నాయి. జిల్లాలో వరుసగా రెండో సారి విజయాలు కావడం తో జిల్లా నేతలను సైతం పట్టించుకోక పోవడం ప్రధాన కారణంగామారింది. దీంతో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కొండపి పంచాయతీని తమకు ఎందుకులే అంటూ అధిష్టానం చంద్రబాబు వద్దకే తీసుకువెళ్ళారు. పలుమార్లు నాయకులతో చర్చలు జరిపిన శాసనసభ్యులు తీరుపట్ల పూర్తి వ్యతిరేకతతో ఉన్న నాయకులు నామమాత్రపు మాటలు తెలిపి యధాప్రకారమే గైర్హాజరవుతున్నారు. లోకేష్ యువగళం 100 రోజుల పూర్తైన సందర్భంగా సంబరాల్లో సైతం యువత పాల్గొనక పోవడంతో కొండపి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి ఇబ్బందుల్లో ఉందని ఆ పార్టీ నాయకులే తెలుపుతున్నారు. మరికొద్ది రోజుల్లో యువగళం పాదయాత్ర అయితేనేమి అధినేత చంద్రబాబు యాత్రలు సైతం ఉన్నాయన తెలుగుదేశం నేతలు తెలుపుతున్న ఆ కార్యక్రమాలకు నేతలు కలిసిరాకపోతే పూర్తిగా విఫలమవుతున్నాయి అన్న భయాందోళను తెలుగుదేశం పార్టీలో నెలకొన్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో సైతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు వల్ల తెలుగుదేశం పార్టీ విజయం సాధించిందని అదే తరహాలో 2024లో తమకు విజయం ఉం టుందన్న ఆశావాదులు కూడా లేకపోలేరు ప్రధానంగా కొండేపి ఆరు మండలాల్లో టంగుటూరులోనే తెలుగుదేశం పార్టీకి పట్టు ఎక్కువగా ఉంది. అలాంటి మండలంలోని కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ కార్యక్రమాలకు హాజరుకాకపోవడంపై ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడం ఆ పార్టీని పూర్తిగా అయోమయంలో పడివేసింది. పార్టీకి వెన్నుముక్కలా ఉండే కార్యకర్తలు ఈ నాయకుల అంతర్గత విభేదాల కారణంగా తమ కొండపి తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఏమిటని తీవ్రంగా చర్చలు జరుపుతున్నారు.

# గంగపుత్రులకు అన్ని విధాల అండగా రాష్ట్ర ప్రభుత్వం







**- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్**

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**

గంగపుత్రులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. వైఎస్సార్ మత్స్యకార భరోసా పథకంలో భాగంగా లబ్దిదారుల బ్యాంకు ఖాతా లలో డబ్బులు జమ చేస్తున్న సందర్భంగా మంగళవారం బాపట్ల జిల్లా నిజాంపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. దీనికి అనుబంధంగా ప్రకాశం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జిల్లాలోని లబ్దిదారులకు బ్యాంకుచెక్కును అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సముద్ర మత్స్య వనరులను సంరక్షించడంలో భాగంగా ఏప్రిల్ 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు యాంత్రిక, మరపడవలతో సముద్రంలో చేపల వేటపై నిషేధం విధించినట్లు చెప్పారు. చేపల వేట నిషేధం వలన ప్రభావితమయ్యే ప్రతి మత్స్యకారుని కుటుంబానికి రూ.10వేల చొప్పున జీవనభృతి ఇస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో 5,260 కుటుంబాలకు రూ.5,26 కోట్ల జీవన భృతిని నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నట్లు వివరించారు. గతంలో రూ.4 వేలుగా ఉన్న ఈ జీవన భృతిని రూ.10వేలకు పెంచడంతో పాటు యాంత్రిక, మరపడవలతో పాటుగా దేశీయ నాటు పడవలపై చేపల వేట చేసే మత్స్యకారులకు కూడా అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో సంతనూతలపాడు నియోజకవర్గంలో 277 మందికి, ఒంగోలు నియోజకవర్గంలో 3,509 మందికి, కొండపి నియోజకవర్గంలో 1474 మందికి ఈ ఆర్థిక సహాయం లభించినట్లు వివరించారు. గతఐదేళ్లుగా జిల్లాలోని అర్హులైన మత్స్యకారులకు రూ.46.88 కోట్ల జీవన భృతిని అందించినట్లు తెలిపారు. వేట నిషేధ సమయంలో ఈ జీవన భృతితో పాటు మత్స్యకారులకు డీజిల్ ఆయిల్‌పై సబ్సిడీ రూ.31,40 కోట్లు, ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ రూ.317 కోట్లు, వేట చేస్తూ మరణించే మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సహాయం రూ.1.90 కోట్లు, రిజర్వాయర్లు, చెరువులలో ఉచితంగా చేప పిల్లల వదుదల కోసం రూ.0.36 కోట్లతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం 2019 జూన్ నుంచి ఇప్పటి వరకు రూ.397.5 కోట్లు ఖర్చు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ పథకాలతో పాటు సీఎస్ఎస్ ప్రధానమంత్ర మత్స్య సంపద యోజన, సాగర్ మిత్ర, ఫిష్ ఆంధ్ర వంటి పథకాలు అమలు చేస్తూ ఆక్వా కల్చర్ డవలప్‌మెంట్ ఆథారిటి ఏర్పాటు చేసి మత్స్యకారులకు అన్ని విధాల అండగా ఉంటున్నట్లు తెలిపారు. స్థానిక మత్స్యకారులకు నష్టం కలుగుచేస్తున్న తమిళనాడు మరపడవలను అడ్డుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కడలూరు కలెక్టర్‌తో కూడా ఈ విషయంపై తాను మాట్లాడినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి,ఓయుడిఏ చైర్మన్ సింగరాజు మీనాకుమారి, మత్స్యకార కార్పొరేషన్ డైరక్టర్ సుమతి, ఆప్కాఫన న్యాయసలహాదారు సైదా, మత్స్యకార సమితి నాయకుడు నాగార్జున, వాయల మోహన్‌రావు,సొసైటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని ఆటంకాలు వచ్చిన ఆగని సంక్షేమం

**- వరుసగా ఐదోసారి మత్స్యకార భరోసా**

**- రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్**

**యర్రగొండపాలెం, మే 16, ప్రభాతవార్త**



రాష్ట్రప్రజలకు సంక్షేమ పథకాలు అందివ్వాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రధానధ్యేయంగా పెట్టుకున్నారని,ఆ దిశగా అడుగులు వేస్తున్నారని రాష్ట్రపురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని సచివాలయం-3వ పరిధిలోని అంబేద్కర్‌నగర్ ప్రాంతాలల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చే సమస్యలను ఆయన అడిగి తెలుసుకుని వెంటనే అధికారులతో సమస్యలు పరిష్కరించే విధంగా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ఆవరోధాలు వచ్చినా కరోనా లాంటి విపత్కర పరిస్దితులు ఎదురైనా సంక్షేమ కార యక్రమాలను ఆగకుండా ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి సురేష్ అన్నారు. మత్స్యకార భరోసా ద్వారా 1,23,519 కుటుంబాలకు 10వేల రూపాయలు చొప్పున వరుసగా ఐదుసార్లు మొత్తం538కోట్లు అందజేయటం జరిగిందన్నారు. ఈక్రమంలో ప్రకాశం జిల్లాలో 5,260 కుటుంబాలకు 5.26కోట్లు జీవనభృతి కింద నేరుగా ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. గత ఐదుఏళ్లలో జిల్లాలో జిల్లాలోని మత్స్యకార కుటుంబాలకు 46.88కోట్లు అందినట్లు ఆయన తెలిపారు. గతంలో 4000మాత్రమే ఉన్న ఈ జీవనభృతిని 10,000 పెంచడంతో పాటు యాంత్రిక, మరపడవలతో పాటు నాటు పడవలపై చేపల వేట కొనసాగించే వారికి కూడా ఈ జీవనభృతిని అందించటం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని అన్నారు. ఇవే కాకుండా మత్స్యకారులకు డీజిల్‌పై సబ్సిడి,విద్యుత్ సబ్సిడీ,మరణించిన సమయంలో ఆర్థిక సహాయం అందించడం,సాగర్‌మిత్ర ఫిష్ ఆంధ్ర వంటి ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ విధంగా రాష్ట్రంలో అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం నిరాటకంగా కొనసాగించడం రా ష్ట్రప్రజల శ్రేయస్సు కోసమేనని మంత్రి సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## గుండెదడకు కిమ్స్‌లో అత్యాధునిక వైద్యం

**ఒంగోలు, ప్రభాతవార్త**

గుండె దడ సమస్య ఉన్న వారికి ఆంజియోగ్రామ్,ఎకోనార్మల్ ఉన్నంత మాత్రాన వారికి సమస్య లేనట్టుకాదని కిమ్స్ వైద్యనిపుణులు డాక్టర్ ఆనంద్‌యాదవ్ అన్నారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకురుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండె అనేది ఒక మోటారు పంపువలె పనిచేస్తుందన్నారు. గుండెకు కూడ విద్యుత్ ప్రసరస వ్యవస్థ ఉంటందని, ఈ విద్యుత్ వ్యవస్థలో సమస్య వస్తే గుండెదడ వస్తుందన్నారు. ఇలాంటి సమస్య ఉన్నవారికి ఎలక్ట్రోఫిజియోలజి స్టడీ చేసి గుండెలో సమస్య ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అక్కడ రేడియో ఫ్రీక్వెన్సీ అబలేషన్ ప్రక్రియ ద్వారా శాశ్వతంగా గుండెదడ సమస్యని నిర్మూలించవచ్చన్నారు. ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు గుండెదడ సమస్యతో బాధపడుతున్న 6 మంది పేషెంట్సకి అత్యాధునిక టెక్నాలజీ 3డి మాపింగ్ ద్వారా సమస్యని గుర్తించి చికిత్స ఇవ్వడం జరిగిందన్నారు. ఒంగోలులో ఈ టెక్నాలజి ద్వారా చికిత్స అందించడం సంతోషంగా ఉందని డాక్టర్ ఆనంద్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా కిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి శ్రీహరిరెడ్డి ఈ చికిత్సలో పాల్గొన్న కార్డియాలజీ వైద్యబృందం డాక్టర్ ఆనంద్ యాదవ్,డాక్టర్ ఓ హరీష్,డాక్టర్ కపిల్‌కార్తికేయరెడ్డి,డాక్టర్ లక్ష్మణ్‌రెడ్డిలను అభినందించడం జరిగింది.మెట్రోనగరాలకు మాత్రమే పరితమైన ఇటువంటి అత్యాధునిక టెక్నాలజీ ఇప్పుడు ప్రకాశం జిల్లావాసులకు అందుబాటులోకి తీసుకుని రావడానికి సహకరించిన కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ బొల్లినేని భాస్కరరావున కిమ్స్ ఇడి టి గిరినాయుడులకు కిమ్స్ సిఓఓ కె అంకిరెడ్డి, డాక్టర్ టి శ్రీహరిరెడ్డిలు ధన్యవాదాలు తెలిపారు.



## డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### – వైద్యాధికారి బంక రత్నం



**తాళ్లూరు, మే 16, ప్రభాతవార్త**

డెంగ్యూ నివారణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని తూర్పు గంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారి బంక రత్నం పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా చర్యలు చేపట్టడం ద్వారా ఈడిస్ ఈజిప్టి(ట్రైగర్ దోమ) అనే జాతి దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. డెంగీ వ్యాధిపై పోరాడదాం- ప్రాణాలు కాపాడదాం అనే ఈ సంవత్సరపు జాతీయ డెంగ్యూ దినోత్సవ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. హఠాత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, ఆకలి మందగించడం, వాంతులు, చర్మంపై దద్దుర్లు వంటివి డెంగీ లక్షణాలుగా గుర్తించవచ్చన్నారు. ఈ దోమలు పగటిపూట ఇంటి లోపల సంచరించి కుడతాయని పేర్కొన్నారు. వీటి నివారణకు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. వాడిన టైర్లు, పనికి రాని వస్తువులు, తాగేసిన కొబ్బరిబోండాల్లో నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. నీటి ట్యాంకులపై మూతలు ఉంచాలని, మురుగు నీరు ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వెదజల్లడం వంటి చర్యల ద్వారా వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని వివరించారు. దోమతెరలు వాడటం ద్వారా రక్షణ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, సిబ్బంది వెంకటేశ్వర్లు, సుశీల, మస్తానమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, రోగులు పాల్గొన్నారు.

## నేషనల్ డెంగీ డే సందర్భంగా ర్యాలీ




**జె.పంగులూరు , మే 16 , ప్రభాతవార్త**

మండలంలోని రామకూరు గ్రామంలో డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ చెన్నయ్యల ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ డెంగీ డే సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు తీసుకోల్సిన జాగ్రత్తలను డాక్టర్ చెన్నయ్య వివరించారు.

## సిఎంను కలిసిన సోనీ





**అద్దంకి , మే 16 , ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా హెలీప్యాడ్ వద్ద అద్దంకి పట్టణానికి చెందిన వైసీపి నాయకులు స్వర్ణ వంశీక్రిష్ణ (సోని) సిఎంకు బకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. అదే విధంగా అద్దంకి మున్సిపల్ 19 వ వార్డు కౌన్సిలర్ వేజండ్ల నాగరాజు కూడా సిఎంను కలిసి బొకే అందజేశారు.

## ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### – శాస్త్రవేత్త రాజేష్‌చౌదరి



**దర్శి,మే 16,ప్రభాతవార్త**

దర్శి నగర పంచాయతీలోని శివరాజ్‌నగర్ వ్యవసాయ పాలిటెక్నిక్ ఆవరణలో అంగరంగ వైభవంగా పాలిటెక్నిక్ సీనియర్ల వీడ్కోల సభ జరిగింది. ఈ సందర్భంగా స్థానిక పరిశోధనకేంద్రం శాస్త్రవేత్త ఎల్. రాజేష్ చౌదరి మాట్లాడారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంకు అనుబంధంగా ఉన్న వ్యవసాయ పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరానికి చెందిన విద్యార్థులు మొదటి ఏడాది విద్యార్థులు గుర్తులు అన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టంతో చదువుకొని అభివృద్ధి చెందాలన్నారు. మొదటి ఏడాది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలకడం అభినందనీయమని అన్నారు. అనంతరం వివిధ రకాల ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. తదుపరి విద్యార్థులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కేవీకే ఫోగ్రాం కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, ప్రియాంక కాశీ విశ్వనాథ్, సుశరత్, దేవారిష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించి మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

**దర్శి, మే 16, ప్రభాతవార్త**

ఓ యువతిని ప్రేమించి మోసం చేసిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముద్దాయి షేక్ బాజీ, బాధితురాలు యేసు రాణిలు ఎన్నెస్పీ కాలనీలో నివాసముంటున్నారు. వీరి నివాసాలు పక్క పక్కన ఉన్నాయి. నిందితుడు షేక్ బాజీ బాధితురాలిని పెళ్లి చేసుకుంటానని చెప్పి పలుమార్లు శారీరకంగా అనుభవించాడు. తరువాత పెళ్లి చేసుకోమని అడుగగా.. పెళ్లికి ఒప్పుకోలేదు. దీంతో బాధితురాలు దర్శి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. నిందితుడు బాజీ ఎన్నెస్పీ కాలనీలోని అతని ఇంటిలో ఉన్నాడన రాబడిన సమాచారం మేరకు ఎస్‌డీపీఓ వారి ఉత్తర్వుల మేరకు దర్శి ఎస్సై నిందితుడి ఇంటి వద్దకు వెళ్ళగా సదరు ముద్దాయి అతని ఇంటి వద్ద నిలబడి పోలీసు వాహనం చూసి ఆ పక్కనే ఉన్న చిల్లచెట్లలో నుంచి పారిపోయాడ. అంతట ముద్దాయి ఇంటి చుట్టు పక్కల ముద్దాయి సమాచారం గురించి విచారించగా, ఆ పక్కనే ఉన్న బాధితురాలు, వారి కుటుంబ సభ్యులు దర్శి ఎస్సైతో ముద్దాయిని అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తూ నిందితుడికి సహకరిస్తున్నారని, నిరాధారమైన ఆరోపణలు చేస్తూ గట్టిగట్టిగా కేకలు వేస్తూ ఉండగా, ఎస్సై వారికి ముద్దాయిని త్వరలోనే అరెస్టు చేస్తామని, నచ్చచెప్పినా వారు వినకుండా, బాధితురాలు వారి ఇంటిలోని శానిటైజర్ తాగింది. బాధితురాలు తండ్రి కటెంకమ్మ పెట్రోల్ అతనిపై పోసుకున్నాడు. అంతట ఎస్సై వారికి నచ్చచెప్పి వారి పోలీసు వాహనంలో దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళి చేర్పించారు. దర్శి డీఎస్పీ ఆదేశాల మేరకు రెండు టీమ్‌లుగా ఏర్పడి మంగళవారం సాయంత్రం 6.30గంటల సమయంలో నిందితుడిని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అరెస్టు చేశారు. కోర్టుకు హాజరు పరిచారు.

## ఎస్‌హెచ్‌జీ గ్రూపుల డేటాను యాప్‌లో నమోదు చేయాలి

### – ఏబీఎన్ హనుమంతరావు



**ముండ్లమూరు, మే 16, ప్రభాతవార్త**

డ్వాక్రా గ్రూపులలోని సభ్యురాలు డేటాను నమోదు చేయాలని దర్శి ఏరియా కోఆర్డినేటర్ వసుందర దేవి కోరారు. మండల కార్యాలయం నందు మంగళవారం వీఓఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకోస్ యాప్ నందు వీఓఏలు అందరికి ట్రైనింగ్ ఇవ్వాలని కోరారు. ఎటువంటి తప్పులు లేకుండా యాప్‌లలో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి, మేనేజర్ పవన్ కళ్యాణన, ఏపీఎం హనుమంతరావు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### సోషల్ మీడియా కన్వీనర్ చెక్కా రామకృష్ణ



**హనుమంతునిపాడు, మే 16, ప్రభాతవార్త**

టీటీడీ పాలక మండలి సభ్యులు, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌కి హెచ్‌ఎంపాడు మండల సోషల్ మీడియా కన్వీనర్ చెక్కా రామకృష్ణ జన్మదిన శుభాకంక్షలు తెలిపారు. కనిగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణని అభినందించారు.

## పెండింగ్ ఫైళ్ళను వెంటనే పూర్తి చేయాలి



**సీఎస్‌పురం, మే 16, ప్రభాతవార్త**

పెండింగ్‌లో ఉన్న ఫైళ్లన్ని వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్ సీహెచ్ నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవార వీఆర్వోలు, సర్వేయర్ల సమావేశం నిర్వహించారు. జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం కింద నిర్వహిస్తున్న భూ రీ సర్వే ఎంత వరకు వచ్చింది, ప్రస్తుతం ఏఏ గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తున్నారు తదితర అంశాలపై చర్చించారు. రీసర్వే త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. అలాగే ఇటీవల కాలంలో వచ్చిన ముటేషన్ ఫైళ్ళ గురించి వివరాలు సేకరించారు. వాటిలో గడువు తీరిన ముటేషన్‌లను వెంటనే క్లియర్ చేయలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లిఖార్జునరావు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## బయ్యవరంలో డ్రోన్ సర్వే



**కురిచేడు, మే 16, ప్రభాతవార్త**

ప్రస్తుతం కురిచేడు మండలంలో జరుగుతున్న డ్రోన్ ద్వారా సర్వే కార్యక్రమం మంగళవారం నాడు బయ్యవరంలో మొదలైంది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్, ఇతర నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ నాగేశ్వరరావు, ఆర్ఐ శేషగిరిరావు, బెల్లం సురేష్, ఏకాంబరం, పాలేపాటి నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫిషరీస్ బోర్డు అడ్వైజర్ సైదాకు కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం




**కురిచేడు, మే 16, ప్రభాతవార్త**

కురిచేడు మండల వైసీపీ నాయకులు షేక్ సైదా ఆంధ్రప్రదేశ్ ఫషరీస్ బోర్డుకు అడ్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఏపీ ముఖ్యమంత్రి మత్స్యకార భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఒంగోలులో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులకు భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. షేక్ సైదాను జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ దుశ్శాలువా కప్పి సన్మానించారు.

## బైక్‌ను ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం

### – ఒకరు మృతి, ఒకరికి తీవ్రగాయాలు



**కురిచేడు, మే 16, ప్రభాతవార్త**

గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇరువురికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని బోధనంపాడులో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. సంఘటన తెలుసుకున్న 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకునే సరికి క్షతగాత్రుల్లో ఒకరు మృతిచెందారు. మృతుడు ముండ్లమూరు మండలం పూరిమెట్ల వాసిగా సమాచారం. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఏపీ గురుకుల పాఠశాల ఎంట్రన్స్‌పై వెబ్‌సైట్ ద్వారా హాల్‌టిక్కెట్‌లు జారీ

**సంతనూతలపాడు, మే 16, ప్రభాతవార్త**

ఏపీ గురుకుల పాఠశాలలో 5,6,7,8 జూనియర్ డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి 2023 సంవత్సరానికి సంబంధించి ఈనెల 20వ తేదీ జరిగే ఎంట్రన్స్ పరీక్షకు సంబంధించి హాల్‌టిక్కెట్‌లను వెబ్‌సైట్ నుంచి పొందాలని సంతనూతలపాడు ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ వి.మెర్సి కోరారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష ఈనెల 20న ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు 5,6,7,8 తరగతులకు ఎంట్రన్స్ పరీక్ష, జూనియర్ డిగ్రీ కళాశాలకు సంబంధించి ప్రవేశం నిమిత్తం 20వ తేదీ మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5 గంటల వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ ఎంట్రన్స్ పరీక్షలు జరగనున్నట్లు జిల్లా కార్యదర్శి, ప్రిన్సిపాల్ మెర్సి తెలిపారు. ఏపీ గురుకుల విద్యాలయం సంస్థ రాష్ట్ర కార్యదర్శి ఆర్.నరసింహారావు ఆదేశాల మేరకు వీటిని రూపొందించినట్లు తెలిపారు. ఈ హాల్‌టిక్కెట్‌కు సంబంధించి హెచ్‌టీటీపీఎస్:ఏపీఆర్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లోఈనెల 15 నుంచి ఆయా అభ్యర్థులు ఐడీ, పుట్టిన తేదీ ద్వారా హాల్‌టిక్కెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. హాల్‌టిక్కెట్‌లు పోస్టుల ద్వారా పంపబడవని అన్నారు. అభ్యర్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపాల్, జిల్లా కార్యదర్శి మెర్సి కోరారు.

## వడదెబ్బకు ఒకరు మృతి



**సంతనూతలపాడు, మే 16, ప్రభాతవార్త**

సంతనూతలపాడు శాంతినగర్‌లో మంగళవారం వడదెబ్బ తగిలి వంకాయలపాటి ప్రసాదరావు(65) మృతిచెందారు. వేసవి ఉష్ణోగ్రత తీవ్రంగా ఉండటంతో సదరుప్రసాదరావు వడదెబ్బ తగిలి మంగళవారం ఉదయం కుప్పకూలి చనిపోయాడు. మృతిచెందిన ప్రసాదరావుకు ఒక కుమార్తె, ఒక కుమారుడు కలరు. తాము నిరుపేదలమని, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని మృతిచెందిన ప్రసాదరావు సతీమణి వి.జయమ్మ మంగళవారం సంతనూతలపాడు తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని అందజేశారు.

## బీజేపీ ఆధ్వర్యంలో వైసీపీ పాలనపై ప్రజాఛార్జిషీట్



**సంతనూతలపాడు, మే 16, ప్రభాతవార్త**

రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజు ఆదేశాల మేరకు బాపట్ల జిల్లాఅధ్యక్షులు ఎం. వెంకట రమణారావు సూచనల మేరకు సంతనూతలపాడు మండలంలో వైసీపీ పాలనపై మండల బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా ఛార్జిషీట్ కార్యక్రమంలో భాగంగా సంతనూతలపాడు తహశీల్దార్ శ్రీనివాసరావుకు నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జి ఏ.నాగేశ్వరరావు, మద్దిపాడు, సంతనూతలపాడు మండలాల బీజేపీ అధ్యక్షులు సీహెచ్ వెంకటరమణ, దుంపా కోటిరెడ్డిలు వినతిపత్ర అందజేశారు. సంతనూతలపాడు మండల బీజేపీ అధ్యక్షులు దుంపా కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రజాఛార్జి షీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంతనూతలపాడు సమీపంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలో అర్హులకు ఇళ్ల స్థలాలను కేటాయించలేదని, దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రజాఛార్జి షీట్ కార్యక్రమంలో వారు తహశీల్దార్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కళ్యాణ్‌రెడ్డి, కే.సుబ్బారావు, పి.మురళి, పి.చెంచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసి పుష్పగుచ్చం అందించిన

### జడ్పీచైర్మన్ వెంకాయమ్మ, ఎమ్మెల్యే సుధాకర్‌బాబులు



**సంతనూతలపాడు, మే 16, ప్రభాతవార్త**

బాపట్ల జిల్లా నిజాంపట్నంలో జరిగిన మత్స్యకార భరోసా కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన రాష్ట్రముఖ్యమంత్రిని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవంపై ర్యాలీ



**సంతనూతలపాడు, మే 16, ప్రభాతవార్త**

సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంఆధ్వర్యంలో మంగళవారం జాతీయ డెంగీ నివారణపై ర్యాలీ నిర్వహించారు. డెంగీ జ్వరం రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై సంతనూతలపాడు మెడికల్ అధికారి టి.హరణి తెలిపారు. తదుపరి సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ అధికారి హరిణి అధ్యక్షతన కన్వర్జెన్స్ సమీక్షా సమావేశాన్ని ప్రజాప్రతినిదులు, ఐసీడీఎస్ సిబ్బంది ఆరోగ్య శాఖ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ గురించి మండలంలో ఏఏ తేదీల్లో ఏఏ గ్రామానికి 104 వాహనం వస్తుందో ముందుగా తెలియపరిచే తదితర వైద్యసేవలపై సమావేశంలో చర్చించారు. సీజనల్ వ్యాధులు నివారణ, తగుజాగ్రత్తలపై సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ ఆర్.ప్రసాద్, బోడపాలెం సర్పంచ్ ఎన్.మల్లయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఐసీడీఎస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దోమకాటుతో డెంగీ వ్యాధి



**సంతనూతలపాడు, మే 16, ప్రభాతవార్త**

దోమకాటుతోడెంగీ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు, మెదడువాపు వంటి ప్రాణాంతకమైన వ్యాధులు సోకుతాయని వేములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుమన్‌కుమార్ కోరారు. మంగళవారం వేములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగీ నివారణ దినోత్సవంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన అద్యక్షత వహించి ప్రసంగించారు. మొదట డెంగీ నివారణపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే దోమలు గుడ్లు పెట్టి వ్యాప్తి చెందుతాయని అన్నారు. ప్రతి శుక్రవారం నీటి తొట్లు, డ్రమ్‌లను ఎండబెట్టుకోవాలని డాక్టర్ సుమన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ప్రతినిధులు అరుణకుమారి, షేక్ మస్తాన్, శ్రీనివాసులు, రవీంద్రబాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలపై సమీక్ష



**సంతనూతలపాడు, మే 16, ప్రభాతవార్త**

మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మెరుగైన వైద్యసేవలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా జిల్లా ఎయిడ్స్ లెప్రసీ అధికారి డాక్టర్ సురేష్‌కుమార్, మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు జగదీష్‌బాబుల పర్యవేక్షణలో పేద ప్రజలకు, గ్రామీణ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం రూపకల్పన చేయడంపై సమావేశంలో చర్చించారు. వైఎస్సార్ విలేజ్ హెల్త్ ఏర్పాటు చేసే అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి.అరుణకోటిరెడ్డి, సర్పంచ్ బెజవాడ రాము, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## ఇసుక ట్రాక్టర్ సీజ్



**ముండ్లమూరు, మే 16, ప్రభాతవార్త**

మండలంలోని చిలకలేరు వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. ప్రభుత్వఅనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేయటం చట్టరీత్యా నేరమన్నారు. ట్రాక్టర్ సీజ్ చేసి స్థానిక పోలీసు స్టేషన్‌లో పెట్టారు. చిలకలేరు, గుండ్లకమ్మనది పరివాహకప్రాంతాలనుంచి ఇసుకఅక్రమరవాణా చేయటంనేరమనిఎస్సై ఎల్.సంపత్ కుమార్ తెలిపారు.ఇసుక అక్రమంగా తరలిస్తుంటే తమకు సమాచారం అందజేయాలని ఎస్సై కోరారు.

## బాల్య వివాహాలు ఆపుదాం..

### బాలల భవిష్యత్తును కాపాడుదాం

**కనిగిరి, మే 16, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గంలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని ఎస్‌బీసీసీ కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్ సూచించారు. మంగళవారం ఐసీడీఎస్ కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఇలాంటి వివాహాలు చేసే వారుప్రతి ఒక్కరూ శిక్షార్హులని తెలియజేశారు. కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని చిన్నతనంలో వివాహాలు చేయడం వల్ల పిల్లలు చదువులు మధ్యలోనే ఆగిపోయే అవకాశం ఉందని, అంతే గాక అనేక రకాల మానసిక, శారీరక సమస్యలు తలెత్తుతాయని, పోషకాహార లేమి ఏర్పడి రక్తహీనత సమస్య తలెత్తుతుందని అన్నారు. చిన్నతనంలో గర్భం ధరించడం వల్ల గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం ఏ వ్యక్తి అయినా బాల్య వివాహం ను ప్రోత్సహించినా రెండేళ్ల వరకు జైలు శిక్ష లక్ష రూపాయలు వరకు జరిమాన విదించడం జరుగుతుందన్నారు. సీడీపీఓ సరోజిని మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలించేందుకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అన్ని ప్రభుత్వ శాఖలు, ఎన్‌జీవోల సమన్వయంతో విశేష కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్, జిల్లా ఎస్‌బీసీసీ సెల్ సభ్యులు గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ డైరక్టర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

# ఘనంగా డెంగ్యూ దినోత్సవం

**యద్దనపూడి, బల్లికురవ, మే 16, ప్రభాతవార్త**



జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మంగళవారం యద్దనపూడి, గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామ సచివాలయాల్లో ఏ.ఎన్.ఎం లు, ఆశావర్కర్లు ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. వారంలో ఒక రోజు నీటి నిల్వలు లేకుండా చూడాలని ప్రజలకు వివరించారు. నీటిని పూర్తిగా పారబోసి ఎండబెట్టిన తరువాత నీటిని నింపుకునేలాగా చర్యలు తీసుకుంటే డెంగ్యూకి సంబంధించిన లార్వా అభివృద్ధి కాకుండా ఉంటుందన్నారు. ఇంటి అవరణలో వాడిన కొబ్బరి బొండాలు, వాడకుండా ఉన్న టైర్లు, ఇంటిలోని కూలర్‌లోని నీటి నిల్వలేకుండా చేయడం ద్వారా డెంగ్యూ వ్యాధిని నిరోధించవచ్చని వైద్యాధికారి డాక్టర్ రమిజ అహ్మద్ తెలిపారు.ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లరావు, సిబ్ యూనిట్ అధికారి శేషగిరిరావు, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్వర్లు, మరియు గ్రామాల్లో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు, ఆశావర్కర్లు, కార్యకర్తలు ఎం.ఎల్.హెచ్ పిలు పాల్గొన్నారు.

# గ్రంధాలయ తరగతులలో మ్యాథ్స్ క్విజ్

**అద్దంకి , మే 16 , ప్రభాతవార్త**





అద్దంకి శాఖ గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో మంగళవారం ఇంగ్లీషు టెల్లింగ్ క్లాసులతోపాటు మ్యాథ్స్ క్విజ్‌ను నిర్వహించారు. సాయి పబ్లిక్ ప్రిన్సిపాల్ రాజు ఆధ్వర్యంలో ఈ క్లాసులు నిర్వహించగా 30మంది విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా మ్యాథ్స్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు. వీరికి బహుమతులను కూడ అందజేసారు. ముండ్లమూరుకు చెందిన డ్రాయింగ్ మాస్టర్ రాఘవరావు విద్యార్థులకు డ్రాయింగ్‌పై శిక్షణ ఇచ్చి వారికి స్వీట్స్‌ను పంచిపెట్టారు. ఈ కార్యక్రమం గ్రంధపాలకుడు సుగుణరావు ఆధ్వర్యంలో 9వ రోజున జరిగాయి.

# విశాఖలో జరిగే మహాసభలను జయప్రదం చేయండి

**అద్దంకి , మే 16 ,ప్రభాతవార్త**




విశాఖపట్నంలో ఈ నెల 22,23 తేదిలలో ఎల్‌ఐసి ఏజెన్సీ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా మహాసభలు జరగనున్నాయని వీటిని జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులురాగిపిండి రామ కోటిరెడ్డి కోరారు. మంగళవారం అద్దంకిలోని జీవితబీమా కార్యాలయం వద్ద ఎ.ఐ, ఐసియు, సి.ఐ.టి.యు. నాయకులు ఈ మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఐసి విశిష్ట బ్రాంచ్ అధ్యక్షులు వినిక్, ఎనికె కాలేశాహ, బోడపాటి హనుమంతరావు, కెవి పిచ్చియ్య, ఎల్‌ఐసి ఏజెంట్లు, సి.ఐ.టి.యు. నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌డబ్ల్యూఎఫ్ అద్దంకి డిపో జనరల్ బాడీ సమావేశం

## - నూతన కమిటీ ఎన్నిక

## - మొదటి సమావేశంలో డిపోలోని సమస్యలపై చర్చ

## - పలు సమస్యలను పరిష్కరించాలని సమావేశంలో తీర్మానం

**అద్దంకి , మే 16 , ప్రభాతవార్త**



అద్దంకి ఆర్‌టిసి డిపో పరిధిలోని ఎన్‌డబ్ల్యూఎఫ్ జనరల్‌బాడీ సమావేశం మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగింది. ఈ సమావేశంలో అద్దంకి డిపో ఎన్‌డబ్ల్యూఎఫ్ నూతన కమిటీని ఎన్ను కొన్నారు. అధ్యక్షులుగా డి. గంగాధర్‌రావు, కార్యదర్శి డివిఐ సుబ్బారావు, ట్రెజరర్ ఎస్.కె. షంషావలి, సహాయ కార్యదర్శిగా జి. అనూషా, కామేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా పి. అంజలి, ఐవి భణీంద్ర, ప్రచార కార్యదర్శిగా వి. శ్రీనివాసరావులను ఎన్నుకొన్నారు. కొత్త కార్య వర్గ ఎన్నిక అనంతరం కమిటీ సమావేశాన్ని నిర్వహించి డిపో పరిధిలోవున్న సమస్యలను చర్చించారు. వీటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. సమావేశంలో గుర్తించి సమస్యలలో అద్దంకి డిఎం ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ పోస్టు భర్తీచేయాలని, డిపో నందు నూతనంగా చార్జులు వేయాలని సమస్యలను పరిష్కరించాలని కర్తవ్యంగం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో రాష్ట్రజనరల్ సెకటరీ ఎం. అయ్యపరెడ్డి,ప్రకాశంజిల్లాకార్యదర్శి పి. శ్రీనివాసరావు, బాపట్ల జిల్లాకార్యదర్శి పి. తిరుపతిరెడ్డి,ఎన్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.



# అద్దంకి ఆర్‌టిసిలో గోతులు చదును





**అద్దంకి , మే 16 , ప్రభాతవార్త**

అద్దంకి ఆర్‌టిసి బస్టాండ్ ఇన్‌గేటు, అవుట్ గేటులు గోతుల మయంగా మారి, వినుకు పడితే మురికి కూపాన్ని తలపిస్తున్నాయి అని శనివారం ప్రభాత వార్త ఇటీవల ప్రచురించింది. దీనిపై స్పందించిన స్థానిక ఆర్‌టిసి రామమోహనరావు మంగళవారం సాయంత్రం బస్టాండ్ ఇన్‌గేటు, అవుట్ గేటు ప్రారంభంలో వున్న గోతులను ట్రాక్టర్‌తో చదును చేయించారు. గ్యారేజి వైపు వున్న ప్రారంభంలో పూర్తిగా గోతుల మయంగా వుంది. అయితే దానిని పూర్తిగా చదును చేసారు. దీనిపై వార్త కథనాన్ని ప్రచురించడం అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయించడంపై ప్రయాణికులు, అద్దంకి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యుత్ ప్రమాదంలో మొక్కజొన్న చేను దగ్ధం

**జె.పంగులూరు , మే 16 , ప్రభాతవార్త**



మండలంలోని జనకవరం గ్రామంలో తలపనేని ఆదిశేషయ్య, బొరుగడ్డ అక్కయ్య మొక్క జొన్న చేలో విద్యుత్ ప్రమాదం జరిగి పంట దగ్ధమైంది. ఈ చేలో విద్యుత్ లైన్లు క్రిందగా వుండటంతో గాలికి తీగలు కలిసి ఈ ప్రమాదం జరిగినట్లు రైతులు వెల్లడించారు. ఈ ప్రమాదం జరిగిన చేలను ఎ.ఇ. సుబ్బారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సంఘటనలో లక్ష రూపాయాల వరకు రైతులకు నష్టం వాటిల్లినట్లు ఎ.ఇ. వెల్లడించారు.

# సి.ఎం.కు స్వాగతం పలికిన చైతన్య, గరటయ్యలు



**అద్దంకి , మే 16 , ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం బాపట్ల జిల్లాలోని నిజంపట్నం పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అదే విధంగా అద్దంకి మాజీ శాసనసభ్యులు సీనియర్ నాయకులు డాక్టర్ బాచిన చెంచు గరటయ్యలు కూడ సిఎంకు స్వాగతం పలికిన వారిలో వున్నారు.



# దైవాలరావూరులో రెండవ రోజున గడప గడపకు మన ప్రభుత్వం





**కొరిశపాడు , మే 16 , ప్రభాతవార్త**

మండలంలోని దైవాలరావూరి గ్రామంలో మంగళవారం రెండవ రోజున సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవరత్న పథకాలలో భాగంగా ప్రజలకు జరిగిన ఆర్ధిక పరమైన ప్రయోజనాలను గడప గడపలో చైతన్య వివరిస్తూ కరపత్రాలను అందజేసారు. ఈయన వెంట ఎంపిపి సాధినేని ప్రసన్న కుమారి, జంపు హరిబాబు, మండల కన్వీనర్ సాధినేని మస్తాన్ రావు, మాజీ జడ్‌పిటిసి ముత్తవరపు రమణయ్య, గుండపనేని ఆనంద్, పూర్ణ, హౌసింగ్ ఎఇ నటరాజ్, ఎస్.ఐ. పేరం శివనాగి రెడ్డి, తదితరులు వున్నారు.





# నిలిచిన సాగర్ నీటి సరఫరా

## - తాగునీటికి ఇబ్బంది పడుతున్న ప్రజలు

**కొనకనమిట్ల, మే 16, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొనకనమిట్లలో నెలల తరబడి నుంచి సాగర్ నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఫ్లోరిన్ అధిక శాతం ఉన్న బోర్ నీటినే తాగాల్సిన పరిస్థితితో, వివిధ రకాల వ్యాదులతో బాధపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. స్టేషన్‌పల్లిలో కొన్ని నెలల నుంచి సాగర్ నీటి సరఫరా నిలిచిపోయింది. ఫ్లోరిన్ నీటినే తాగుతున్నామని, డబ్బులు వెచ్చించి శుద్దజలాన్ని కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి తప్పడం లేదని అంటున్నారు. స్టేషన్‌పల్లి వాసులు నీటి సమస్య తీర్చాలని, ఇటీవల నిరసన చేపట్టారు. అధికారుల నుంచి స్పందన కరువైందని విమర్శిస్తున్నారు. ఎస్సీ కాలనీల్లోని పలు ప్రాంతాల్లో సాగర్ నీటి సరఫరా సక్రమంగా జరగలేదు. అలవాటు లేని బోరు నీటిని డబ్బులు వెచ్చించి శుద్ద జలాన్ని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సాగర్ నీటి సరఫరాను సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్ధిస్తున్నారు.

# నాగార్పమ్మ ఆలయానికి 30 కుర్చీలు బహుకరణ

**అద్దంకి , మే 16 , ప్రభాతవార్త**



రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి దత్తత గ్రామమైన కొటికలపూడిలో వేంచేసియున్న శ్రీనాగర్పమ్మ దేవత ఆలయానికి క్లబ్ సెక్రటరీ చిన్ని మురళీ కృష్ణ 15, ఆంజనేయట్రెడర్స్ అదినేత ఊటుకూరి రామకోటేశ్వరరావు 15 చొప్పున 30 కుర్చీలను మంగళవారం బహుకరించారు. ఈ కార్యక్రమం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష,కార్యదర్శి, ట్రెజరర్ సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీ కృష్ణ, తమ్మన శ్రీనివాసరావు, జ్యోతి చంద్రమౌళి, ఉబ్బా దేవపాలన, మలాది శ్రీనివాసరావు, షేక్ మహ్మద్ రఫీ, పి. ఆంజనేయులు, నర్రా శ్రీలక్ష్మి, జాగర్లమూడి శివకుమారి, కొల్లా భువనేశ్వరి, వాసవీ క్లబ్ గవర్నర్ ఊటుకూరి ఉమా అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుర్చీలను బహుకరించిన దాతలను ఘనంగా సత్కరించారు.



# ఇంటింటి కుళాయి పైపు లైన్‌కు భూమి పూజ చేసిన చైతన్య





**కొరిశపాడు , మే 16 , ప్రభాతవార్త**

మండలంలోని దైవాలరావూరు గ్రామంలోని ఎస్‌సి కాలనీకి మంచినీటి కుళాయి పథకం మంజూరు అయ్యింది. ఈ పథకం కింద పైపు లైను నిర్మాణం కొరకు మంగళవారం రాత్రి అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ స్వచ్ఛమైన త్రాగునీరు నేరుగా అందించేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు ఆయన సూచించారు. సంక్షేమంతోపాటు కనీస అవసరాలను తీర్చేందుకు జగనన్న ప్రభుత్వం ఎంత ఖర్చు అయిన వెనుకాడకుండా పేద, బడుగు, బలహీన ఎస్.సి. సమాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చైతన్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన చైతన్యను ముందుగా కాలనీ వాసులు సాదరస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సాధినేని ప్రసన్న కుమారి, జంపు హరిబాబు, మండల కన్వీనర్ సాధినేని మస్తాన్ రావు, మాజీ జడ్‌పిటిసి ముత్తవరపు రమణయ్య, గుండపనేని ఆనంద్, పూర్ణ, హౌసింగ్ ఎఇ నటరాజ్, ఎస్.ఐ. పేరం శివనాగి రెడ్డి, తదితరులు వున్నారు.

# పీపీఎల్ ఎరువులపై రైతులకు అవగాహన

**తాళ్లూరు, మే 16, ప్రభాతవార్త**



మండలంలోని కొత్తపాలెం, మాధవరం రైతు భరోసా కేంద్రాల్లో ప్రముఖ ఫెర్టిలైజర్ కంపెనీ పీపీఎల్ సిబ్బంది రైతులతో సమావేశం నిర్వహించి రైతులకు ఎరువులపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వేసవి కాలంలో పండించే పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పీపీఎల్ కంపెనీ ద్వారా లభించే ఉత్పత్తుల గురించి వివరించారు. రైతులకు సలహాలు, సూచనల కోసం జైకిసాన్ యాప్‌ని ఏ విధంగా ఇన్‌స్టాల్ చేసుకుని ఉపయోగించే విధానాన్ని అవగాహన కల్పించారు. మట్టి నమూనా పరీక్ష ఆవశ్యకతను వివరించారు. ఈ సమావేశం రైతులకు ఉపయోగకర సలహాలు, సూచనలు చేసిన కంపెనీ సిబ్బందిని రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఆఫీసర్ పి.ప్రభాకర్, జేఏ లక్ష్మీదేవి,విలేజ్ అగ్రికల్చలర్ అసిస్టెంట్ సుధీర్‌కుమార్, జేకేఎస్ ప్రసాద్, డీబీటీ ఎస్.వెంకటరావు, వైకాపా నాయకులు నుసుం చిన్న ఆంజనేయరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# డెంగ్యూ ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

## - చిన్నగంజాం, సంతరావూరు ఆరోగ్య కేంద్రాల పరిధిలో డెంగ్యూ అవగాహన ర్యాలీ

**చిన్నగంజాం, మే 16, ప్రభాతవార్త**



డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విజయభాస్కర్ సూచించారు. మండలంలోని చిన్నగంజాం గ్రామంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం వ్యాధి నివారణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ ఏడీస్ దోమ కాటుతో డెంగ్యూ వస్తుందని తెలిపారు. దోమలు వృద్ధిచెందకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి శ్రీ చరణన, హెల్త్ ఎడ్యుకేటర్ హరిప్రసాద్, మురళీ, ఏఎన్‌ఎంలు, ఆసుపత్రి సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

### సంతరావూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో :




జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని సంతరావూరు గ్రామం నందు సోమవారం సంతరావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలోఅవగాహన ర్యాలీని నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యురాలు కే.కీర్తి సారోజ, వైద్యుడు బి.నాగేంద్ర డెంగ్యూ వ్యాధి నివారణకుతీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం వైరస్ ద్వారా సంభవించే ప్రమాదకరమైన జబ్బుని, అయితే ఈ వ్యాధి నియంత్రణ మన చేతుల్లో ఉందనితెలిపారు. కాబట్టి గ్రామ ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ దోమ కాటు నుండి బయటపడి తద్వారా డెంగ్యూ జ్వరం రాకుండా చూసుకోవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కీర్తి సరోజ, డాక్టర్ బి.నాగేంద్ర, వర్ధనం, సిబ్బంది సుధ, ఫార్మసిస్ట్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# సర్కారు బడి విద్యార్థులతో నిరంతరం మమేకం

## - సెలవుల్లో విద్యార్థి ఇంటికి వెళ్లి బోధిస్తున్న వైనం

**చిన్నగంజాం,మే 16, ప్రభాతవార్త**



ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులలో పఠనాశక్తిని సృజనాత్మకతను పెంచాలనే సంకల్పంతో ముందుకెళ్తూ సర్కారు బడిని బలోపేతం చేయడానికి విద్యార్థుల ఇంటింటికి తిరిగి పాఠాలు బోధిస్తున్న మున్నవారిపాలెం ఉపాధ్యాయులు సిద్దం నాగమల్లేశ్వరరావు తీరు పలువురినిఆలోచింపచేస్తుంది. ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లల్లో పఠణా శక్తిని సృజనాత్మకతను పెంపొందించే ఉద్దేశంతో చేపట్టిన చదవడం మా కిష్టం, సెలవుల్లో సరదాగా సమ్మర్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు గ్రామంలో ఇంటింటికి తిరిగి పిల్లలకు బోధిస్తున్నాడు. పిల్లల్లో సృజనాత్మకత పెంచేలా గ్రంధాలయ పుస్తకాలను అందించి వారికి నిరంతరం అందుబాటులో ఉంటున్నాడు. అలాగే పిల్లలకు వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి వాటి ద్వారా పిల్లలకు ఇచ్చిన సామార్ధ్యాలను ఎంత వరకు సాధించారో తెలుసుకుంటూ పిల్లలు నోట్ పుస్తకాలలో రాసిన వాటిని సరిచేస్తూ తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వేసవి సెలవుల్లో కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంటున్న ఉపాధ్యాయుడు సిద్దం నాగమల్లేశ్వరరావును గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు అభినందిస్తున్నారు.

# ఈద్గా అభివృద్ధికి రెండు లక్షలు ఆర్థిక సాయం అందజేసి

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**సీఎస్‌పురం, మే 16, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలో ఈద్గా అభివృద్ధికి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం శీలం వారిపల్లిలోని కదిరి క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కనిగిరి పట్టణానికి చెందిన ముస్లిం పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు షేక్ ఫయాజ్, షేక్ అహ్మద్, కోవిలంపాడు సర్పంచ్ షేక్ బుజ్జి, కదిరి రమణయ్య, షేక్ సిలార్, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 20న వెలుగొండరాయునిపల్లిలో మార్కాపురం, కనిగిరి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**కొనకనమిట్ల, మే 16, ప్రభాతవార్త**

మండలంలోని వెలుగొండరాయునిపల్లిలో యువత ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుంచి మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు ఆర్గనైజర్లు చిరుగూరి పేరయ్య, రోశయ్యలు తెలిపారు. మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ.20,116లు, రూ.15,116లు, రూ.10,116లు ఉంటాయని అన్నారు. పోటీల్లో పాల్గొనే జట్లు రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు. ప్రతి మ్యాచ్‌కు మ్యాన్‌ఆఫ్ ద మ్యాచ్ ఉంటుందనితెలిపారు. పూర్తివివరాలకు 8886094493,9390033292 లను సంప్రదించాలన్నారు.

# డిజిటల్ లైబ్రరీలుగా జిల్లా గ్రంధాలయాలు





**ఒంగోలు కల్చరల్, మే 16, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ జిల్లా కేంద్ర గ్రంధాలయం ఒంగోలు సంచాలకులు పౌర గ్రంధాలయ శాఖ మంగళగిరి వారి ఉత్తర్వులు మేరకు ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాచగొర్ల వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్, కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం తొమ్మిదవ రోజు జిల్లా కేంద్ర గ్రంధాలయం ఒంగోలులో సుమారు 90మంది పిల్లలు పాల్గొన్నారు. ఉపగ్రందపాలకురాలు, గ్రంధాలయ సిబ్బంది పిల్లలతో పుస్తక పఠనం చేయించడం బొమ్మల వెంకటేశ్వర్లు వారిచే స్టోరీటెల్లింగ్ విద్యార్థినీ, విద్యార్థులచే కథలు చదివించడం కథలు చెప్పించడం ఎంవీ సుబ్బారావు వారిచే పిల్లలకు పాటలు పాడటం నేర్పించడం వి.వెంకయ్య వారిచే స్పోకెన్ ఇంగ్లీషన నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ పదవి చేపట్టిన వెంటనే దానిని సమూలమైన మార్పులతో డిజిటల్ లైబ్రరీలుగా తీర్చిదిద్దడంలో తనదైనమార్కును ప్రదర్శించిన మందపాటి శేషగిరిరావు జన్మదినం సందర్భంగా వారి పీఆర్వో డేవిడ్, కార్యదర్శి పిల్లల సమక్షంలో వారి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు పుస్తకాలపై ఇష్టాన్ని పెంచుకోవాలని, చిన్నతనం నుండే పుస్తకాలను చదవడం వలన అలవాటు చేసుకొని మెదడుకు పదును పెట్టాలని ఆ క్రమంలో గ్రంధాలయాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంధపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం స్థల పరిశీలన

## - కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్

**కనిగిరి, మే 16, ప్రభాతవార్త**

దీర్ఘకాలికంగా ఉన్న విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఒకటో వార్డులోని ప్రజల విద్యుత్ సమస్యతో చాలా కాలం నుంచి బాధపడుతూ ఉన్నామని వార్డు ప్రజలు ఫిర్యాదు చేయగా వెంటనే కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దులన గఫూర్ స్పందించి విద్యుత్ అధికారులను పిలిపించి వార్డులో విద్యుత్ సమస్య తీవ్రంగాఉందని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కనుక నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరగా సానుకూలంగా స్పందించిన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేయుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ పవన్‌కుమార్, వైసీపీ నాయకులు రామనబోయిన శ్రీనివాస్ యాదవ్, జానీ, షఫీ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానం మెరుగుకు పుస్తకపఠనం అలవర్చుకోవాలి

**టంగుటూరు, మే 16, ప్రభాతవార్త**



పుస్తకాలు చదవడం వలన విజ్ఞానం మెరుగు పడుతుందని గ్రంధ పాలకుడు గుమ్మడి వర్ధన్‌రాజు అన్నారు. మంగళవారం టంగుటూరులోని గ్రంధాలయంలో వేసవి శిజ్ఞాన శిబిరం గ్రంధపాలకుడు గుమ్మడి వర్ధన్‌రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిబిరానికి 26మంది విద్యార్థుల హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంధపాలకుడు వర్ధన్‌రాజు మాట్లాడుతూ చిన్నతనం నుంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచేత పుస్తకాలు చదివించారు. కథలు చెప్పారు. స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్ నుంచి నిమ్మల వెంకయ్య, ఎం.లిట్ వారిచే కోచింగ్ క్లాస్ చెప్పించారు. తరువాత వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కాని సర్వసభ్య సమావేశాలు ఎందుకు..?

**కంభం, మే 16, ప్రభాతవార్త**



కంభం మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కంభం ఎంపీటీసీ-2 ఎస్ఎండీ రఫీ, కోఆప్షన్ మెంబరు సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా ఈ సర్వసభ్య సమావేశాలు జరుగుతున్నాయి. కానీ సమస్యలు పరిష్కారం కావు కానీ టీలు, తాగి బిస్కెట్లు తినడం పోవడం అంతే సమస్యలు పరిష్కరించబడవు. ఎంపీటీసీ-2, కంభం అర్బన్ కాలనీ పరిధిలో ఓల్టేజి విద్యుత్ సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరిగాయని, అధికారులు ఎన్నో మార్లు వినతిపత్రాలు ఇచ్చామని, సర్వసభ్య సమావేశంలో ఏకరువు పెట్టామని, అదిగో ఇదిగో అని కాలయాపన చేస్తున్నారే తప్ప సమస్య పరిష్కారం చేయడం లేదు. ఇప్పటికైనా స్పందించి ఓల్టేజి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ నేల మీద కూర్చొని డిమాండ్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. వెంటనే స్పందించిన కంభం ఎంపీపీ తులసమ్మ, ఎంపీడీఓ నరసయ్య, విద్యుత్ అధికారులు సాధ్యమైనంత సమయంలో లేఓల్టేజి విద్యుత్ సమస్యను తీరుస్తామని హామీ ఇవ్వడంతో సమావేశంలో పాల్గొన్నారు. అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గురుకుల అభ్యర్థులు హాల్ టికెట్ తీసుకోవాలి

**నాగులుప్పలపాడు, మే 16, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు ఆంధ్రప్రదేశ్ గురుకుల సంస్థ ఆధ్వర్యంలోని చదవగోరు విద్యార్థులు 5,6,7,8 తరగతులు విద్యార్థులు ఈనెల 20వ తేదీ పరీక్ష నిర్వహించనున్నట్లు అమ్మనబ్రోలు ప్రిన్సిపాల్ శైలజ ప్రియదర్శిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరు కానున్న విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని అన్నారు. 2023-2024 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు గురుకుల పాఠశాలలో జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలకు ప్రవేశాలకు గాను మే 205, 6,7,8 తరగతి విద్యార్థులకు 10 గంటల నుంచి 12 గంటల వరకు జూనియర్ కళాశాల డిగ్రీ విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు అమ్మనబ్రోలు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ ప్రియదర్శిని తెలిపారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ హాల్ టిక్కెట్‌లను వెబ్ సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

## ఐఓటి అప్లికేషన్స్‌పై వర్క్‌షాప్

**ఒంగోలు టౌన్, మే 16, ప్రభాతవార్త**

పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఆరు రోజుల పాటు ఐఓటి అప్లికేషన్స్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐఇ హైదరాబాద్ ప్రతినిధి మదన్‌మోహన్ గౌడ్ తన ప్రసంగంలో ఐఓటి అప్లికేషన్స్ ఇన్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ జివికె మూర్తి, హెచ్ఓడి నాగరాజు, అధ్యాపకులు పర్యవేక్షించారు.

## వైభవంగా శ్రీవీరాంజనేయస్వామి గ్రామోత్సవం

**కనిగిరి, మే 16, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని రామాలయం వీధిలో గల వీరాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారి జన్మదిన ఉత్సవాల్లో భాగంగా శ్రీ వీరాంజనేయస్వామి వారిని ప్రత్యేక పూల పల్లకిపై ఎంతో సుందరంగా అలంకరించి గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామోత్సవ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ ఇస్కాన్ కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారెడ్డి ధర్మపత్ని సునీత, గుత్తి శ్రీధర్ ధర్మపత్ని సుజాత స్వామివారి ఊరేగింపు, జన్మదినోత్సవాలకు భారీ విరాళం సమర్పించారు. ఈ కార్యక్రమంలో 58 మంది మహిళలతో దీపాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపు కార్యక్రమంలో భక్తులందరికి ప్రసాద వినియోగం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు జి.రామస్వామి వారిని ఎంతో సుందరంగా అలంకరించారు.



ఆలయ గౌరవఅధ్యక్షులు వాసవి సత్ర సముదాయాలు ఛైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు గ్రామోత్వస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గోనుగుంట్ల పవన్‌కుమార్, సెక్రటరీ శ్రీరామ్ హజ్రత్ కృష్ణ, కోశాధికారి ఓలేటి సుబ్బారావు, గౌరవ సలహాదారులు పైడిమరి శ్రీరా ములు, పేర్ల ప్రదీప్, పైడిమర్రి ప్రసన్న, ఉప్పాల సుబ్బారావు, కారంశెట్టి సత్యనారాయణ, బచ్చుశేఖర్, పైడిమర్రి మురళీకృష్ణ, రాచపూడి వెంకటేశ్వర్లు, మునగా ప్రసాద్, దర్శి బుజ్జిబాబు, జిల్లా సురేష్, గురు స్వామి,సీహెచ్ మాల్యాద్రి, ఒగ్గు రాము, ఓలేటి మురళి, కటకం సత్యనా రాయణ, అద్దంకి బాలరంగా, పైడిమర్రి అఖిల్, కమిటీసభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహణ

**చీరాల టౌన్, మే 16, ప్రభాతవార్త**



విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహించిన చీరాల గ్రంధాలయ శాఖ ఈ సందర్భంగా గ్రంధపాలకురాలు డి.ధనమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా హాజరైన 16 మంది విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించి వారికి కథలు నేర్పటం జరిగిందని విద్యార్థులు కథలలోని భావాలను అర్థాలను కథ యొక్క నీతిని వివరించడం జరిగిందని, అదే విధంగా వారు చదివిన కథలను ఇతర విద్యార్థులకు చెప్పించడం జరిగింది. స్పోకెన్ ఇంగ్లీష్, కామర్స్ చేసే అంతాక్షరి, వైకుంటపాలి ఇలా అనేక మొదలైన ఆటలు విద్యార్థులతో ఆడించడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**చీరాల టౌన్, మే 16, ప్రభాతవార్త**



అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఎదురు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా వాడగాల్పులతో కూడిన ఎండ తీవ్రంగా ఉండుట వలన ప్రయాణికుల దాహం తీర్చేందుకు సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించామని, ఇదే విధంగా ప్రయాణికులు రద్దీగా ఉన్న ప్రదేశాల్లో దాతలు మజ్జిగ మంచినీళ్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ తలకాయల సుధీర్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం చీరాల కేవలం సేవా సంఘం మాత్రమే మా ఆధ్వర్యంలో పేద, ధనిక, కుల, మత బేధం లేకుండా మా వంతుగా నలుగురికి ఏదొక విధంగా సహాయం చేయుటమే మా ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో వాసిమళ్ళ రత్నకుమార్, బొల్లాపల్లి వెంకటరావు, దేవరంపాటి ఆనంద్, కోలా శివ, బొల్లాపల్లి అనిల్, జక్కుల రమేష్, జంగా ప్రేమ్‌కుమార్, గొర్రెముచ్చు సురేష్, పులిపాటి భూషణం, కానేటి దేవదాస్, శ్యామ్‌రాజు, మంచాల సుధాకర్, కట్ట రంజిత్, బొల్లాపల్లి రాము, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**చీరాల టౌన్, మే 16, ప్రభాతవార్త**



ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొట్టమొదటి సారి బాపట్ల జిల్లా ఆవిర్భవించిన తర్వాత జిల్లా స్థాయి నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకత్వంలో సభలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, అదేవిధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం అయినప్పటికి కొన్ని సమస్యలు అలానే ఉండిపోయాయని, పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేయాలని కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని, గ్యారేజీలో, బస్ డిపోలో ఎన్నో సమస్యలు కార్మికులు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లినప్పటికి పరిష్కరించడం లేదని ఇప్పటికైనా కార్మిక సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ టీటీడీ ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్షులు పి.రమణారెడ్డి, రాష్ట్ర సాధారణ కార్యదర్శి వై.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి తులసి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు ఏ.రామ్‌మోహన్‌రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.విజయ లక్ష్మీ, చీరాల డిపో అధ్యక్షులు ఎంఆర్ బాబు, గ్యారేజీ ప్రెసిడెంట్ శ్యాంబాబు, కార్యదర్శి మల్లిఖార్జున, యూనియన్ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో జరిగిన ఏపీఈఏపీసెట్-2023

## పరీక్షలకు 416 మంది హాజరు


**వేటపాలెం, మే 16, ప్రభాతవార్త**



సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో మంగళవారం నిర్వహించిన ఏపీఈఏపీ సెట్-2023 పరీక్షలకు 416 మంది హాజరయ్యారని కళాశాల సక్రటరీ వనమా రామ కృష్ణారావు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంజనీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసీ కోర్సులలో అడ్మిషన్ల కోసం జేఎన్‌టీయు అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న ఏపీఈఏపీసెట్-2023 పరీక్షలను తమ కళాశాలలోని టీసీఎస్ ఐయాన్ సెంటర్ నందు నిర్వహిస్తున్నామన్నారు. మే 15 నుంచి 19వ తేదీ వరకు ఎంపీసీ విద్యార్థులకు మే 22 నుంచి 23వ తేదీ వరకు బైపీసీ విద్యార్థులకు రోజుకు 2 షిఫ్టులలో ఆన్‌లైన్ పద్ధతిలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యా శాఖ వారి నిబంధనలననురిసంచి విద్యార్థులను ఉదయం 7.30 నుండి 9గంటల వరకు మధ్యాహ్నం 1.30గంటల నుంచి 3గంటల వరకు పరీక్షా కేంద్రంలోక అనుమతించడం జరుగుతుందని తెలియజేశారు. విద్యార్థులు నిర్ణీత సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. హాల్ టిక్కెట్‌తో పాటు ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు పరీక్షా కేంద్రాల వద్ద తమ కుల ధృవీకరణ పత్రాలను సమర్పించాలన్నారు. ఉదయం 215 మందికి గాను 208 మంది, మధ్యాహ్నం 215 మందికి గాను 208 మంది మొత్తం 430 మంది అభ్యర్థులకు గాను 416 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద పందిళ్ళపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వారు విద్యార్థులకు అవసరమైన ప్రాథమిక చికిత్స సౌకర్యం కల్పించారు. ఈ పరీక్షలకు డాక్టర్ కే.శ్రీనివాసరావు పరిశీలకులుగా, డాక్టర్ ఎస్‌విడి అనిల్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్‌గా వ్యవహారిస్తున్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**ఒంగోలు టౌన్, మే 16, ప్రభాతవార్త**



1998,2008 (ఎంటిఎస్), డిఎస్‌సి 2018 ద్వారా నియమించబడిన ఎస్‌జిటిలకు ఐదు రోజులు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) మైనంపాడు నందు జిల్లా విద్యాశాఖ అధికారి పి రమేష్ ప్రారంభించారు. రెండవ రోజున ఎస్‌సిఇఆర్‌టి పరిశీలకులు ఎ ప్రభాకర్ వివిధ అంశాలపై ప్రసంగించి ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని అంకితభావంతో నిర్వర్తించి విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలన్నారు. కార్యక్రమాన్ని డైట్ ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ పర్యవేక్షించారు.

## వేసవి నుంచి ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలి

**ఒంగోలు కార్పొరేషన్, మే 16, ప్రభాతవార్త**



గడిచిన వారం రోజులుగా వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రమైనాయి. ప్రభుత్వం తగు రక్షణ చర్యలు తీసుకోకుండా కేవలం విపత్తుల శాఖ పేరిట ప్రజలకు మెసేజ్‌లు పంపుతున్నారని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. సూర్యశ్రీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక ఫ్లైఓవర్ బ్రిడ్జి నందు ఏర్పాటు చేసిన చలివేంద్రం నందు మజ్జిగ చలివేంద్రం వద్ద ఆయన ప్రజలకు మజ్జిగ అందించారు. మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ నగరంలో ఇష్టానుసారంగా పచ్చిని చెట్లు నరికి వేసి ప్రజలకు నిలువ నీడ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎండాకాలంలో నగరంలోని అన్ని ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలు ద్వారా మంచి నీటిని అందించాలన్నారు. అలాగే వడదెబ్బ తగలకుండా ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను, టోపీలను అందించాలన్నారు. అలాగే ప్రభుత్వమే కాకుండా స్వచ్ఛంద సంస్థలు తమ వంతుగా తాను పేర్కొన్న ఈ సేవలను అందించి ప్రజలను, జంతువులను ఎండాకాలంలో రక్షించాలని విజ్ఞప్తి చేశారు. కర్నూలు రోడ్డు షాపు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చేరెడ్డి లక్ష్మణకుమార్‌రెడ్డి మాట్లాడుతూ సూర్యశ్రీ సేవా ట్రస్టు ఎండలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు, పాదచారులకు దాహార్తి తీర్చడానికి చల్లని మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయ మని అన్నారు. ఎండలు వడగాల్పులకు ఇబ్బంది పడుతున్న ప్రజలకు స్వచ్ఛంద సంస్థలు, నగర పాలక సంస్థ అధికారులు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సెక్రటరీ షేక్ సర్దార్ భాష, కే.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు

**ఒంగోలు క్రైమ్, మే 16, ప్రభాతవార్త**



ఒంగోలు వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం సీఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధృవీకరణ పత్రాలు లేని వాహనదారులకు ఎస్సై జరిమాన విధించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు పోలీసుల తనిఖీ సమయంలో అన్ని ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. అలాగే ఎవరైనా మితిమీరిన వేగంతో వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో ఒంగోలు నగరంలో సైలెన్సర్లు లేని వాహనాలతో ఒంగోలు నగర వీధుల్లో యువత హల్చల్ చేస్తున్నారు. వీరిని నిరోధించే వారే లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వీధులను హోరెత్తిస్తున్నారు. పోలీసులు ప్రధాన రహదారులు, కూడలిలో మాటు వేసినా వారు గస్తీ ఉన్న విషయాన్ని గ్రహించిన ద్విచక్ర వాహనదారులు గల్లీలో గుండా ప్రయాణిస్తున్నారు. ఈ విషయం ఒంగోలు నగరంలో భారీ ఫిర్యాదులు వచ్చిన సందర్భంలో జిల్లా ఎస్పీ మలికాగర్గ్ జోక్యం చేసుకుని దిగువ అధికారులను ఈ విషయమై రంగంలోకి దించడంతో నగరవ్యా ప్తంగా దాడులు జరిపి అనేక బైక్ సైలెన్సర్లను స్వాధీనపరుచుకుని వాటినన్నింటిని రోడ్డు రోలర్‌తో తొక్కించే కార్యక్రమాన్న కూడా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించారు. అయినప్పటికి పెద్దమార్పు కనపడటం లేదు. దీని వల్ల శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం రణ గోన ధ్వనులతో స్థానిక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. దీనికి తోడు వీరు అత్యంత వేగంతో ప్రయాణించడంతో అక్కడక్కడ చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి వీటిపై కూడా పోలీసులు గల్లీలో కూడా గస్తీ జరిపి ద్విచక్ర వాహనదారుల ఆగడాలను అరికట్టాలని కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

**కొరిశపాడు, మే 16, ప్రభాతవార్త**



మండలంలోని బొడ్డువానిపాలెం చెరువు సమీపంలో వున్న త్రాగునీటి బావిలో ప్రమాదవశాత్తు పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం అద్దంకి మండలం విప్పర్ల వారిపాలెం గ్రామానికి చెందిన సాంబయ్య అనే వ్యక్తి మంచినీటికై బొడ్డువానిపాలెం చెరువు సమీపంలోని బావి వద్దకు వెలుతుండగా మొద్దుమాల వెంకటేశ్వర్లు తారసపడ్డాడు. మంచినీరు తెచ్చేందుకు తోడుగా రావాలని సాంబయ్య వెంకటేశ్వర్లును పిలిచాడు. దీంతో ఇరువురు బొడ్డువానిపాలెం సమీపంలోని బావి వద్దకు చేరుకున్నారు. సాంబయ్య బావిలో నుండి నీటిని తోడు తుండగా మొద్దుమాల వెంకటేశ్వర్లు బావి ఒడ్డుపై కుర్చుని ప్రమాదవశాత్తు జారీ బావిలో పడ్డాడు. అయితే సాంబయ్య బావిలో నుండి చేదను పట్టుకోమని వెంకటేశ్వర్లుకు సూచించగా అతను త్రాడు పట్టుకొని పైకి వచ్చే ప్రయత్నంలో త్రాడు పలుచగా వుండి తెగడంతో వెంకటేశ్వర్లు పడిపోయి మృతి చెందాడు. అయితే సాంబయ్య కేకలు వేసినప్పటికీ గ్రామంలోని వారు రావడం అలస్యం కావడంతో వెంకటేశ్వర్లు మృతిచెందాడు. ఈ సంఘటనపై మేదరమెట్ల ఎస్.ఐ. పేరం శివనాగిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రిలే నిరాహారదీక్షకు దిగనున్న ప్రభుత్వ ఉద్యోగులు

**ఒంగోలు, ప్రభాతవార్త**



నాడు ప్రతిపక్షనేత, నేటి ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యగులకు ఇచ్చిన న్యాయమైన హామీలు అమలుచేయకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్న తీరుపై నిరసనగా రిలే నిరాహారదీక్షలకు సిద్ధమైనట్లు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు చిన్నపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, వరకుమార్‌లు తెలిపారు. సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణ, డిఎల విడుదల వంటి సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగలోకం ఎదురుచూసి భంగబాటుకు గురయ్యారన్నారు. దీంతో ఉద్యోగులు ఆయా తాలూకా కేంద్రాలలో రిలే నిరాహారదీక్షలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈనెల 22 నుండి వచ్చే నెల 7వ తేది వరకు రిలేనిరాహార దీక్షలకు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ దీక్షలను ఉద్యోగులు జయప్రదం చేయాలని ఉద్యోగసంఘ నేతలు కోరారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న చింతలచెరువు

**కనిగిరి, మే 16, ప్రభాతవార్త**

కనిగిరి మండలం తాళ్లూరు గ్రామంలో సంగన వారి వివాహ వేడుకల్లో రెడ్డికార్పొరేషన్ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మాజీ సర్పంచ్ మూలే మాల కొండారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు రహీం, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



## కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మినీజాబ్ మేళా

**కనిగిరి, మే 16, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలనందు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ మినీ జాబ్ మేళాకు 109 మంది హాజరు కాగా 29 మంది వివిద ప్రముఖ కంపెనీలకు సెలెక్ట్ అయ్యారు. ఇంకా 22 మంది వివిధ కంపెనీలకు షార్ట్ లిస్టు అవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన జిల్లా ఉపాధి కార్యాలయం అధికారి ట.భరద్వాజ్ మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళాలు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించడం నిరుద్యోగులకు ఒక వరమని తెలియజేశారు. యువత ఎప్పటికప్పుడు అవసరమైనటువంటి స్కిల్స్‌ని పెంపొందించుకొని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా విచ్చేసిన గౌరవ కనిగిరి ఎంపీడీఓ మాట్లాడుతూ యువత ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు కొనసాగాలని వారి యొక్క జీవన స్థితి గతులను మెరుగు పరుచుకోవడానికి వివిధ ప్రముఖ కంపెనీలకు సెలెక్ట్ అవ్వాలనితెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే.ఉషారాణి మాట్లాడుతూ కనిగిరి ప్రాంత విద్యార్థులు, నిరుద్యోగులు ఈస్కిల్ హబ్ ద్వారా శిక్షణ పొంది మంచి కంపెనీలో ఉద్యోగం పొందడానికి ఇలాంటి జాబ్ మేళాలు ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ ఈసా భాషా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.బాలకృష్ణ, స్కిల్ హబ్ స్పాక్ డాక్టర్ ఎన్.సుబ్రహ్మణ్యం, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, స్కిల్ హబ్ ట్రైనర్స్, కళాశాల అద్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి మంగళ, శుక్రవారం డ్రైడే పాటించాలి

**కనిగిరి, మే 16, ప్రభాతవార్త**



మంగళవారం డ్రైడేపై వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో స్థానిక ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ వైద్యశాల నందు సూపరింటెండెట్ డాక్టర్ అబ్దుల్ కలాం అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతి మంగళవారం శుక్రవారం అందరూ డ్రైడే పాటించాలని ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ పేర్కొన్నారు. సూపర్‌వైజర్ డాక్టర్ అబ్దుల్ కలాం మాట్లాడుతూ ఇళ్లలో వాడే కుండీలలో నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరసరాల్లో ఉంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టటడం వల న నీరు నిల్వ ఉంటుందని, వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. జిల్లా బీసీసీ కోఆర్డినేటర్ కిరణ్‌కుమాల్ మాట్లాడుతూ రోడ్లు, కాలువలను రోజు శుభ్రం చేస్తూ ఎక్కడా చెత్త కనిపించకుండా పురపాలక శాఖ ఎప్పటికప్పుడు చెత్తను దంపింగ్ యార్డుకు తీరలిస్తున్నా చెత్తను రోడ్లపై వేసి పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రియార్నానంద, డాక్టర్ పార్దు, కనిగిరి సబ్ డివిజన్ మలేరియా అధికారి రామాంజనేయులు, సూపర్‌వైజర్ బాలుడు, ఉమామహేశ్వరరావు, గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ డైరక్టర్ రమేష్‌బాబు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా కనిగిరి సబ్ యూనిట్ మలేరియా అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో దోమల పుట్ట రాదు దోమ కుట్టరాదు పరిసరాల పరిశుభ్రత మనందరి బాద్యత, దోమతెరలు వాడండి దోమ కాటు నుంచి రక్షణ పొందండి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ డెంగ్యూ రహిత కనిగిరిగా తీర్చిదిద్దేవిధంగా ప్రతి ఒక్కరూ డెంగ్యూ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పర్యావరణం జీవన శైలి కార్యక్రమం

**కనిగిరి, మే 16, ప్రభాతవార్త**




పర్యావరణం కోసం జీవనశైలి ఫ్రోగ్రామ్‌ల భాగంగా తులసిరావు డైరో కనిగిరి వారి సమక్షంలో మొగుళ్లూరు, ఎన్.గొల్లపల్లి, చాకిరాళ్ల గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి వారిని భాగస్వాములు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జే.వెంకటేశ్వర్లు, ఎఫ్‌బీఓ నాగిరెడ్డిపల్లి బీట్, ఏకేవీ కిషోర్, ఎఫ్‌బీఓ హాజీపురం బీట్, ఎస్ నరసింహం ఎఫ్‌బీఓ కనిగిరి బీట్ ఎస్‌కే బషీర్‌లు పాల్గొన్నారు.

## మోపాడు గంగాభవాని వైభవాన్ని తిలకించండి

**- గంగసాని, చప్పిడి**

**పామూరు టౌన్, మే 16, ప్రభాతవార్త**

ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభమైన మోపాడు రిజార్వాయర్ నందు వెలసి గంగా భవాని అమ్మవారి తిరునాళ్ల వేడుకను అత్యంత వైభవంగా భక్తులు మనోబిష్టం మేరకు సంస్కృతిక సాంప్రదాయాల నడుమ నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి గంగసాని హుస్సేన్‌రెడ్డి, మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయ భాస్కర్‌రెడ్డి, మండల యువనేత చప్పిడి అజయ్, నాగరాజుయాదవ్, తదితరులు తెలిపారు. అత్యంత నియమనిష్టలతో గంగమ్మవారికి పూజా పునస్కారాలను సమర్పించి చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చేసి అమ్మవారి భక్తులు తమ మొక్కులు తీర్చుకుంటారని అన్నారు. మంగళవారం నాడు గంగదేవాలయ పరిసర ప్రాంతాల్లో నేడు జరగనున్న అమ్మవారి జలాదిస్నానం, 12గంటల ముద్దాల పాలు, రాయ భారం, రాత్రికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం భారీస్థాయిలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ, వైసీపీ వారు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పాటకచ్చేరీలను భక్తులు తిలకించాలని వారు కోరారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు, 10వేల మందికి అన్నదాన వసతి కల్పించినట్లు గంగసాని హుస్సేన్‌రెడ్డి, చప్పిడి సుబ్బయ్యలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసి మండలంలోని గంగాభవాని భక్తులు తమ భక్తిభావాన్ని చాటుకోవాలని కోరారు.



# ఢిల్లీలో పాఠశాలకు బాంబు బెదిరింపు

**న్యూఢిల్లీ, మే 16:** దేశ రాజధాని నగరం ఢిల్లీలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టిస్తోంది. పుష్పవిహార్ ప్రాంతంలోని అమృత పాఠశాలకు ఉదయం 6.35 గంటల సమయంలో ఇ-మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయని అధికారులు తెలిపారు. దీనిపై అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. పాఠశాలను ఖాళీ చేయించింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, బాంబ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేపట్టారు.
అయితే ఇప్పటి వరకు ఎటువంటి పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు. ఇటీవల ఈ తరహాలో ఢిల్లీలోని పాఠశాలలకు తరచూ బెదిరింపు మెయిల్స్ వస్తున్నాయి. సుమారు నెల రోజుల వ్యవధిలో ఇది మూడో ఘటన. ఏప్రిల్‌లో మథురా రోడ్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, సాదిఖ్ నగర్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు ఇలాగే మెయిల్స్ వచ్చాయి. అప్పుడు కూడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 653, మృతులు 9

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,82,131

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 653 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,82,131కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,37,304మంది కోలుకోగా 13,037 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 790 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,425కి చేరగా,80,19,071మంది వరకు కోలుకున్నారు. 1,48,545మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69, 03,675కి చేరింది. అందులో 68,27,969 మంది కోలుకున్నారు. 71,900మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,834కి చేరింది.
అందులో 40,47,160 మంది కోలుకున్నారు. 40, 353మంది మరణించారు.
తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,318కి చేరింది.

# ప్రయాణికుడికి గుండెపోటు

## ఎయిర్‌పోర్టు, ఇండిగో సంస్థకు రూ.12.10లక్షల జరిమానా

**బెంగళూరు, మే 16:** విమానంలో ప్రయాణించేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడు అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. సిబ్బంది సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల తన భర్త మృతి చెందారంటూ బాధితుడి భార్య కోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల వాదనలు విన్న వినియోగదారుల కోర్టు బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు, ఇండిగో విమానయాన సంస్థలకు సంయుక్తంగా రూ.12.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ ఘటనకు సంబంధించి చంద్రశెట్టి అనే వ్యక్తి తన భార్య సుమతి, కుమార్తె దీక్షితతో కలిసి 2021 నవంబర్‌లో మంగళూరులోని తమ స్వగ్రామానికి వెళ్లేందుకు బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. చెక్ ఇన్ ప్రక్రియ కొనసాగుతుండగానే చంద్రశెట్టి




ఛాతీలో నొప్పితో నేలపై కుప్పకూలిపోయాడు. ఆందోళనకు గురైన అతడి భార్య, కుమార్తె ఇండిగో గ్రౌండ్ స్టాఫ్‌ను, విమానాశ్రయ సిబ్బందిని సహాయం కోరారు. అయితే వారు సహాయం చేయడంలో విఫలమయ్యారని బాధితుడి భార్య ఆరోపించారు. తన భర్త పరిస్థితి మరింత దిగజారిందని, వాళ్లు కనీసం వీల్‌చైర్ కూడా అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 45 నిమిషాల తర్వాత ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చంద్రశెట్టి ప్రాణాలు విడిచారు. బాధిత కుటుంబం ఆ తర్వాత కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. ఇండిగో సంస్థపై, ఎయిర్‌పోర్టుపై ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత కేసులో పురోగతి కనిపించకపోవడంతో 2022 మార్చిలో బెంగుళూరు అర్బన్ జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించింది. విమానాశ్రయ అధికారులు కోర్టులో బాధితుడి కుటుంబసభ్యుల ఆరోపణలను తిరస్కరించారు. విమానాశ్రయ సిబ్బంది వెంటనే స్పందించి ప్రయాణికుడిని టెర్మినల్‌లోని క్లినిక్‌కు తీసుకెళ్లారని, ఆ తర్వాత ఓ బగ్గీలో సమీపంలోని ఆస్టర్ ఆసుపత్రికి తరలించారని నివేదిక సమర్పించారు. ఇండిగో సంస్థకు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ ప్రతిసనపందించలేదు. బాధితుడి కుటుంబసభ్యుల ఆరోపణలను కోర్టు సమర్థించింది. విమానాశ్రయ సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రవర్తించారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌లైన్స్, విమానాశ్రయ సిబ్బంది ప్రయాణికులకు సురక్షిత వాతావరణాన్ని కల్పించాలని పేర్కొంది. విమానాశ్రయంలో గుండెపోటుతో మరణించిన ప్రయాణికుడి కుటుంబానికి 12.10 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను, విమానాశ్రయాన్ని ఆదేశించింది. పరిహారంగా రూ.12,00,000 కోర్టు ఖర్చులకుగాను రూ.10,000 చెల్లించాలని ఆదేశించింది. తీర్పు ఇచ్చిన నాటి నుంచి 45 రోజుల లోగా ఈ మొత్తం చెల్లించాలని ఆదేశించింది.

# 71 వేల మందికి నియామక పత్రాల పంపిణీ

## ఇప్పుడు అవినీతి, బంధుప్రీతి లేదు: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మే 16:** దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలకు ఎంపికైన దాదాపు 71 వేల మందికి నియామక పత్రాలను ప్రధాని నరేంద్ర మోడీ పంపిణీ చేశారు. మంగళవారం విడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవడం కష్టంగా ఉండేదని, దరఖాస్తు పొందేందుకు గంటల తరబడి లైన్‌లో నిలబడాల్సి వచ్చేదని అన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం వచ్చాక, రిక్రూట్‌మెంట్ విధానం మారిందని, ప్రభుత్వ ఉద్యోగానికి దరఖాస్తు చేయడం సులభమైందని చెప్పారు. అప్లికేషన్ నుంచి ఫలితాల వరకూ అన్నీ ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయని, కొన్ని ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు కూడా అవసరం లేదని అన్నారు. కొత్త విధానంతో రిక్రూట్‌మెంట్ విషయంలో అవినీతి, బంధుప్రీతిని నిర్మూలించామని వివరించారు. భారత ప్రభుత్వం అందించే ప్రతి పథకం, ప్రతి విధానం యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని చెప్పారు. ఇపిఎఫ్ఒ గణాంకాలను చూస్తే, 2018-19లో 4.5 కోట్ల మందికిపైగా కొత్తగా ఉద్యోగాలు పొందారని తెలుస్తోందని చెప్పారు. స్టార్టప్ సెక్టార్‌లో భారతదేశం విప్లవాత్మక అభివృద్ధి సాధించిందని, 2014 ముందు వందల్లో ఉండేవని, ఇప్పుడు లక్షకుపైనే ఉన్నాయని తెలిపారు. అపాయింట్‌మెంట్ లెటర్లు పొందిన వారు, గ్రామీణ డాక్ సేవకులు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్, కమర్షియల్ కమ్ టిక్కెట్ క్లర్క్, జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్, జూనియర్ అకౌంట్స్ క్లర్క్, ట్రాక్ మెయింటైనర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, లోయర్ డివిజన్ క్లర్క్ సబ్ డివిజనల్ ఆఫీసర్, టాక్స్ అసిస్టెంట్స్, అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్, ఇన్‌స్పెక్టర్స్, నర్సింగ్ ఆఫీసర్స్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ప్రిన్సిపాల్, టిజిటి, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వంటి పోస్టుల్లో చేరనున్నారు. గతేడాది అక్టోబర్‌లో రోజ్ గార్ మేళాను ప్రధాని ప్రారంభించారు. 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకు మోడీ 2.9 లక్షల మందికి అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారని, తాజా కార్యక్రమంలో ఆ సంఖ్య 3.6 లక్షలకు చేరుకుందని కేంద్రం వివరించింది. అగ్రశ్రేణి గ్లోబల్‌కంపెనీల సిఇఒలను ఇటీవలే తాను కలుసుకున్నానని, వాల్‌మార్ట్, యాపిల్, ఫాక్స్‌కాన్, సిస్కో వంటిసంస్థల సిఇఒలు భారత్‌లో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు ఎంతో అనువైన వాతావరణం ఉందని తమ సంసిద్ధతను వ్యక్తం చేసారని మోడీ తెలిపారు. దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా పెరిగాయని, దీనివల్ల దేశం నలుమూలలా ఉపాధి పెరుగుతోంద న్నారు. ప్రస్తుత వ్యవస్థలకు అను కూలమైన ఉపాధిని కల్పించేందుకు ప్రభుత్వం వర్ధమాన రంగాలను మరింతగా ప్రోత్సహిస్తోందని, ఇందుకు స్టార్టప్‌లే ఉదాహరణ అన్నారు. 2014నుంచి చూస్తే ఇపుడు లక్షకుపైగా స్టార్టప్‌లు వచ్చాయన్నారు. అందువల్లనే కనీసం పదిలక్షల ఉద్యోగాలు కల్పించగలమని చెపుతున్నామన్నారు. దేశంలో ఎయిర్‌పోర్టులు 74 నుంచి 150కి పెరి గాయని, గ్రామీణ రోడ్లు నాలుగు లక్షల కిలోమీటర్ల నుంచి 7.25 లక్షల కిలోమీటర్లకు వృద్ధి చెందాయన్నారు. నాలుగుకోట్ల పక్కా గృహాలను ప్రభుత్వ స్కీంల కింద నిర్మిస్తున్నా మని, వీటివల్లనే అనేక మందికి ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. అలాగే 720 వరకూ ఉన్న యూనివర్సిటీలు ఇపుడు 1100కి పెరిగాయని అన్నారు. 400గా ఉన్న వైద్య కళాశాలలు కూడా ఇపుడు 700కిపైబడినట్లు ప్రధానిమోడీ వివరించారు.

## జర్నలిస్టుపై దేశద్రోహం కేసు నమోదు

**న్యూఢిల్లీ, మే 16:** కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ ఒక ఫ్రీలాన్స్ జర్నలిస్టుపై దేశద్రోహం అభి యోగాలను నమోదుచేసింది. జర్నలిస్టు వివేక్ రఘువంశిపై కేసునమోదుచేయడంతో పాటు ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, జైపూర్‌ప్రాంతాల్లోని 12 చోట్ల దాడులు చేసింది. డిఆర్‌డిఒకు సంబంధించిన కీలక రహస్య సమాచారాన్ని సంగ్రహించాడని, అలాగే భారత సైనిక దళాల భవిష్యత్తు కొనుగోళ్లనుసైతం సేకరించాడని, మిత్రదేశాలతో జరిపిన సంప్రదింపుల వివరాలను కూడా సంగ్రహించినట్లు సిబిఐ వెల్లడించింది. విదేశాల్లోని నిఘా సంస్థలకు ఈ సమాచారం చేరవేస్తున్నట్లు సిబిఐ అనుమానించింది.

# బొగ్గుగని కోసం రెండు గిరిజన తెగల మధ్య ఘర్షణ :16 మంది మృతి



**పెషావర్, మే 16:** బొగ్గు గని విషయంలో రెండు తెగల మధ్య ఘర్షణకు దారితీసి డజను మందికిపై ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకర ఘటన వాయవ్య పాకిస్థాన్‌లో చోటు చేసుకుంది. బొగ్గు గని పంపకం విషయంలో రెండు గిరిజన తెగల మధ్య ఘర్షణలో 16 మంది ప్రాణాలు కోల్పోగా మరికొందరు గాయపడ్డారు. వాయవ్య పాకిస్థాన్‌లోని కోహట్ జిల్లా పెషావర్‌కు 35 కిలోమీటర్ల దూరంలోని దారా ఆడమ్ ఖేక్ ప్రాంతంలో సన్నీఖేల్, జార్ఘున్ ఖేల్ గిరిజన తెగల మధ్య ఈ ఘర్షణ జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనా స్థలిలోనే 14 మంది చనిపోగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలో గాయపడిన బాధితులను చికిత్స కోసం పెషావర్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయని, ఈ ఘటనలో ఖచ్చితంగా ఎంతమంది గాయపడ్డారనే విషయంలో స్పష్టత లేదని అధికారులు తెలిపారు. ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే ఘర్షణ స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను నిరోధించారు. కోహట్ పోలీస్ అధికార ప్రతినిధి మాట్లాడుతూ బులందారిలో రెండు గిరిజనుల మధ్య బొగ్గు గని విభజనకు సంబంధించి రెండేళ్లుగా వివాదం కొనసాగుతోంది. దీంతో వీరి మధ్య సయోధ్య కుదిర్చేందుకు పలుమార్లు జిర్గాస్‌ను నిర్వహించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ వివాదంపై మరోసారి రెండు వర్గాలు సమావేశమైన సమయంలో వాగ్వాదం చోటుచేసుకుని, ఘర్షణకు దారి తీసినట్లు పోలీసులు చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే అక్కడకు చేరుకుని ఇరు వర్గాలను నియంత్రించి, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని వివరించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం కోసం పెషావర్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



## అర్థరాత్రి హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం

### 10 మంది దుర్మరణం, పలువురు గల్లంతు

**వెల్లింగ్టన్, మే 16:** అర్థరాత్రి 12.30 గంటలకు ఓ హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 10 మంది చనిపోయారు. ఈ విషాద సంఘటన న్యూజిలాండ్‌లోని వెల్లింగ్టన్‌లో ఉన్న నాలుగు అంతస్తుల హాస్టల్‌లో చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే అర్బన్ సెర్చ్ అండ్ రెస్క్యూ సిబ్బంది హుటాహుటిన వెల్లింగ్టన్ హాస్టల్ వద్దకు చేరుకున్నారు. హాస్టల్‌లో పొగలు కక్కుతున్న బిల్డింగ్‌లో సహాయక చర్యలు చేపట్టారు. కాగా రాత్రి మొత్తం ఈ సహాయక చర్యలు నిర్వహించిన అధికారులు తెల్లవారే సమయానికి మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను వెలికితీశారు. అలాగే ఈ ప్రమాదంలో మరో 20 మంది ఆచూకీ తెలియలేదు. వెల్లింగ్టన్‌లోని లోఫర్స్ లాడ్జ్ హాస్టల్‌లోని 52 మంది వ్యక్తుల కోసం లెక్కించామని, అయితే అగ్నిమాపక సిబ్బంది ఇతరుల కోసం వెతుకున్నారని వెల్లింగ్టన్ ఫైర్ అండ్ ఎమర్జెన్సీ డిస్ట్రిక్ట్ మేనేజర్ నిక్ ప్యాట్ తెలిపారు.

# బెంగాల్‌ను త్యాగంచేస్తే కాంగ్రెస్‌కు మద్దతిస్తాం

## టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ



**కోల్‌కత్తా, మే 16:** కాంగ్రెస్‌పార్టీ కర్ణాటక ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించిన తర్వాత పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి తన మనసులోని మాట బయటపెట్టారు. బెంగాల్‌ను వదులుకుంటే కాంగ్రెస్‌పార్టీకి తాము పార్లమెంటుఎ న్నికల్లో మద్దతిస్తామని చెప్పారు. బెంగాల్‌లో పార్టీ తమకోసం త్యాగంచేసి రాష్ట్ర ఎన్నికల పరంగా టిఎంసికి మద్దతిచ్చిన క్రమంలో తాము జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆమె స్పష్టంచేసారు. ప్రాంతీయ పార్టీలు సమైక్యంగా ఉండాలని, ఐక్య కూటమికి కాంగ్రెస్ నేతృత్వం అంశంపై ఇప్పటివరకూ మౌనంగా ఉన్న మమతా బెనర్జీ కర్ణాటక ఎన్నికల తర్వాత ఆమె మౌనం వీడారు. కాంగ్రెస్‌కు ఉన్న 200 స్థానాల్లో ఎక్కడైతే బలంగా ఉందో వాటన్నింటిచోట్లా ఆపార్టీ పోరాటానికి మద్దతిస్తామని, మేంకూడా ఆ పార్టీతో కలిసి వెళతామని ఆమె చెప్పారు. అదేవిధంగా ఆ పార్టీ కూడా ఇతర రాజకీయ పార్టీలకు మద్దతివ్వాల్సి ఉంటుందని, కర్ణాటకలో మేం మీకు మద్దతిచ్చాం అయితే మీరు బెంగాల్‌లో మాకు వ్యతిరేకంగా పోటీచేసారు. అలాంటి విధానం ఎంతమాత్రం మంచిదికాదన్నారు. మీరు అనుకున్న లక్ష్యం సాధించాలంటే కొన్ని ప్రాంతాల్లో మీరు త్యాగంచేయాల్సి ఉంటుందని మమతా బెనర్జీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 1:1 విధానంపై ఆమె మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలు పటిష్టంగా ఉన్నటచోట్ల కాంగ్రెస్ పార్టీ త్యాగంచేయాల్సి ఉంటుందన్నారు. కొన్ని ప్రాంతాలు, స్థానాల్లో ఎవరైతే పటిష్టంగాను శక్తివంతంగాను ఉన్నారో వారికి ఆస్థానాలు ప్రాంతాల వదిలివేయాలని, బెంగాల్‌పరంగాచూస్తే మేం బెంగాల్‌ను పూర్తిస్థాయిలో పోటీచేస్తామని, ఢిల్లీలో అయితే ఆమ్ ఆద్మీపార్టీ పోటీలో ఉంటుందని, బీహార్‌లో నితీష్‌కుమార్, తేజస్వీ యాదవ్ పోటీలు చూసుకుంటారని, అలాగే కాంగ్రెస్ కూడా వారి ఫార్ములాను నిర్ణయించుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రాంతీయ పార్టీలు శక్తివంతంగా ఉన్నచోట్ల బిజెపి ఏమీ చేయలేదని ఆమె అన్నారు. కొన్ని వారాల క్రితమే ప్రాంతీయ పార్టీల నాయకులను మమతా బెనర్జీ కలుసు కున్నారు. వారితో ఐక్యతపైనే చర్చలు జరిపారు. మమతా బెనర్జీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అధిర్‌రంజన్‌చౌదరి మాట్లాడుతూ మమతా బెనర్జీ ఎప్పుడూ కర్ణాటక ఓటర్లను కాంగ్రెస్‌కు మద్దతివ్వాలని విజ్ఞప్తికూడా చేయలేదని, ఇపుడు కాంగ్రెస్‌ను అధిగమించి రాష్ట్రంలో ఒక్కరే ఉండాలనుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని తృణమూల్ కేవలం ప్రాంతీయ పార్టీ మాత్రమేనని, టిఎంసి అధినేత్రి నూతిలో కప్ప చందంగా ఇబ్బదిపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి బెంగాల్‌లో ఇద్దరుసభ్యులున్నారు. ఇటీవలే కాంగ్రెస్; వామపక్ష పార్టీలు టిఎంసి అభ్యర్థని ఓడించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని సాగర్‌డిగిలో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచిన సంగతి తెలిసిందే. టిఎంసి ఓడించే సత్తా బెంగాల్‌కాంగ్రెస్‌కు ఉందని, ఇటీవలి ఉపఎన్నికలే స్పష్టంచేసాయ న్నారు. గతంలో కూడా సాధించామని గుర్తు చేసారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ సాధిస్తామని చౌదరి వెల్లడించారు. టిఎంసి నాయకులు కార్యకర్తలుమ ద్దతుదారులు ముర్షిదాబాద్‌లో అనేకమంది తమ పార్టీలో చేరారన్నారు.

# ప్రపంచదేశాల్లో 68.83 కోట్లమంది వైరస్‌బాధితులు

## 68.74 లక్షలమందికి చేరిన కరోనా మృతులు

**జెనీవా, మే 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో వెల్లువెత్తుతున్న ఇన్‌ఫ్లుయేంజా కేసులు ఇందుకు మరింత తోడవుతున్నాయి.ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.83 కోట్లమందికి కరోనా సోకి వారిలో 68.74 లక్షలమంది చనిపోయారు. మరో 38,999మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.08కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.91 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.56 లక్షలమంది చనిపోయారు. మరో 6296 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకు పైగా నమోదుకాగా మరో 19.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.31 లక్షలమందిచనిపోయారు. మరో 6324 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25,36 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.71 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,620 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లకుపైగా ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,122 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,15,634 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,750 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,78,185 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు.

# యుపి ఉద్యోగులకు 4% డిఎ పెంపు

**లక్నో, మే 16:** ఉత్తరప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయాలతో ఊపుమీదున్న యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం మంగళవారం ఉద్యోగులకు తీపికబురు అందించింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు 4శాతం డిఎ పెంచుతూ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో 19 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరబోతోంది. యోగి ప్రభుత్వం తాజా ఉత్తర్వులపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. యుపి ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ యేడాది జనవరి 1 నుంచి వర్తింపచేసేలా 4శాతం డిఎ పెంచుతూ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ పెంపు తర్వాత యుపిలో ఉద్యోగులు, పెన్షనర్ల డికె, డిఆర్‌లు 38 నుంచి 42 శాతానికి పెరగబోతున్నాయి. డిఎ పెంపు ప్రతిపాదనకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తాజా డిఎ-డిఆర్ పెంపుతో యుపిలో 16 లక్షల మంది రాష్ట్ర ఉద్యోగులు, 11.5 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. వాస్తవానికి ఈ యేడాది మార్చి 24న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్ల డిఎను 42శాతానికి పెంచింది. దీంతో యుపిలోనూ ఉద్యోగులు తమకు డిఎ పెంపు అమలు చేయాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో యుపిలో యోగి సర్కార్ డిఎ పెంపు నిర్ణయం తీసుకుంది. జనవరి 1 నుంచి ఏప్రిల్ 30 వరకు రాష్ట్ర ఉద్యోగులకు పెరిగిన డిఎ వారి జిపిఎఫ్ ఖాతాలోకి వెళ్తుంది. మే నెలలో పెరిగిన డిఎ మే నెల జీతంతో పాటు జూన్‌లో నగదు రూపంలో చెల్లిస్తారు. యుపిలో రెండోసారి అధికారం చేపట్టిన సిఎం యోగి ఆదిత్యనాథ్, ఉద్యోగుల విషయంలో సానుకూలంగానే ఉన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలకు సంబంధించి ఇప్పటికే పలు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, ఇప్పుడు డిఎ పెంపు నిర్ణయం కూడా అమలు చేయడంతో ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# ఆర్జేడి ఎమ్మెల్యే,ఎంపి ఇళ్లల్లో సిబిఐ సోదాలు



**రాంచి, మే 16:** ల్యాండ్‌ఫర్‌జాబ్ కుంభకోణానికి సంబంధించి కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ పలువురు ఆర్జెడి ఎమ్మెల్యేల ఇళ్లపైనా దాడులుచేసింది. ఆర్‌జెడి ఎమ్మెల్యే కిరణ్‌దేవి, రాజ్యసభ సభ్యుడు ప్రేమ్‌చంద్‌గుప్తాల ఇళ్లల్లో సోదాలునిర్వహించింది. రైల్వే మంత్రిగా లాలూప్రసాద్‌యాదవ్ ఉన్న కాలంలో వెల్లువెత్తిన ఈ ఆరోపణలపై సిబిఐ దర్యాప్తుజరుపుతున్న సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే కిరణ్‌దేవి నివాసం ఆమె భర్త అరుణ్‌సింగ్ నివాసాలు కార్యాలయాల్లో సోదాలునిర్వహించారు. బీహార్‌లోని భోజ్‌పూర్, పాట్నాల్లో విస్తృత స్థాయిలో తనిఖీలునిర్వహించారు. అలాగే ఎంపి గుప్తాకు సంబంధించి ఢిల్లీ, గురుగ్రామ్, హర్యానాలోని రేవారి ప్రాంతాల్లో సోదాలునిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోకూడా సిబిఐ అధికారులు సోదాలునిర్వహించారు. 2004 నుంచి 2009మధ్యకాలంలో అనేకమంది అర్హతలేని అభ్యర్థులు రైల్వేగ్రూప్ డిపోస్టుల్లో నియమితులయ్యారు. ఇందుకుగాను ప్రజాప్రతినిధులకు భూములను అప్పగించారు. 2022 అక్టోబరులో సిబిఐ లాలూ ప్రసాద్‌యాదవ్ మరో 15 మంది ఇతరులపైనా కేసులునమోదుచేసారు. ఆయన భార్య రబ్రీదాఏవి, పెద్దకుమారుడు మీసాభారతిలపై కేసులునమోదుచేసిన సిబిఐ అందరినుంచి వాంగ్మూలాలను సేకరించింది. సిబిఐ కేసు ఆధారంగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మనీలాండరింగ్‌కేసులు కూడా నమోదుచేసారు. 1.05 లక్షల చదరపు అడుగుల స్థలం పాట్నాలో యాదవ్‌కుటుంబభ్యులు సేకరించారని, అత్యధికకేసుల్లో చెల్లింపులన్నీ నగదురూపంలోనే జరిగాయని గుర్తించింది. అలాగే భూములను కూడా నేరుగా వారికే బదిలీచేసారని, 3.75 లక్షలనుంచి 13 లక్షలమధ్య వాటిని కొనుగోలుచేసినట్లు చూపించారు. అప్పటి సర్కిల్ ధరలతో పోలిస్తే అత్యంత తక్కువకు వీటిని కొన్నట్లుగాచూపించారు. ఇడి తన దర్యాప్తులో ఈఅవినీతివల్ల వచ్చిన సొమ్ము సుమారు 600 కోట్లుగా ఉంటుందని అంచనావేసింది.

## మూడు నెలల్లో ఫిట్‌గా మారండి, లేదంటే స్వచ్ఛంద పదవీ విరమణే!

# పోలీసులకు అసోం ప్రభుత్వం వార్నింగ్

**డిస్పూర్, మే 16:** పోలీసు బలగాలకు ఫిట్‌నెస్ ఎంతో కీలకం. ఈ క్రమంలోనే రాష్ట్రంలో పోలీసు బలగాలను మరింత ఫిట్‌గా మార్చేందుకు అస్సాం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే మూడు నెలల్లోగా ఐపిఎస్‌లతో సహా పోలీసులందరూ తమ శరీరాన్ని ఫిట్‌గా మార్చుకోవాలని సూచించింది. ఈ మేరకు వారి బిఎంఐ లెక్కగట్టనుంది. బరువు తగ్గనివారికి, మరో మూడు నెలలు అవకాశమిచ్చి, అప్పటికే ఫలితం లేకపోతే స్వచ్ఛంద పదవీ విరమణ దిశగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అస్సాం డిజిపి జిపి సింగ్ ఈ మేరకు ఓ ట్వీట్ చేశారు.' ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఐపిఎస్, ఎపిఎస్ అధికారులతో సహా అనిగ్ర విభాగాలకు చెందిన పోలీసుల బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ) నమోదు చేయాలని నిర్ణయించాం. ఆగస్టు 15 వరకు అందరికి మూడు నెలల సమయం ఇచ్చి ఆ తర్వాత బిఎంఐ లెక్కింపు చేపడతాం. ఊబకాయం కేటగిరీలో ఉన్న వారందరికీ బరువు తగ్గించుకునేందుకు మరో మూడు నెలల గడువు ఇస్తాం. అప్పటికీ ఫిట్‌గా మారకపోతే, థైరాయిడ్ సమస్య తదితర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మినహా మిగతా వారికి స్వచ్ఛంద పదవీ విరమణ ఆప్షన్ ఇస్తాం. అస్సాం డిజిపినే ఆగస్టు 16న మొదటగా బిఎంఐ లెక్కింపునకు హాజరవుతారు' అని పేర్కొన్నారు.



# జులై నాటికి కొత్త టెలికాం బిల్లు రెడీ

## కేంద్ర టెలికాం మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, మే 16:** భారత టెలికమ్యూనికేషన్ బిల్లు వచ్చే జూలైనాటికల్లా పూర్తిస్థాయిలో విడుదలవుతుందని టెలికమ్యూనికేషన్ల మంది అశ్వినివైష్ణవ్ తెలిపారు. ఇప్పటికే విడుదలయిన ముసాయిదా ప్రతినుంచి వివిధ రంగాల అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. ఈ రంగానికి సంబంధం ఉన్న అన్ని వర్గాలతోను సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలను కూడా సేకరించినట్లు మంత్రి వివరించారు. అంతర్జాతీయ స్థాయికి భారత టెలికాం రంగానికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఈ రంగంలో మరింత వృద్ధికి ఆస్కారం ఉందని,ముందు వినియోగదారుని వ్యక్తిత్వ పరిరక్షణ ముఖ్యమని ఆదిశగా కూడా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. బుధవారం కేంద్ర మంత్రి సంచార్‌సాథి పోర్టల్‌నుప్రారంభించారు. ఇప్పటికే టాఫ్‌కాప్‌పోర్టల్‌ను ప్రారంభించిన బిఎస్ఎన్ఎల్ ప్రతి కస్టమరు ఎన్ని సిమ్‌కార్డులు వారిపై రిజిస్టరు అయి ఉన్నాయన్న అంశం తెలుసుకోవచ్చని వివరించారు. అలాగే సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌తో కస్టమర్లు తమ ఫోన్ పారేసుకున్నా లేక ఎవరైనా దొంగిలించినా వెంటనే బ్లాక్‌చేసే అవకాశం ఉంటుంది. అలాగే ఎఎస్‌టిఆర్ వ్యవస్థను వినియోగించి ముఖకవళికల గర్తింపు వ్యవస్థను ప్రవేశపెట్టామన్నారు. తొమ్మిదికంటే ఎక్కువ కనెక్షన్లు ఉన్నపక్షంలో కేవలం ఫేస్‌రికగ్నిషన్‌సాయంతోనే రిజిస్ట్రేషన్‌చేసుకునే అవకాశం ఉంది. దీనివల్ల అక్రమ సిమ్‌రిజిస్ట్రేషన్లను గుర్తించే అవకాశం ఉంది. ఒక వ్యక్తి తన పేరుమీద 5900 కనెక్షన్లు ఉన్న అంశాన్ని కూడా టెలికాం గుర్తించిందన్నారు. ఇప్పటివరకూ 40 లక్షల అక్రమ కనెక్షన్లను ఎఎస్‌టిఆర్‌ద్వారా గుర్తించామని, కెవైసి గుర్తింపు పత్రాలనుంచి వీటిని సేకరించినట్లు తెలిపారు.

## యుపిఎస్‌సి ఛైర్మన్‌గా మనోజ్‌సోని

**న్యూఢిల్లీ, మే 16:** విద్యావేత్తమనోజ్‌సోని యూపిపిఎస్‌సి ఛైర్మన్‌గా బాద్యతలు స్వీకరించారు. యుపిపిఎస్‌లో సభ్యునిగా 2017 జూన్ 28వ తేదీ బాధ్యతలుచేపట్టిన సోని యుపిఎస్‌సి ఛైర్మన్‌గా 2022 ఏప్రిల్ ఐదవ తేదీనుంచి కొనసాగుతున్నారు. కమిషన్‌లో సీనియర్‌సభ్యులు స్మితా నాగరాజ్ ఛైర్మన్‌గా మనోజ్‌సోనిచేత ప్రమాణం చేయించారు.యుపిఎస్‌సి సివిల్‌సర్వీస్ అభ్యర్థులకోసం పరీక్షలునిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఐఎఎస్, ఐఎఫ్ఎస్, ఐపిఎస్ వంటి సర్వీసుల్లో అభ్యర్థుల నియామకానికిగాను యుపిఎస్‌సి పరీక్షలు నిర్వహించి మౌఖిక ఇంటర్వ్యూల అనంతరం అభ్యర్థులను ఎంపికచేస్తుంది. ఛైర్మన్‌తోపాటు కమిషన్‌లో పది మందిసభ్యులుంటారు. అంతకుముందు సోని మూడుపర్యాయాలు వైస్‌ఛాన్సలర్‌గాపనిచేసారు.

# ఎన్ని ఆటంకాలు వచ్చినా ఆగని సంక్షేమం

## - వరుసగా ఐదోసారి మత్స్యకార భరోసా - పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** రాష్ట్రప్రజలకు సంక్షేమ పథకాలు అందివ్వాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రధానధ్యేయంగా పెట్టుకున్నారని, ఆ దిశగా అడుగులు వేస్తున్నారని



రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని సచివాలయం-3వ పరిధిలోని అంబేద్కర్‌నగర్ ప్రాంతాలల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చే సమస్యలను ఆయన అడిగి తెలుసుకుని వెంటనే అధికారులతో సమస్యలు పరిష్కరించే విధంగా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ఆవరోధాలు వచ్చినా కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సంక్షేమ కార ్యక్రమాలను ఆగకుండా ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి సురేష్ అన్నారు. మత్స్యకార భరోసా ద్వారా 1,23,519 కుటుంబాలకు 10వేల రూపాయలు చొప్పున వరుసగా ఐదుసార్లు మొత్తం 538కోట్లు అందజేయటం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఈరోజు ప్రకాశం జిల్లాలో 5,260 కుటుంబాలకు 5.26కోట్లు జీవనభృతి కింద నేరుగా ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. గత ఐదుఏళ్లలో జిల్లాలో జిల్లాలోని మత్స్యకార కుటుంబాలకు 46.88కోట్లు అందినట్లు ఆయన తెలిపారు. గతంలో 4000మాత్రమే ఉన్న ఈ జీవనభృతిని 10,000 పెంచడంతో పాటు యాంత్రిక, మరపడవలతో పాటు నాటు పడవలపై చేపల వేట కొనసాగించే వారికి కూడా ఈ జీవనభృతిని అందించటం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని అన్నారు. ఇవే కాకుండా మత్స్యకారులకు డీజిల్‌పై సబ్సిడి,విద్యుత్ సబ్సిడీ,మరణించిన సమయంలో ఆర్థిక సహాయం అందించడం,సాగర్‌మిత్ర ఫిష్ ఆంధ్ర వంటి ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ విధంగా రాష్ట్రంలో అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం నిరాటకంగా కొనసాగించడం రా ష్ట్రప్రజల శ్రేయస్సు కోసమేనని మంత్రి సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఈత పోటీలకు జగ్గయ్యపేట పాలేటిలో శిక్షణ



జగ్గయ్యపేట పాలేటిలో ఈత శిక్షణ పొందుతున్న బాలలు, మహిళలతో డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, కోచ్ దంపతులు పాండురంగారావు, లక్ష్మి

**జగ్గయ్యపేట, మే 16, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని పాలేటి బ్రిడ్జి సమీపంలో కౌతావారి అగ్రహారం పంచాయితీ పరిధిలోని శ్రీఓంకారేశ్వరస్వామి పాలేటి ఘాట్‌లో జాతీయస్థాయి ఈతల పోటీలకు జగ్గయ్యపేట స్విమ్మర్లు సన్నద్ధమవుతున్నారు. బాలలు, మహిళలు, యువకులకు డ్రీమర్స్ స్విమ్మర్ ్స అసోసియేషన్ (డిఎస్‌ఏ) వ్యవస్థాపకులు, కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మీ ్మ ఉచిత ఈత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం గం.5.30ల నుండి గం.7.30ల వరకు ఫ్రీస్టై ్టల్, బ్రెస్ట్, బటర్‌ఫ్లై, బ్యాక్‌స్ట్రోక్ విధానాలపై శిక్షణ కొనసాగిస్తున్నారు. ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు దేశ రాజధాని ఢిల్లీలో జాతీయస్థాయిలో ఈతల పోటీలు జరుగనున్నాయి. ఈసందర్భంగా కోచ్ దంపతులు పాండురంగారావు, లక్ష్మీ ్మ మాట్లాడుతూ సాంకేతిక విధానాలతో కూడిన ఈత శిక్షణలు కొనసాగుతునానయని బాలలు చాలా పట్టుదల, ఉత్సాహాలతో ఈత శిక్షణ పొందుతున్నారన్నారు. ఆరోగ్యం, ఆయుష్షు, ఉత్సాహం, పోటీతత్వం, ఆత్మస్థైర్యం ఈశిక్షణ ద్వారా పొందిన వారు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి ఈతల పోటీల్లో రాణించవచ్చునని, పట్టుదలతో శ్రమిస్తే అంతర్జాతీయస్థాయి పోటీలకు కూడా ఎంపికవుతారన్నారు. కాగా శిక్షణా కార్యక్రమాల్లో డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, కోశాధికారి పి రమా, మేనేజ్‌మెంట్ ఆర్గనైజర్ ఏ కళ్యాణ్, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు పర్చా లక్ష్మణరావు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే కందులకు తీవ్రగాయాలు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** రోడ్డుప్రమాదంలో మార్కాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి తీవ్రంగా గాయాలైన సంఘటన య ర్రగొండపాలెం మండంలోని గురిజేపల్లి వద్ద సోమవారం అర్ధరాత్రి 1 గంట తరువాత జరిగింది. ఎస్సై జి.కోటయ్య కథనం ప్రకారం నారాయణరెడ్డి తన సొంత పనుల నిమిత్తం మార్కాపురం నుంచి హైదరాబాదుకు కారులో వెళ్తున్న సమయంలో గురిజేపల్లి మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి సమీపంలోని పొలాల్లో బోల్తా కొటి ్టంది. ఈ సంఘటనలో ఆయనతోపాటు కారు డ్రైవర్ డి.బుడ్డయ్యకు తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే సెల్‌ఫోన్‌ద్వారా తన అనుచరుకు ఆయన సమాచారం అందించారు. సమాచారం అందుకు వారు వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిద్దరిని యర్రగొండపాలెంలోని ఒక ప్రవేటువైద్యశాలలో చేర్పించి ప్రదమ చికిత్స చేయించారు. నారాయణరెడ్డికి కూడి కాలుకు,తలకు తీవ్రంగా గాయలు కావడం వలన మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకొని వెళ్లారు. ఈ కేసును నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

# ఎపిలో స్టార్టప్‌లకు భారీ ప్రోత్సాహం

## - ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం,మే16,ప్రభాతవార్త** రాష్ట్రంలోని స్టార్టప్‌లన్నింటిని ఒకే చోట అన్ని పరిష్కారాలు లభించేలా ఎపిస్టార్టప్ డాట్ ఇన్ పేరుతో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి అవసరమైన నిధులను సమకూర్చే విధంగా ఇన్నోవేషన్ ఫండ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాజ్యసభ సభ్యుడు,వైఎస్ఆర్‌సిపి జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాలపై స్పందించారు. ప్రారంభంలో రూ.200కోట్ల నిధులతో స్టార్టప్‌లకు ఆర్థిక సాయం అందించనున్నారని తెలిపారు. విశాఖలో ఏడు స్టార్టప్‌లకు సాయానికి సంప్రదింపులు చేసినట్టు ఆయన చెప్పారు.

**వైఎస్సార్ మతస్యకార భరోసా:** రాష్ట్ర వ్యాప్తంగా సముద్రంపై వేటకు వెళ్ళే 1,23,519 మంది మత్స్యకార కుటుంబాలకు వేట నిషేధ సమయం ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ మధ్య కాలంలో ఆ కుటుంబాలు ఇబ్బందిపడకూడదని ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున రూ.123.52 కోట్ల ఆర్థిక సహాయాన్ని ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసారు.

**అత్యధిక మహిళా పోలీస్‌లు ఉన్న రాష్ట్రం ఎపి:** ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యధిక మహిళా పోలీస్‌లున్న రాష్ట్రంగా నిలిచిందని విజయ సాయిరెడ్డి అన్నారు. జాతీయస్థాయిలో 11.75 శాతం మహిళా పోలీసులులంటే ఎపిలో అది 21.76శాతం .ఇవి కేంద్రహోంశాఖ గణాంకాలు తెలియచేస్తున్నాయని చెప్పారు. మహిళా సాధికారికతలోను దేశంలో మనమే నంబర్‌వన్‌గా నిలిచాయని చెప్పారు.

**సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి:** భారతదేశంలో వ్యవసాయ విధానంలో సానుకూల మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని, సేంద్రాయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. రసాయినిక ఎరువులు, పురుగుల మందుల అనవసర వినియోగాన్ని నివారించాలని కోరారు. ఆరోగ్యకమైన , లాభదాయకమైన వ్యవసాయ వద్దతుల పునరుద్ధరణ దిశగా వ్యవసాయ మంత్రిత్వశాఖ చొరవతీసుకోవాలని కోరారు. గత 3-4 దశాబ్దాల్లో ఆహార పదార్థాల్లో పోషకాలు తగ్గుముఖం పట్టడం ఆందోళన కల్గిస్తోంది. మాంసకృత్తులు, కాల్షియం, భాస్వరం, రిబోఫ్లావిన్, విలమిన్ సి ఇప్పుడు తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలలో అందుబాటులో లేవని శాస్త్రీయ అధ్యయనాలు చూపించాయన్నారు. 538 కోట్ల వైఎస్సార్ మత్స్యకార భరోసా కింద చేపలవేట నిషేధకాలానికి 1.23 లక్షల మత్స్యకారుల కుటుంబాలకు సంవత్సరానికి 10 వేలు సహాయం అందచేస్తానని సిఎం తన హామీని మంగళవారం పూర్తిచేసారు.

# కేంద్ర ప్రభుత్వం సొమ్ముతో విన్యాసాలు చేస్తున్న వైఎస్సార్సీ ప్రభుత్వం

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోమువీర్రాజు

**బొబ్బిలి, మే 16 ప్రభాతవార్త :** కంద్ర ప్రభుత్వం సొమ్ముతో వైఎస్ఆర్ ప్రభుత్వం విన్యాసాలు చేస్తుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోమువీర్రాజు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నియోజకవర్గ ఇన్‌చార్జి మరిశర్ల రామారావు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన చార్జీషీట్



కార్యక్రమంలో భాగంగా వినతులు తీసుకొన్నారు. వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమం ప్రారంభించారు. ఈప్రాంతంలో ఎన్‌సిఎస్ పరిశ్రమ మూతతో అక్కడ చెరుకు రైతులు, కార్మికులు, ఉద్యోగులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో బెల్లం రైతులు పడుతున్న కష్టాలపై ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. గ్రీన్ అంబాసిడర్స్ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. కేంద్రప్రభుత ్వం సొమ్ముతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారన్నారు. బియ్యం ఉచితంగా ఇస్తున్నది కేంద్రం కాదా అన్నారు. టిట్కో ఇళ్లు కట్టించినది కేంద్రం కదా అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్రం సొమ్ముకాదా అని అన్నారు. జగనన్న ఇళ్ళు దీనికి 1లక్షా 80 వేల రూపాయులు అందజేస్తుంది కేంద్రమేనన్నారు. దీనిని రాష్ట్రం ఇచ్చినట్లు ్ల చెప్ప కొవడం సిగ్గులేదా అని అన్నారు. విశాఖ ఉక్కు నష్టాలలో ఉన్నా కేంద్రం నడిపిస్తుందని అన్నారు. రోడ్లు ,రైల్వేలైన్లువేసింది కేంద్రం, ఐసిడిఎస్ కార్యక్రమం నడిపంది కేంద్రం కాదాఅని అన్నారు. కేం ద్ర ప్రభుత్వం నిధులుతో స్వచ్ఛభారత్ కార్యక్రమం నడుస్తుందని అన్నారు. వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించింది కేంద్రమే అన్నారు.భారత ప్రధాన మంత్రి మనదేశంకు ప్రధాని అయన పలుదేశాలకు ఆదర్శి ప్రాయుడన్నారు. ఈయన పేద కుటుంబలో పుట్టిన ప్రధాన మంత్రి అయ్యాయి దేశ ప్రజల కష్టసుఖాలు తెలిసుకున్న నాయకుడన్నారు. బాడంగి మండలం కొన్ని కుటుంభాలు చేరాయన్నారు. వాసిరెడ్డి జగదీష్, (తాతాజీ)తదితరు కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జిల్లా బీజేపి పార్టీ అధ్యక్షురాలు రెడ్డి పావని, పెద్దింటి మనోజ్‌కుమార్, పూడి జగధీష్, రెడ్డి ప్రవంతి కలసి సిఐకు చార్జీసీటు పత్రాలు అందజేసారు.

# బృందావనానికి ప్రత్యేక రైళ్లు

## - గుంతకల్లు-మంత్రాలయం మధ్య ప్రత్యేక రైలు సర్వీసులు

**గుంతకల్లు రైల్వే, మే 16 ప్రభాతవార్త** దక్షిణాది రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా, భక్తుల కోర్కె తీర్చే కామధేనువుగా విశేషంగా కీర్తించబడుతూ, విలసిల్లే ప్రతిసిద్ధపుణ్య క్షేత్రం అయిన మంత్రాలయంలో వెలిసిన శ్రీ గురు రాఘవేంద్ర స్వాముల వారిని దర్శించుకోవాలనుకునే భక్తులు, ప్రయాణికుల సైకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు-మంత్రాలయం-గుంతకల్లుల మధ్య వేసవి ప్రత్యేక ఫాస్ట్ పాసింజర్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి మంత్రాలయం రోడ్ వెళ్లే నెంబర్ 07187 ప్రత్యేక పాసింజర్ రైలు ఈ నెల 18 నుంచి 31 వరకు ప్రతి రోజు సాయంత్రం 5:40 గంటలకు బయల్దేరి మంత్రాలయం రోడ్‌కు రాత్రి 7:30 గంటలకు చేరుకుంటుంది. అలాగే మంత్రాలయం రోడ్ నుంచి గుంతకల్లుకు వెళ్లే నెంబర్ 07188 ప్రత్యేక పాసింజర్ రైలు ఈ నెల 19 నుంచి జూన్ 01 వరకు ప్రతిరోజు తెల్లవారు జామున 4:40 గంటలకు మంత్రాలయం రోడ్ నుంచి బయల్దేరి 6:20 గంటలకు గుంతకల్లుకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మద్యంలో మొలగపల్లి, ఆధోని, కుప్పగల్లు, కోసిగి రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



శృంగేరి మఠంలో గ్యాస్‌లీక్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఇంద్రకీలాద్రి ఆలయ చైర్మన్

# శృంగేరి మఠంలో గ్యాస్ లీక్

## - సిబ్బంది అప్రమత్తతో తప్పిన ప్రమాదం

**ఇంద్రకీలాద్రి, మే 16, ప్రభాతవార్త :** శ్రీ దుర్గ మల్లేశ్వరుల స్వామివార్ల దేవస్థానం దిగువ భాగాన శృంగేరిమఠంలో వంటశాలలో గ్యాస్‌పైప్ లీక్ జరిగింది. సిబ్బంది అప్రమత్తతో ప్రమాదం తప్పింది. విషయం తెలిసిన ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు వంటశాలను సందర్శించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ పాలక మండలి భక్తులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, ఆలయాభివృద్ధికి పాలక మండలి ఎల్లవేళలా కృషి చేస్తుందని, అందులో భాగంగా అన్నదానంలో వినియోగించే అరిటాకులను మిషన్ ద్వారా ఎరువులకు వేయించే ప్రయత్నం చేస్తున్నామని, దాతలు మిషన్ కొనుగోలుకు దాతలు ముందుకు వస్తున్నారని, దుర్గగుడికి సంబంధించి సలహాలు, సమస్యలు ఏమైనా ఉంటే ఆలయాధికారుల దృష్టికి గాని పాలక మండలి దృష్టికి గాని తీసుకువస్తే, ఆ సమస్యలను పరిష్కరించడంలో తగు కృషి చేస్తామని చైర్మన్ భక్తులను కోరారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు మంగళవారం కేంద్ర గృహ మరియు పట్టణ వ్యవహారముల సహాయ మంత్రి కౌశల్ కిషోర్ రాగా పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతించగా మంత్రి అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొని, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# రూ.265 కోట్ల వ్యయంతో 'ఉద్దానం' తాగునీటి పథకం

## రెండోదశ పనులకు టెండర్లు - పాతపట్నం నియోజకవర్గం పరిధిలో పనులు

**రాజంపేట అర్బన్, మే 16 ప్రభాతవార్త** ప్రపంచంలోనే కిడ్నీవ్యాధితో బాధపడుతున్న ప్రాంతాల్లో నాల్గవ స్థానంలో ఉన్న శ్రీకాకుళం జిల్లా 'ఉద్దానం' ప్రాంతంలో 265 కోట్ల రూపాయల వ్యయంతో ఉద్దానం తాగునీటి పథకం రెండోదశ పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జలజీవన్ మిషన్ గ్రాంట్ ద్వారా పనులు చేపట్టేందుకు ఆర్‌డబ్ల్యుఎస్ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ మంగళవారం టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. ఉద్దానం ఫేజ్-2 పథకం ద్వారా మంచినీటి పథకం పనులను పాతపట్నం నియోజకవర్గం పరిధిలో చేపడతారు. టెండర్ల ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. టెండర్లు వేసేందుకు గుత్తేదారులకు ఈనెల 31 చివరి గడువు. ఉద్దానం మొదటిదశ పనులను వైఎస్ గజన్‌మోహన్‌రెడ్డి సిఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 700 కోట్ల వ్యయంతో ఉద్దానం మంచినీటి పథకం ప్రాజెక్టును డిజైన్ చేశారు. మొదటి విడత 530 కోట్ల వ్యయంతో పనులు చేపట్టి ఈ ప్రాజెక్టు పనులను ప్రముఖ నిర్మాణ సంస్థ మెఘా ఇంజనీరింగ్ సంస్థ దక్కించుకొంది. 1.12 టిఎంసిల నీటిని ఉద్దానం ప్రాంతంలోని 809 నివాస ప్రాంతాల్లో 5.74 లక్షల మందికి తాగునీటిని అందించేందుకు పథకాన్ని రూపొందించారు. బాహుదా, మహేంద్ర తనయ నదుల నుంచి నీటిని సరఫరా చేసేందుకు మొదట నిర్ణయించారు.

అయితే వేసవిలో ఈ నదుల్లో నీరు ఎండిపోతుండడంతో ప్రత్యామ్నాయంగా హీరా మండలంలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి పైపులైను ద్వారా నీరు సరఫరా చేసేందుకు కూడా ప్రణాళికలు రూపొందించారు.

తాజాగా రెండోదశ కింద పాతపట్నం నియోజకవర్గంలో కూడా ఉద్దానం తాగునీటి పథకం ద్వారా పనులు చేపట్టేందుకు జగన్‌సర్కార్ విస్తరణ ప్రాజెక్టు కింద 265 కోట్ల నిధులు మంజూరు చేయడంతో మొదటి దశ కింద కవర్ కాని మిగతా నివాస ప్రాంతాలకు కూడా తాగునీటి సరఫరా చేయవచ్చని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# కాజులూరు అంగన్వాడీ కేంద్రంలో బాలుడు మృతి

**కాకినాడ రూరల్, మే 16, ప్రభాతవార్త** కాజులూరు మండలం కాజులూరులో అంగన్వాడీ కేంద్రంలో బాలుడు సేరు మనోజ్ చంద్రశేఖర్ (10) మృతిచెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మనోజ్ చంద్రశేఖర్ తన చెల్లిని అంగన్వాడీ కేంద్రానికి తీసుకు వెళ్లాడు. అయితే అక్కడ హెల్పర్ పిల్లలను తీసుకురావడానికి వెళ్లింది.ఈ క్రమంలో మనోజ్ చంద్రశేఖర్ తలుపులు తీసుకుని లోపలికి వెళ్లాడు. ఆకస్మాత్తుగా తూకం వేసే కాటాకు సంబంధించిన తాడు బాలుని మెడకు చుట్టుకుని బిగిసుకుపోయి చనిపోయి ఉన్నాడు. అయితే ఈ విషయాన్ని అధికారులు ప్రస ్ఫటం చేస్తున్నారు. స్థానికులు గమనించి తండ్రి సత్తిబాబుకు తెలియజేశారు. స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకు వెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వారు తెలిపారు. బాలుడు చంద్రశేఖర్ 5వ తరగతి చదువుతున్నాడు. అన్నయ్య 6వ తరగతి చదువుతున్నాడు. తండ్రి సత్తిబాబు వెల ్డర్‌గా పనిచేసూ ్త కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బాలుని మృతిపై అంగన్వాడీ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ పలువురు ఆరోపిస్తున్నారు. గొల్లపాలెం పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేయగా కుటుంబ సభ్యులు వారిని అడ్డుకున్నారు. సంఘటన సమాచారం అందుకున్న రాష్ట్ర ్ట మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. బాలుని మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సిడిపిఓ మాధవి, గొల్లపాలెం ఎస్సై తులసి రామ్, జడ్పిటిసి వనుము వెంకట సుబ్బారావు, స్థానిక నాయకులు, గుబ్బల ఏసు రాజు పరిశీలించారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య విధి విధానాలు ఖచ్చితంగా అమలు కావాలి

**విజయవాడ,మే16,ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్య,ఆరోగ్య రంగం పరంగా రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులకనుగుణంగా ప్రభుత్వం ఆస్పత్రుల్లో సేవలు, సౌకర్యాలు మెరుగుపడాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశిస్తున్నారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని అన్నారు.వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వచి ్చనప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రులు తీరులో గణనీయమైన మార్పులొచ్చాయనే విషయాన్ని నిరూపించేలా ఉండాలని మంత్రి



వైద్యాధికారులకు సూచించారు.మంగళవారం ఎపిఐఐసీ టవర్స్‌లోని వైద్య ఆరోగ్య టవర్స్‌లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రిలోకి అడుగుపెట్టగానే రోగికి తాను పొందబోయే సౌకర్యాలను గురించి నాలుగైదు ప్రాధాన్యంశాల పోస్టర్లును ప్రతి ఆస్పత్రిలో ప్రదర్శించేలా చూడాలని మంత్రి సూచించారు.ఇంతకు ముందెన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్యరంగానికి ఇస్తున్న ప్రాధాన్యం,కేటాయిస్తున్న నిధులు,సిబ్బంది నియామకం వంటి వాటి విషయంలో ఒక చరిత్ర సృష్టించారన్నారు. ఇది అందరూ గుర్తెరిగేలా ఈ పోస్టర్లును ఏర్పాటు చేయాల్సిన అవసరముందరి మంత్రి రజిని తెలిపారు. రోగి ఆస్పత్రికి వచ్చినప్పటి నుంచి ఇంటికి వెళ్ళే వరకు పూర్తి ఆరోగ్యంతో,సుఖ సంతోషంతో,తాను మంచి సేవలు పొందానన్న సంతృప్తితో వెళ్ళేలా చూడాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య శాఖపై ఉందని ఆమె స్పష్టం చేసారు.పారిశుద్ధ్యం,పరిపాలన, ఆస్పత్రుల నిర్వహణ, రోగులకు బలవర్ధకమైన ఆహారం పంపిణీ ఇవన్ని సరిగా అమలవుతున్నదీ,లేనిది అధికారులు తరచు చూడాలని మంత్రి ఆదేశించారు.



# పెరిగిన ఉష్ణోగ్రతలతో దగ్ధమైన వరి కుప్పలు

## 24 ఎకరాల్లో సాగైన పంట - అగ్నిమాపక అధికారులు ప్రయత్నించినా దక్కని ఫలితం

**పోలవరం ప్రభాతవార్త** :అవును..రైతన్నల కష్టంతో ఆకలి తీర్చుకున్నాడు భగభగ మండే భనుడు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 30 ఎకరాలలో 20 వరి కుప్పలు 8 సోలార్ల్, మొటర్లు పూర్తిగా కాలిపోయాయి,రోజురోజుకీ పెరిగిపోతోన్న ఉష్ణోగ్రతల కరణంగా ఒక వైపు ఇలా రైతన్నలు తల్లడిల్లి పోతున్నారు.ఆరు గాలం చేసిన శ్రమ అగ్నికి ఆహుతి అయింది. పోలవరం మండలం కొత్త పట్టిసీమ పరిధిలోని మంగపతి బోదు కెనాల్ దిగువన ఉన్న పోసిందొడ్డి కమ్ చెరువు పుంత పల్లపు బాడవ ప్రాంతంలో పొల్లాల్లో మంగళవారం మిట్ట మధ్యహ్నం 12 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగింది.అయితే ఆసమయంలో రైతులు ఆ ప్రాంతంలో ఉన్నప్పటికి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో మంటలు నిలుపుదల చెయలేక పోయారు.

కళ్ళ ముందే వరి కుప్పలు కాలిపోతున్న ఏమి చేయలేని పరిస్థితి నెలకుందని రైతులు రంభ సరభయ్య,కడియం సూరయ్య,పూడి వెంకట్రావు,తోట సత్యనారాయణ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతు భరోసా కేంద్రాలు నుండి ఒక్క అధికారి కూడా వరిని చూడడాని రావడం లేదని,రైస్ మిల్ ్స వద్దకు తీసుకుని వెళితే వారు దాన్యాని దిగుమతి చేసుకోవడం లేదని,మీకు ఫోన్ చేసిన ఫోన్ తీయ్యడం లేదని మీ వల్ల ఇంద ఆనార ్ధం జరిగింని ఆగ్రికల్చర్ ఏవో పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయం పై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునే సరికి పొలాలు అగ్నికి ఆహుతి అయిపోయాయి.ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు ని వివరణ కోరగా దగ్నమైన వరికుప్పలకు నష్టపరిహారం అప్పడే చెప్పలేమన్నారు.

కానీ సూమారు 70 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నష్టపోయినట్లు ప్రధమిక అంచనా వేశామని చెప్పారు.ఆర్డీవో ఝూనీ ్స రాణి,ఏడి బుచ్చిబాబు, డిఎస్పి ఏ శ్రీనివాసులు,సిఐ విజయ్‌బాబు,ఎస్సై ్స ఎన్,ఎన్ పవన్ కుమార్,ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి,డిప్యూటి తాహసీల్దార్ రమేష్,మైగాపుల దుర్గాప్రసాద్ ఉన్నారు.

# పేదల భూపంపిణీకి పకడ్బందీగా చర్యలు

## ఆర్ -5 జోన్ పరిధిలో 18న భూములు పంపిణీ చేయనున్న సిఎం జగన్

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పరిధిలో పేదలకు భూములను పంపిణీ చేసేందుకు సత్వరం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది,సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఆర్-5 జోన్‌లో యుద్ధప్రతిపాదికన అధికారులు చర్యలు చేపట్టారు.నిర్దిష్ట వ్యవధిలో అక్కడ లేఅవుట్లు వేసి, లబ్దిదారులకు స్థలాలు అందించడం కీలకంగా తీసుకోవాని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ విషయంలో ఎవ్వరు ఎటువంటి అటంకాలు కలిగించినా,మనం అనుకున్నట్లుగా ముందుకు వెళ్ళిపోవాలని సీఎం జగన్ అధికారులకు స్పష్టం చేసారు.మనం పేదల కోసం భూములు ఇవ్వాలనే ఒక లక్ష్యంతో ఉన్నామన్నారు.ఎట్టి పరిస్థితుల్లో ఈ విషయంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందిగా చేయాలన్నారు.అమరావతి ఆర్-5 జోన్‌లో ఇతర ప్రాంతాల పేదలకు ఇళ్ళ స్థలాల పంపిణీకి రాష్ట్రప్రభుత్వం సిద్ధమవుతుంది.ఈ నెల 18న ఈ భూములను పేదలకు పంపిణీ చేయాలని ఆదేశించింది.ఎన్టీఆర్, గుంటూరు



జిల్లాల్లోని 1402.58 ఎకరాలలో భూపంపిణీ ఏర్పాట్లు చేస్తున్నారు. నిడమ ర్రు, కృష్ణాయపాలెం, నవు లూరు, ఐనవోలు,మందడం, కురగల్లు, యర్ర బాలెం, పిచ్చుకల పాలెం, బోరుపాలెం నెక్కల్లు, అనంతవరం ప్రాంతాల్లో లేఅవుట్లు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 25 లేఅవుట్లలో అభి వృద్ధి పనులను చేపట్ ్టరు.ఈ పంపిణీ ద్వారా 50,004 మంది లబ్దిదారులకు ప్రయోజనం లభిస్తుంది.సీఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది,దీనిపై అమరావతి రాజధాని రైతుల పేరిట కొంత మంది ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.అమరావతిలో ఇళ్ళ స్థలాలు పేదలకు కేటాయించడం వలన సామాజిక సమతుల్యత దెబ్బతింటుందనే దిశలో వారు వాదన చేసారు.ఈ భూములను పేదలకు పంచకుండా మధ్యంత ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టును కోరారు.అయితే హైకోర్టు ఒక పర్యాయం ప్రభుత్వానికి అప్పగించిన భూమిలో తరచు జోక్యం చేసుకోవడాన్ని ప్రశ్నించింది.సీఆర్డీఏకి అప్పగించిన తరువాత భూముల విషయంలో నిర్ణయాధికారం ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించింది,ఇటీవలే రైతుల పిటిషన్ కొట్టివేసింది. అమరావతి భూముల్లో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.హైకోర్టు తీర్పుకు లోబడి ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ జరగాలని ఆదేశించింది.దీనిపై రైతులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.హైకోర్టు ఉత్తర్వ్యులుపై స్టే ఇవ్వాలని కోరారు.అయితే సుప్రీం కోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించింది.రాజధాని భూముల్లో ఇళ్ళ స్థలాలు ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించింది.అన్ని సమయాల్లో ప్రభుత్వ నిర్ణయాలను కాదనలేమని వా ్యఖ్యానింది.కేసును ఇప్పటికే విచారణలో ఉన్న అమరావతి రాజధాని పిటిషన్లు పరిధిలో చేర్చాలని ఆదేశించింది.ఈ పరిణామాల నడుమ సీఎం జగన్ కీలకాదేశాల నడుమ అమరావతిలో ఇళ్ళ స్థలాల కేటాయింపుకు కలెక్టర్ల యంత్రాంగం వేగంగా పనులను చేపట్టింది.

# కేంద్ర పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి



సికిందరాబాద్‌లో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

● కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 16, ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సికిందరాబాద్ ఎస్.వి.ఐటీ, ఆడిటోరియంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో రోజ్‌గార్ మేళా నిర్వహించగా 71వేలమంది అభ్యర్థులకు నియామకపత్రాలను అందజేస్తున్నారు. శతాబ్ది స్వతంత్ర వేడుకలు జరుపుకునే సమయానికి భారత్ విశ్వగురు స్థానంలో ఉండాలన్నదే ప్రధాని మోదీ ఆకాంక్ష అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉద్యోగపర్వల్లో ఎలా అవకతవకలు జరుగుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో కేంద్రంలో అనేకరంగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. దాంతో మోదీ ప్రభుత్వం పోస్టల్ సెక్టార్‌పై దృష్టి పెట్టిందన్నారు. మన్‌కీబాత్ ద్వారా ఆల్ ఇండియా రేడియోకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. ఉద్యోగాల భర్తీ మిషన్ మోడ్‌లో భారత ప్రభుత్వం చేపట్టిందన్నారు. 4 నెలల క్రితం 10 లక్షలకు పైగా ఉద్యోగాలు అందించే కార్యక్రమం మొదలు పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మహాంకాళి జిల్లా బీజేపి అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, రాంగోపాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర, ప్రాజెక్ట్ అధికారి జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలీసెట్-2023 పరీక్ష

## 296 కేంద్రాలు ఏర్పాటు..

## 1,05,656 మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలీసెట్-2023 పరీక్ష నేడు(బుధవారం) నిర్వహించనున్నారు. పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 1,05,656 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష నిర్వహణ కోసం రాష్ట్రంలో 296 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 సంవత్సరాల ఇంజినీరింగ్ కోర్సులతోపాటు.. నాన్ ఇంజినీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలను పాలీసెట్ ద్వారా చేపట్టనున్న సంగతి తెలిసిందే. 10వ తరగతి పరీక్షలు రాసిన వారు, ఇప్పటికే ఎస్ఎస్‌సీ పాసైన వారు కూడా అర్హులని పేర్కొన్నారు. పరీక్ష కోసం రాష్ట్రంలో 1,05,656 మంది దరఖాస్తు చేసు కున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ఎంపీసీలో 83,210 మంది ఉండగా.. బైపీసీలో 22,446 మంది దరఖాస్తు చేసుకున్నారు.

పరీక్షను ఉదయం 11 గంటగల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు. ఉదయం 10 గంటల నుంచే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించనున్నారు. విద్యార్థులు బ్లాక్ పెన్సిల్ లేదా.. బ్లూ,బ్లాక్ బాల్‌పెన్‌ను తీసుకొచ్చుకోవాలని సూచించారు. ఓఎంఆర్ షీట్‌ను రెండు వైపుల జాగ్రత్తగా భర్తీ చేసి సంతకం చేయాలని సూచిం చారు. పరీక్ష అనంతరం 10 రోజుల్లో ఫలితాలను వెల్లడించనున్నారు.

విద్యార్థులు తమ పరీక్షా కేంద్రానికి గుర్తించడానికి ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎస్‌బీటెట్ టీఎస్ యాప్‌ని డౌన్‌లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్‌కై పాలీసెట్ ఎగ్జామ్ సెంటర్ లోకేటర్‌ని తెర,ఇ హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేసి సెర్చ్ బటన్ క్లిక్ చేస్తే వెంటనే పరీక్షా కేంద్రం కోడ్, విద్యార్థి పేరు, సెంటర్ చిరునామా ప్రదర్శితమవుతాయని అధికారులు తెలిపారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా విద్యార్థి తాను ఉన్నచోటు నుంచి పరీక్షా కేంద్రం దూరాన్ని తక్షణమే యాక్సెస్ చేయవచ్చని పాలీసెట్ అధికారులు స్పష్టం చేశారు.

# 25 నియోజకవర్గాల్లో సంత్ సేవాలాల్ గిరిజన భవనాలు

- 2 కోట్ల వ్యయంతో నిర్మాణం
- అచ్చంపేటకు అదనంగా మరో కోటి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు: మంత్రి సత్యవతిరాథోడ్



లబ్ధిదారులకు యూనిట్లు అందజేస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలో గిరిజనులకు ఒక స్వర్ణయుగమని గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మంగళవారం మంత్రి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూర్, గిరిజన తండాల్లో పర్యటించి 85.5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు సీటీడీఎ ద్వారా చెంచుల జీవనోపాధికై 250 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.1లక్ష విలువచేసే యూనిట్లను, ఆర్.డి.టీ ద్వారా 250 కుటుంబాలకు రూ.1లక్ష విలువ చేసే యూనిట్లను అందించారు. మన్ననూర్‌లో చెంచులక్ష్మీ రెస్టారెంట్, గిరిజనాభివృద్ధి శాఖ ద్వారా రూ.90లక్షల వ్యయంతో నిర్మించిన వ్యాధి నిర్ధారణ కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. చెంచులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసిన మంత్రి జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

అనంతరం షెడ్యూల్డ్ ట్రైబల్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.2.25 కోట్ల అంచనాలతో చెంచు పల్గు తాండ నుంచి లక్ష్మాపూర్ వరకు 2.4 కిలో మీటర్ల బీటీ రోడ్డు, లక్ష్మాపూర్ నుంచి శంకరయ్య గుట్ట తాండకు రూ.105 లక్షలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. లంబాడీ మహిళలతో కలిసి నృత్యం చేసి ఉత్సాహ పరిచారు. జాజాల తాండ వరకు బీటీ రోడ్డుకు రూ.120లక్షలు, సర్వారెడ్డిపల్లి తాండకు రూ.175లక్షలు, దాస్య తాండకు రూ.105లక్షలు, గుట్టమీద తాండకు రూ.70లక్షలు, రెసిడెన్షియల్ స్కూల్‌కు రూ.500లక్షలచే చేపట్టే పనులకు శంకుస్థాపనలు చేపట్టారు. చెంచుల స్వయం ఉపాధి వారి ఆర్థిక సాధికారిత కొరకు అమరగిరి ఫిష్ స్టోరేజ్ యూనిట్‌కు రూ.35లక్షలు, ఎల్మూర్ షిఫ్ స్టోరేజ్ యూనిట్‌కు రూ.35లక్షలు, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్‌కు రూ.5.5లక్షలు, హాని యూనిట్‌కు రూ.2.70లక్షలు విలువ చేసే యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం అచ్చంపేట శ్యాం ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ 9 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర పరిపాలన స్వర్ణయుగం లాంటిందన్నారు.

25 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గంలో రూ.2కోట్ల వ్యయంతో సేవాలాల్ గిరిజన భవనాలు నిర్మించేందుకు మంజూరు చేశారని, 1976 నుంచి 2023 వరకు గిరిజన రిజర్వేషన్‌పై సమీక్ష నిర్వహించలేదని, తెలంగాణ ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్‌ను 6 నుంచి 10శాతానికి పెంచిందని తెలిపారు. గురుకుల పాఠశాలలకు 240 కోట్లు, ప్రతి యూనివర్సిటీలో హాస్టల్ వసతులకు 140 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక శాసన సభ్యుల అభ్యర్థన మేరకు అచ్చంపేట సేవాలాల్ భవనానికి అదనంగా రూ.మరో కోటి రూ॥లు, మద్ది మడుగు ఆంజనేయస్వామి దేవస్థానం దగ్గర భక్తుల సత్రం కొరకు కొటి రూ॥లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ ఈ రోజు శంకుస్థాపన చేసిన పనుల్లో నాణ్యత లోపం లేకుండా దగ్గరుండి పూర్తి చేయిస్తానన్నారు.

వచ్చే నెలలో ముఖ్యమంత్రి అచ్చంపేట నియోజకవర్గానికి వస్తారని, ఉమామహేశ్వరం రిజర్వాయర్, నిరంజన్ షావలి రిజర్వాయర్ ప్రాజెక్టులు మంజూరు చేయించి శంకుస్థాపనలు చేయిస్తామన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క వర్గానికి సంబంధించిన అవసరాలు, వారి ఆర్థిక సాధికారిత కొరకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అచ్చంపేట శాసన సభ్యులు తన నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. అదనపు కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో 14500 మంది చెంచులు నివసిస్తున్నారని, వారి ఆరోగ్య, విద్య, ఆర్థికాభివృద్ధికి అన్ని రకాలైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. సమావేశంలో గిరిజన శాఖ సంయుక్త కార్యదర్శి సర్వేశ్వర రెడ్డి, సీఈ జ్యోతి, మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మాగౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మార్కెటింగ్ చైర్మన్ బి.అరుణ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



నీరా సేవిస్తున్న ఎపి మంత్రి జోగి రమేష్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, హీరో సుమన్

# నీరా కేఫ్ సందర్శించిన ఎపి మంత్రి జోగి రమేష్

**హైదరాబాద్, మే 16,ప్రభాతవార్త:** నీరాలో ఎన్నో ఔషధ గుణాలున్నాయని.. శాస్త్రీయంగానూ ఇది నిరూపితమైందని ఏపీ మంత్రి జోగి రమేష్, సినీ హీరో సుమన్ అన్నారు. నెక్లెస్‌రోడ్‌లో ఇటీవల ప్రారంభమైన నీరా కేఫ్‌ను తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి జోగి రమేష్ ,సుమన్ పరిశీలించారు. నీరా విక్రయం గురించి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వివరించారు. నీరా తాగి అక్కడ విక్రయిస్తున్న తినుబండారాల రుచి చూశారు. నీరా కేఫ్ స్టాళ్లతో పాటు పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోటింగ్ గురించి తెలుసుకున్నారు. వేదాల్లోనూ నీరా గురించి ప్రస్తావన ఉందని, కాల క్రమంలో నీరా గురించి తప్పుడు ప్రచారం జరిగిందని మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, జోగి రమేష్ అన్నారు. గీత కార్మికులను ఆదుకునే విధంగా నీరా పాలసీని ప్రభుత్వం తీసుకువచ్చినట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నీరా కేఫ్‌లను ఏపీలోనూ ఏర్పాటు చేసే విషయాన్ని సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్తానని ఏపీమంత్రి జోగిరమేష్ తెలిపారు.

# బెంగాల్‌లో అదృశ్యమైన యువతి హైదరాబాద్‌లో పట్టివేత

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర దినాజ్‌పూర్‌లో ట్యూషన్ నిమిత్తం ఇంటి నుంచి వెళ్లిన జోహరా ఖాతుం (20) అనే యువతి కనిపించకుండా పోయిన ఉదంతం 15 నెలల తరువాత సుఖాంతమయ్యింది. గత ఏడాది ఫిబ్రవరి నెల 25వ తేదీన ఈ యువతి కనిపించకుండా పోతే దీనిపై ఆమె తల్లిదండ్రులు హేమతాబాద్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ కుమార్తెను ఝార్కండ్‌కు చెందిన అష్రఫ్ అన్సారి అనే యువకుడు కిడ్నాప్ చేసినట్లు వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై హేమతాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టసాగారు. కాగా దీనిపై మనుషుల అక్రమ రవాణా కోణం వుండే వీలుంటుందన్న నేపథ్యంలో రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అప్రమత్తమయ్యింది. అనంతరం ఆ యువతి మిస్సింగ్ కేసుకు సంబంధించిన వివరాలను సేకరించి, దీనిపై నెలకొన్న మిస్టరీని ఛేధించేందుకు సైబరాబాద్ పోలీసులతో కలిసి నిఘా వుంచగా ఆమె నార్సింగిలో వుంటున్నట్లు తేలింది. దీంతో ఆ యువతి ఆచూకీని పక్కా తెలుసుకున్న మహిళా భద్రతా విభాగం, సైబరాబాద్ పోలీసులు మంగళవారం ఆమెవున్నచోట దాడిచేసి యువతిని అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో ఆ యువతిని కిడ్నాప్ చేసినట్లుగా చెబుతున్న అష్రఫ్ అన్సారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆ యువతితో పాటు అష్రఫ్ అన్సారిని పశ్చిమ బెంగాల్ పోలీసులకు అప్పగించా రు. మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి శిఖా గోయల్ నేతృత్వంలో ఈ ఆపరేషన్ జరిగింది.

# పూర్తిస్థాయి అటవీ సంరక్షణ ప్రధాన అధికారిగా ఆర్ఎం డోబ్రియాల్

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి, అటవీ దళాల అధిపతిగా రాకేష్ మోహన్ డోబ్రియాల్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత యేడాది ఫిబ్రవరిలో అప్పటి ప్రధాన అధికారి పదవి విరమణ అనంతరం డోబ్రియాల్‌కు పిసిసిఎఫ్‌గా పూర్తి అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. తాజాగా పూర్తిస్థాయి అటవీ సంరక్షణ ప్రధాన అధికారిగా ఆయననే కొనసాగిస్తూ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం అరణ్యభవన్‌లో ఆర్ఎండి డోబ్రియాల్ బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి కెసిఆర్, అటవీ, పర్యావరణశాఖ మంత్రి ఇంద్రకరణరెడ్డి, డోబ్రియాల్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతకు అనుగుణంగా హరిత తెలంగాణ సాధనకు అటవీశాఖ అధికారులు సిబ్బంది పనిచేస్తామన్నారు. కాగా తెలంగాణ అటవీ సంరక్షణ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని మర్యాద పూర్వకంగా సచివాలయంలో కలిసారు.

# నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలి

## క్షేత్రస్థాయిలో అనుమానం వచ్చిన విత్తనాల నమూనాలను వెంటనే పరీక్షించాలి

## విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి నిరంజన్‌రెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, మే 16, ప్రభాతవార్త:** రైతుల ప్రయోజనాలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, రాష్ట్రంలో ఎక్కడా నకిలీ విత్తనాలు చెలామణి కాకుండా అరికట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుండి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, డిజిపి అంజనీకుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఉన్నతాధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లు, పటలీస్ కమిషనర్లు, ఎస్పీలు, వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల విధానాలతో వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ప్రణాళికతో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించాలన్నారు. తెలంగాణలో ఉన్న విత్తన్న ఉత్పత్తి పరిశ్రమకు ఇబ్బంది కలగకుండా నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని, నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి నిఘా పెంచాలని మంత్రి తెలిపారు. వానాకాలం పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ద చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదన్నారు. నకిలీ విత్తనాల తయారీదారులు, వాటి విక్రేతలను గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలన్నారు.

# ఇంటికి నిప్పు పెట్టి తల్లిని హతమార్చే యత్నం

## ఆమె లేకపోవడంతో తప్పిన ప్రాణాపాయం

## నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు

**నిజామాబాద్, మే 16, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లా బీర్కూర్‌లో దారుణం చోటుచేసుకుంది. కన్నతల్లిని హతమార్చాలని పకడ్బందీ వ్యూహంతో బయట గొళ్లెంపెట్టి ఇంటికి నిప్పు పెట్టాడు ఆమె కుమారుడు. అయితే అదృష్టవశాత్తు ఆమె బట్టలు ఉతకడానికి బయటకువెళ్లడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకోగలిగింది. దీనికి సంబంధించి పోలీసులు, స్థానికులు ఇచ్చిన సమాచారం ప్రకారం బీర్కూరులో చంద్రవ్వ అనే మహిళ నివాసం ఉంటోంది. ఆమెకు అశోక్ అనే కుమారుడు ఉన్నాడు. ఇతనికి వివాహం కూడా అయ్యింది. ఇతను భార్యతో పాటు హైదరాబాద్‌లో నివాసం ఉంటూ ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు. అయితే తల్లి చంద్రవ్వకు, కుమారుడు అశోక్‌కు మధ్య గత కొంతకాలంగా గొడవలు ఉన్నాయి. దీనితో ఇద్దరూ మాట్లాడుకోవడం మానివేశారు. దీనితో కుమారుడు ఎక్కువగా ఇంటికి వచ్చేవాడు కాదు. ఒకటి రెండు సార్లు వచ్చినా తల్లితో గొడవ పడి వెళ్లడం జరిగేది. పలుమార్లు ఆమెపై దాడి కూడా చేశాడు. తల్లి మీద పగ పెంచుకున్న అశోక్ ఆమెను ఎలాగైనా అంతమొందించాలని కుట్ర పన్నాడు. ఇందులో భాగంగా అశోక్ రెండు రోజుల క్రితం బీర్కూరు వచ్చాడు. సమయం కోసం వేచి చూసి తల్లి హతమార్చాలని ప్రయత్నాలు ప్రారంభించాడు. మంగళవారం చంద్రవ్వ బట్టలు ఉతకడానికి బయటకు వెళ్లింది. తల్లి ఇంట్లోనే ఉందని భావించిన అశోక్ బయట గొళ్లెం పెట్టి ఇంటికి నిప్పంటించి పారిపోయాడు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించి అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపుచేశారు. బట్టలు ఉతికేందుకు వెళ్లిన చంద్రవ్వ అక్కడికి చేరుకుని తన కుమారుడు తనను చంపడానికే ఇంటికి నిప్పంచాడని పోలీసులకు తెలిపింది. పరారీలో ఉన్న అశోక్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. కన్నతల్లినే చంపడానికి ప్రయత్నించడం, ఇంటికి నిప్పంటించడం స్థానికంగా సంచలనం కలిగించింది. పలుమార్లు తల్లికుమారుడు ఘర్షణ పడేవారని, అనేకసందర్భాల్లో తల్లిపై దాడిచేసి గాయపరిచాడని స్థానికులు వివరిస్తున్నారు.

# ఎయిర్‌పోర్ట్ మెట్రో నిర్మాణానికి టెండర్ల ఆహ్వానం



**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణానికి హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) టెండర్లు ఆహ్వానించింది. బుధవారం నుంచి బిడ్డింగ్ పత్రాలను జారీ చేయనున్నట్లు హెచ్ఏఎంఎల్ వెల్లడించింది. బిడ్డింగ్‌కు జులై 5 వరకు గడువు విధించింది. మెట్రో కాంట్రాక్ట్ విలువ రూ.5,688 కోట్లుగా నిర్ధరించింది. ఎంపికైన కాంట్రాక్టర్ మెట్రో రైలు వ్యవస్థకు అవసరమైన ఎలివేటెడ్ వయాడక్ట్, భూగర్భ పనులు, మెట్రో స్టేషన్లు, ట్రాక్ పనులు, ఎలక్ట్రికల్ మెకానికల్ పనులు, రైలు బోగీలు, ఎలక్ట్రిక్ ట్రాక్షన్, విద్యుత్ సరఫరా సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్స్, రైలు నియంత్రణ వ్యవస్థలు, ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ గేట్లు మెదలైనవి పూర్తిచేయాల్సి ఉంటుందని మెట్రో ఎండి ఎన్వీయస్‌రెడ్డి అన్నారు. ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే తదితర పనులు ప్రాథమిక పనులన్నీ పూర్తయ్యాయని తెలిపారు. భూసామర్థ్య పరీక్షల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఎయిర్ పోర్టు మెట్రో కోసం చేపట్టిన కొత్త సర్వే ప్రకారం రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుండి ఎయిర్‌పోర్టు టెర్మినల్ స్టేషన్‌ల నడుమ మొత్తం దూరం 31 కి.మీ ఉంటుంది. ఇందులో ఆకాశమార్గం 29.3 కి.మీ, అండర్‌గ్రౌండ్‌లో 1.7 కి.మీ పొడవున పనులు జరుగుతాయి. కాగా విమానాశ్రయం టెర్మినల్‌కు అనుకొని ఒక భూగర్భ మెట్రో స్టేషన్‌తో కలిపి మొత్తం 9 స్టేషన్లు ఉంటాయి.

ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవసరమైన ఈపిసి టెండర్ డాక్యుమెంట్లను తయారు చేసేందుకు జనరల్ ఇంజినీరింగ్ కన్సల్టెంగ్‌గా సిస్ట్రా, రైట్స్ డీబి ఇంజినీరింగ్ సంస్థల కన్సార్టియంను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. జనరల్ కన్సల్టెంట్ ఎంపిక కోసం మొత్తం 5 అంతర్జాతీయ కన్సార్టియంలు పోటీ పడగా వాటి సాంకేతిక సామర్థ్యం, అనుభవం పరిగణనలోకి తీసుకుని కన్సార్టియంను ఎంపిక చేశారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణంలో పలు విభాగాల్లో నిష్ణాతులైన 18 మంది ఇంజినీరింగ్ నిపుణులు, క్షేత్రస్థాయిలో మరో 70 మంది సీనియర్ ఇంజినీర్లు తదితర సిబ్బందిని కన్సార్టియం సమకూర్చుతుంది. ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ వెంటనే తన పనిని ప్రారంభిస్తుందని ఎన్వీయస్‌రెడ్డి తెలిపారు. విమానాశ్రయం మెట్రో కారిడార్‌కు సమీపంలో అనేక వాణిజ్య బహుళంతస్తుల భవనాల నిర్మాణం పెద్దఎత్తున జరుగుతోందని ఎన్వీయస్‌రెడ్డి అన్నారు.

# రేపు ఎడ్‌సెట్-2023 పరీక్ష

## రెండు రాష్ట్రాల నుంచి 31,725 మంది దరఖాస్తు

## ఎపి, టిఎస్‌లో 49 కేంద్రాల్లో పరీక్ష

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీఈడీ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023 పరీక్షను రేపు(గురువారం) నిర్వహించనున్నారు. ఒకే రోజు మూడు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్టు ఎడ్‌సెట్-2023 అధికారులు తెలిపారు. ఎడ్‌సెట్-2023కి 31,725 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం తెలంగాణ, ఏపీలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూల్, విజయవాడలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. పరీక్షను గురువారం ఒక్క రోజే మూడు సెషన్స్‌లో నిర్వహించనున్నారు.

మొదటి సెషన్‌ను ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ సెషన్‌లో 10,565 మంది పరీక్షకు హాజరు కానున్నారు. రెండో సెషన్‌ను మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2.30 గంటల వరకు నిర్వహిస్తారు. సెకండ్ సెషన్‌కు 10,584 మంది హాజరవుతారు. ఇక మూడో సెషన్‌ను సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహిస్తారు. 3వ సెషన్‌కు 10,576 మంది హాజరు కానున్నారు.

పరీక్షా కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నట్టు తెలిపారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమన్నారు. అభ్యర్థులు కోవిడ్-19 నిబంధనలను తప్పకుండా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు తప్పకుండా మాస్క్ ధరించి రావాలన్నారు.

# 44వేల టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలి



నిరుద్యోగ ఉపాధ్యాయలతో విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య

## లేదంటే పాఠశాలలకు తాళాలు వేస్తాం

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని చేయాలని, లేని పక్షంలో పాఠశాలలకు తాళాలు వేస్తామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వం పేద కులాలైన ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో మంగళవారం వందలాది మంది నిరుద్యోగ ఉపాధ్యాయులు సైఫాబాద్‌లోని పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన సందర్భంగా ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి జెఎసి చైర్మన్ నీల వెంకటేష్, సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ నాయకత్వం వహించారు. ఆర్.కృష్ణయ్య మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 24 వేల టీచర్ పోస్టులు, ఎయిడెడ్ పాఠశాలల్లో 5 వేలు, ఆదర్శ పాఠవాలల్లో రెండు వేలు, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో 1500 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇవి గాక ప్రభుత్వ పాఠశాలల్లో 4 వేలు కంప్యూటర్ టీచర్ పోస్టులు, 10 వేలు పిఇటి పోస్టులు, 5 వేలు ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్ పోస్టులు, 3 వేలు లైబ్రేరియన్ పోస్టులు, 4 వేలు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 10 వేలు అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున ఖాళీగా పోస్టులు ఉంటే ప్రభుత్వం భర్తీ చేయకుండా ఇటు లక్షలాది మంది విద్యార్థులు, అటు నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్నదని ఆయన ఆరోపించారు. ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ప్రభుత్వం విద్య వ్యవస్థను పటిష్టంగా అమలు చేయకుండా రౌడిలు, గుండాలు, భూకబ్జాదారులు, కాంట్రాక్టర్లు, దోపిడీ దారులకు ప్రాధాన్యత ఇస్తున్నదని, దీంతో విద్యా వ్యవస్థ నాశనం అవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది ఎమ్మెల్యేలు, ఐఎఎస్‌లు, ఐపిఎస్ అధికారులు కబ్జాలకు ఎగబడ్డారని, వేల కోట్లు సంపాదనే లక్ష్యంగా ఉన్నారని, వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. 937 మంది కస్తూర్బాగాంధీ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని, వారికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని కోరారు. పై డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని చెప్పారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే పాఠశాలలకు తాళాలు వేస్తామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈ ముట్టడిలో బిసి నేతలు సి.రాజేందర్, వేముల రామకృష్ణ, అనంతయ్య, భూపేశ్‌సాగర్, నిఖిల్, పటేల్, నాని, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్‌నగర్‌లో దారుణం..

# భార్యను రాడ్‌తో కొట్టిచంపి.. చున్నీతో ఉరేసుకున్నాడు



జనార్దన్, ప్రేమలత(ఫైల్)

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), మే 16, ప్రభాతవార్త:** ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. కట్టుకున్నవాడే కాలయముడయ్యాడు. భార్యను రాడ్‌తో కొట్టిచంపి, అతను చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం .. ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎల్లారెడ్డిగూడ అమీర్‌పేటలో ఎర్ర జనార్దన్ (40) అతని భార్య ప్రేమలత (35)లు నివాసం ఉంటున్నారు. 2004లో వీరికి వివాహం జరిగింది. జనార్దన్ కూలి పని చేస్తుండగా, ప్రేమలత ప్రైవేట్‌జాబ్ చేస్తున్నది. వీరికి ఒక బాబు, ఒక పాప ఉన్నా రు. జనార్దన్ తాగుడుకు అలవాటు పడ్డాడు. తరుచుగా ఇద్దరి మధ్య గొడవ జరుగుతూ ఉండేది. సోమవారం ప్రేమలత తల్లిదండ్రుల వివాహ దినోత్సవం సందర్భంగా తూంకుంట, మల్కాజగిరి వెళ్లి రాత్రికి ఇంటికి వచ్చింది. అనంతరం ఇంటి లోపల జనార్దన్ గడియపెట్టుకొని తన భార్య ప్రేమలతని రాడ్‌తో కొట్టిచంపి, అతను చున్నీతో ఉరి వేసుకొని ఆత్మ చేసుకున్నాడని పోలీసులు తెలి పారు. ఈ మేరకు ఎస్సార్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# అభిషేక్‌కు చెప్పి మరీ సిక్స్‌కొట్టా!

## ఐపిఎల్‌లో సెంచరీ హీరో శుభ్‌మన్‌గిల్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఎస్‌ఆర్‌హెచ్‌తోజరిగిన మ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్ 58 బంతుల్లో 13 ఫోర్లుసిక్స్‌లో 101 పరుగులుచేసాడు. సెంచరీ నమోదుచేసిన గిల్‌కుఐపిఎల్‌లో ఇదే తొలిశతకం. తన సెంచరీతో గుజరాత్ విజయంలో కీలకపాత్రపోషించిన గిల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. అవార్డు అందుకున్న సమయంలో తన ఇన్నింగ్స్‌పై గిల్ కొన్ని కామెంట్స్‌చేసాడు. ఎస్సార్‌హెచ్ టీమ్‌తో మ్యాచ్ ఆడితే తనకు పూనకాలు వస్తాయన్నాడు. సన్‌రైజర్స్‌తోనే ఐపిఎల్ అరంగేట్రం చేసిన తాను ఇపుడు సెంచరీకూడా అందుకున్నట్లు తెలిపాడు. భవిష్యత్తులో మరిన్ని సెంచరీలుచేస్తానన్నాడు. అభిషేక్‌శర్మ బౌలింగ్‌లోకొట్టిన సిక్స్ హ్యాపీ అనిపించింది. ఎందుకంటే ఆతనికి ముందే చెప్పాను. నువు బౌలింగ్‌చేస్తే సిక్స్‌కొడతానని చెప్పినట్లే సిక్స్ కొట్టాను. దేశవాళీ క్రికెట్‌లో అభిషేక్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ పంజాబ్‌కుఓపెనర్లుగా ఉంటారు. ఈ చనువుతోనే గిల్ ఈ వ్యాఖ్యలుచేసాడు. తనకు సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లి ఆరాధ్య క్రికెటర్లని చెప్పినగిల్ వారివల్లనే తానుక్రికెటర్ అయ్యానన్నాడు. తనకు క్రికెట్ అర్థమైనప్పటినుంచి కోహ్లి నాకు హీరో అన్నాడు. ఆటపై ఆతడికి ఉన్న పిచ్చి, అంకితభావం, ఎనర్జీ నన్ను చాలా ప్రోత్సహించాయన్నాడు. ఆటపై ఎంతో మక్కువచూపేలా చేసాయని శుభ్‌మన్‌గిల్‌చెప్పాడు.

ఆట



## అర్జున్ టెండూల్కర్‌కు
# కుక్కకాటు

**ముంబయి:** ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ ప్లేయర్ సచిన్‌తనయుడు అర్జున్ టెండూల్కర్‌ను కుక్కకరిచిందని తెలిపాడు. లక్నోసూపర్‌ఘెయింట్స్ ఒచుకున్న ఒక విడియోలోనే ఈ ఆసక్తికర సమాచారం వెల్లడి అయింది. యుధ్వీర్‌సింగ్; మోసిన్‌ఖాన్‌తో మాట్లాడుతూ అర్జున్ టెండూల్కర్ తనను కుక్కకరిచిన విషయం బయటపెట్టాడు. ఎలా ఉన్నావ్ అని యుధ్వీర్‌సింగ్ అడగ్గా కుక్కకరిచిందని అర్జున్ వెల్లడించాడు.

దీనితో ఒక్కసారిగా షాక్ అయిన యుధ్వీర్ ఎప్పుడు అని అడిగాడు.

ఒకరోజు ముందు అని అర్జున్ టెండూల్కర్ బదులిచ్చాడు. ఈ విడియో ఇపుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీనితో ఆతని ఫ్యాన్స్ గెట్‌వెల్‌సూన్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

కాగ ఆముంబయి ఇండియన్స్ మ్యాచ్‌తో ఈఐపిఎల్‌లో మంచి ఫామ్‌లోకి రావాలని అర్జున్ తహతహలాడుతున్నాడు. కొన్ని మ్యాచ్‌ల్లో అరంగేట్రంచేసినా ఫామ్‌లో మరింతగా రాణించాల్సిన అవసరం ఎంతో ఉంది.

## ఆరెంజ్ ఆర్మీ పతనానికి
# ఆ ముగ్గురే కారణం!



**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్ ఆరెంజ్ ఆర్మీకి కలిసిరాలేదు. జట్టుసభ్యులు మారినా, కెప్టెన్‌ను మార్చినా, కోట్లఖర్చుతో స్టార్ బ్యాటర్లను కొనుగోలుచేసినా జట్టుతీరు మారలేదు. రెండుసీజన్ల మాదిరిగానే పేలవమైన ప్రదర్శనతో కనీసం ప్లే ఆఫ్స్‌చేరకుండానే నిష్క్రమించింది. 12 మ్యాచుల్లో నాలుగు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో తొమ్మిదోస్థానంలో నిలిచింది. చివరి రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా సన్‌రైజర్స్‌కు మేలు లేదు. వేలంలో స్టార్ ఆటగాళ్లను కొనుగోలుచేసి కోచ్, కెప్టెన్లను మార్చినా ఒక్కడే పదిమ్యాచ్‌ల్లో 12 వికెట్లుతీసాడు.

సులువుగా గెలిచే మ్యాచ్‌ల్లోకూడా ఓడిపోయారు. ఢిల్లీకేపిటల్స్, లక్నోసూపర్‌జెయింట్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో విజయం చివరినిమిషంలో వెనక్కుపోయింది. ఢిల్లీకేపిటల్స్‌తో 145పరుగుల స్వల్పలక్ష్యాన్ని కూడా ఛేదించలేకపోయింది. చేతిలో ఐదు వికెట్లు ఉన్నా చివరి 30 బంతుల్లో 30 పరుగులుచేయలేక ఓటమికి తలవంచింది. ఈమూడు మ్యాచ్‌లు గెలిచి ఉంటే సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్‌రేసులో నిలిచి ఉండేది.

ఆరెంజ్ ఆర్మీ దశమారలేదు. వికెట్‌కీపర్ హెన్రిచ్‌క్లాసెన్ మినహా జట్టులోని ఓవరసీస్ ఆటగాళ్లు విఫలం అయ్యారు. హ్యారీబ్రూక్ పేలవంగా ఆడాడు.

కెకెఆర్‌పై సెంచరీ మినహా ప్రతిమ్యాచ్‌లోను విఫలం అయ్యాడు. కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ కూడా మారలేదు. గ్లెన్‌ఫిలిప్స్‌సైతం ఆకట్టుకోలేదు. ఈ వైఫల్యాలు హెన్రిచ్‌పై ఎఫెక్ట్‌చూపాయి. స్టార్ బ్యాటర్లు రాహుల్‌త్రిపాఠి, మయాంక్ అగర్వాల్‌లవైఫల్యం ఆరెంజ్ ఆర్మీ కొంపముంచింది. బౌలింగ్‌లోకూడా ఏమాత్రం మెరుగుపడలేదు. సాధారణంగానే కనిపించింది. భువనేశ్వర్ మినహా మార్కోజాన్సన్, నటరాజన్; ఉమ్రాన్ మాలిక్, ఫజల్‌హక్, ఫరూఖీలు దారుణంగా విఫలం అయ్యారు. మయాంక్ మార్కెండే

## గుజరాత్ బ్యాటింగ్ ఆర్డర్‌పై కోచ్ సీరియస్

**అహ్మదాబాద్:** గుజరాత్ టైటాన్స్ కోచ్ ఆశిష్‌నెహ్రా ఎస్‌ఆర్‌హెచ్ మ్యాచ్‌లో జట్టు బ్యాటింగ్‌తీరుపైఆగ్రహం వ్యక్తంచేసాడు. మ్యాచ్లఓ గిల్‌సెంచరీచేసినా గుజరాత్ గెలిచినా నెహ్రా మొహంలో మాత్రం సంతోషం కనిపించలేదు. అందుకు కారణం గుజరాత్ టైటాన్స్ బ్యాటింగ్ చివరిలో కుప్పకూలడమేనట. తొలి విన్నింగ్స్ అనంతరం కెప్టెన్ పాండ్యాతో ఆశిష్‌నెహ్రాడగౌట్‌లో నిలిచి సీరియస్‌గా చర్చించడం కనిపించింది. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. వాస్తవానికి ఎస్సార్‌హెచ్‌తో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. సాహా డకౌట్ అయ్యాడు. ఈక్రమంలో గిల్ సాయికిషోర్‌లు వేగంగా ఆడుతో రెండో వికెట్‌కు 14 ఓవర్లలోనే 147 పరుగులు తెచ్చారు. వీరి దూకుడుచూసి గుజరాత్ స్కోరు సులువుగా 220 లేదా 240 మధ్య ముగుస్తుందని అంతా భావించారు. కానీ సీన్ రివర్స్ అయింది. సెంచరీకోసం గిల్ మెల్లగా ఆడటం, అదేసమయంలో చివరి ఆరుఓవర్లలో కేవలం 41పరుగులుమాత్రమేచేసి ఎనిమిది వికెట్లు నష్టపోయింది. అందులో నాలుగు వికెట్లు చివరి ఓవర్‌లో నష్టపోవడం గుజరాత్ వీక్‌నెస్ బయటపెట్టింది. ఇదే ఆశిష్‌నెహ్రా కోపానికి కారణం అయింది. గిల్‌సెంచరీచేసినఅభినందించకపోవడం కెమేరాలకు చిక్కింది. సాయికిశోర్, పాండ్యాలు ఔట్ అయ్యాక గుజరాత్ బ్యాటింగ్ ఆర్డర్ దెబ్బతినడంపై నెహ్రా సీరియస్ అయ్యాడు. బ్యాటింగ్ విఫలంపై పాండ్యాతో చాలాసేపు చర్చించాడు. ప్లే ఆఫ్స్ చేరే క్రమంలో ప్రతి మ్యాచ్ మరీముఖ్యం. అందునా ఎస్‌ఆర్ హెచ్ ఎప్పుడు ఎలా ఆడుతుందో తెలియదు కాబట్టే నెహ్రా అంత ఆగ్రహానికి లోనయ్యాడు.



# నాకిష్టమైన ఫుడ్ ఇక్కడ లేదు!

## రవిశాస్త్రితో గుజరాత్ బౌలర్ మహ్మద్‌షమీ

**న్యూఢిల్లీ:** గుజరాత్ టైటాన్స్ మరో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో చెలరేగింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 34పరుగుల తేడాతో గెలిచి ప్లే ఆఫ్స్‌లోకి వెళ్లిన తొలిజట్టుగా నిలతిచింది. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్ సెచరీతో వీరవిహారంచేస్తే బంతితో షమీ నాలుగు వికెట్లు తీసి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. మ్యాచ్ అనంతరం ఎలాంటి డైట్ పాటిస్తావు అని కామెంటేటర్ రవిశాస్త్రి మాట్లాడితే దానికి షమీ సరదా సమాధానం ఇచ్చాడు.

నేను గుజరాత్‌లో ఉన్నానని, నాకిష్టమైన ఫుడ్ ఇక్కడ దొరడంలేదు. అయితేనేను గుజరాత్ వంటకాలను ఆస్వాదిస్తున్నట్లు చెప్పాడు. ఈమ్యాచ్‌లో షమీ నాలుగు వికెట్లు తీసిన మరో సీనియర్ బౌలర్ మోహిత్‌శర్మపై ప్రశంసలు కురిపించాడు. నేను నా బలాలపై దృష్టిపెడతాను. ఎప్పుడూ గుడ్ ఏరియాస్‌లో బంతులు సంధించేందుకే కృషిచేస్తానని రవిశాస్త్రికి చెప్పాడు. మిడిల్‌ఓవర్లలో మోహిత్‌శర్మలాంటిపేసర్ ఉండటంజట్టుకు ఎంతో కలిసివస్తోంది. ఆతడు తెలివిగా వైవిధ్యాన్ని జోడించి బంతులు వేస్తుంటాడని షమీ అన్నాడు. ఇప్పటికే ప్లే ఆఫ్స్‌లోకి చేరడంతో గుజరాత్ తన తర్వాత మ్యాచ్‌లో పలువురు కీలక ఆటగాళ్లకు విశ్రాంతి నివ్వనున్నట్లు సమాచారం. బెంగళూరు ఆర్సీబితో ఈనెల 21న గుజరాత్ తన చివరిలీగ్‌మ్యాచ్ జరగనుంది.

## ఐర్లాండ్‌తో సింగిల్‌మ్యాచ్‌కు లండన్ టీమ్!

**డబ్లిన్:** ఐర్లాండ్‌తోజరగనున్న ఏకైక టెస్ట్‌మ్యాచ్‌కు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. జూన్ ఒకటిన లండన్ వేదికగా ఈ టెస్టుమ్యాచ్‌ప్రారంభం కానుంది. ఈ టెస్టుమ్యాచ్‌కు ఇంగ్లండ్ స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ గాయం కారణంగా దూరం అయ్యాడు. అదేవిధంగా కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడుతూ గాయపడ్డ ఆ జట్టు వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ పూర్తి ఫిట్‌నెస్‌సాధించాడు. దీనితో ఆతడికి ఐర్లాండ్‌తో టెస్టు జట్టులో చోటుదక్కింది.



మరోవైపు కాలిగాయం కారణంగా సుమారు ఏడాదినుంచి జట్టుకు దూరంగా ఉన్న వికెట్‌కీపర్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టోకూడా ఈ టెస్టుతో మైదానంలోకి వస్తున్నాడు. ఇక టెస్టుల్లో ఇంగ్లండ్ వైస్ కెప్టెన్‌గా ఆలీపోప్‌ను సెలక్షన్‌కమిటీ నియమించింది. ఇక జట్టుపరంగా కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్, జేమ్స ఆండర్సన్, జోనాథన్ బెయిర్‌స్టో, స్టువర్ట్‌బ్రాడ్, హ్యారీబ్రూక్, జాక్‌క్రాలే, బెన్‌డకెట్, డాన్ లారెన్స్, జాక్‌లీచ్, ఆలీపోప్, మాత్యూపాట్స్ ఆలిరాబిన్సన్, జోరూట్ క్రిస్‌వోక్స్, మార్క్‌వుడ్‌లు జట్టుసభ్యులుగా ఉన్నారు.

# విండ్‌ఫాల్ టాక్స్‌ను తొలగించిన కేంద్రం

**న్యూఢిల్లీ, మే 16:** చమురు మార్కెటింగ్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. పెట్రోలియం క్రూడాయిల్‌పై విధించే విండ్‌ఫాల్ పన్నును కేంద్రం రద్దు చేసింది. విడ్‌ఫాల్ టాక్స్ రద్దు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ప్రకారం ఈ సమాచారం అందింది. గత యేడాది జులైలో తొలిసారిగా ప్రభుత్వం ఈ విండ్‌ఫాల్ టాక్స్‌ను విధించింది. అప్పటి నుంచి ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. ఏవియేషన్ టర్బైన్ ఇంధనంపై విండ్ ఫాల్ టాక్స్ లేదు. ప్రతి 15 రోజులకు చమురు ధరల హెచ్చుతగ్గుల ఆధారంగా, ప్రభుత్వం చమురుపై విండ్‌ఫాల్ పన్నును సమీక్షించి మారుస్తుంటుంది. మే 1న ప్రభుత్వం పెట్రోలియం క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ టాక్స్‌ను టన్నుకు రూ.4100కి తగ్గించింది. దీనిని డాలర్ రూపంలో టన్నుకు 50.14డాలర్లుగా ఉంచారు. ఏప్రిల్ 19న క్రూడాయిల్‌పై రూ.6400 లేవీ పెంచారు. ఏప్రిల్ 4న ప్రభుత్వం క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ పన్నును టన్నుకు రూ.3500 నుంచి పూర్తిగా తగ్గించింది. వాస్తవానికి ప్రైవేట్ రిఫైనరీలు ఈ పెట్రోలియం ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించడం ద్వారా ఎక్కువ లాభం పొందుతున్నాయి. దేశీయ మార్కెట్‌కు బదులుగా చమురు ఉత్పత్తులను విక్రయించడానికి ప్రయత్నిస్తున్నాయి. దీనిని తగ్గించడానికి ప్రభుత్వం ఈ విండ్‌ఫాల్ పన్ను విధించింది. అంతేకాకుండా రష్యా నుంచి




తక్కువ ధరకు చమురును దిగుమతి చేసుకుని ఎక్కువ ధరకు విదేశాలకు విక్రయించి లాభాలు పొందుతున్నారు. అయితే విండ్ ఫాల్ టాక్స్ తగ్గించడం వల్ల చమురు మార్కెటింగ్ సంస్థలకు లాభమని, ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం ఉండదని కొందరు చెబుతున్నారు.

# శాంటియాగో మార్టిన్‌పై ఇడి నజర్

**ముంబై, మే 16:** ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ 2002 మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనల ప్రకారం లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ రూ.457 కోట్ల విలువైన చర, స్థిరాస్తులను స్తంభింప చేసింది. లాటరీ రారాజు నివాసాలు, కార్యాలయాల్లో మే 11, 12 తేదీల్లో సోదాలు జరిగాయి. మార్టిన్ మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని ఈడీ ఆరోపించింది. మార్టిన్, ఇతరులపై పిఎంఎల్ఎ కింద కేసు నమోదు చేశారు. కోయంబత్తూరులోని ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్ రిజిస్టర్డ్ ఆఫీస్ ప్రాంగణాన్ని, సిక్కిం లాటరీల మాస్టర్ డిస్ట్రిబ్యూటర్ శాంటియాగో మార్టిన్ నివాస ప్రాంగణాన్నే కాకుండా చెన్నైలోని అతని కుటుంబసభ్యుల వ్యాపారం, నివాసాల్లో ఈడీ సోదా చేసింది. కేరళ రాష్ట్రంలో సిక్కిం ప్రభుత్వ లాటరీల విక్రయాలకు సంబంధించి వివిధ శిక్షార్హమైన నేరాలకు సంబంధించి సిబిఐ తుది నివేదిక ఆధారంగా మనీలాండరింగ్ దర్యాప్తు ప్రారంభించింది. పిఎంఎల్ఎ పరిశోధనల నుంచి ఎస్.మార్టిన్, అతని



అసోసియేట్ కంపెనీలు అండ్ సంస్థలు సిక్కిం ప్రభుత్వానికి ప్రైజ్-విజేత టిక్కెట్ల క్లెయిమ్‌ను పెంచి రూ.910 కోట్ల మేరకు చట్టవిరుద్ధంగా లాభపడ్డాయని కనుగొన్నారు. విలువైన చరాస్తులను స్తంభింపచేయడానికి పిఎంఎల్ఎ కింద ఆదేశాలు జారీచేశారు. ఫిక్స్‌డ్‌డిపాజిట్లు, మ్యూచువల్‌ఫండ్స్‌తో సహా రూ.157.7 కోట్లు, రూ.299.16 కోట్లు విలువైన స్థిరాస్తి పత్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# సెల్లర్ ఫీజులతో అమెజాన్ బాదుడు

**ముంబై, మే 16:** ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ కొన్ని కేటగిరీ వస్తువులకు సెల్లర్ ఫీజును పెంచింది. దుస్తులు, బ్యూటీ, కిరాణా, ఔషధాలు వంటి వివిధ రకాల వస్తువులపై విధించే సెల్లర్ ఫీజును సవరించింది. మే 31 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ఈ ఫీజు పెంచడం వల్ల ఆ భారాన్ని విక్రేతలు వినియోగదారుల నుంచి వసూలు చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అమెజాన్‌తో తమ వస్తువులను విక్రయించినందుకుగానూ విక్రేతల నుంచి కొంత మొత్తాన్ని అమెజాన్ వసూలు చేస్తుంది. ఇది ప్రతి కేటగిరీలో ఒక్కోలా ఉంటుంది. అమెజాన్ ప్రస్తుతం రూ.300 లోపు ఉన్న హెయిర్‌కేర్, బాత్, బ్యూటీ, షవర్ ఐటమ్స్‌కు 7శాతంగా ఉన్న ఫీజును 22.5 శాతానికి పెంచుతున్నట్లు అమెజాన్ ప్రకటించింది. మూలికలు, మసాలా దినుసులపై తక్కువ మొత్తంలో కొనుగోళ్లకు ఫీజును తగ్గించింది. అదే ఎక్కువ మొత్తంలో కొనుగోళ్లపై మాత్రం ఫీజును పెంచింది. కస్టమర్లకు చేసే తిరిగి చెల్లింపుల ఫీజును కూడా కొన్ని సందర్భాల్లో 40శాతం వరకు సెల్లర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. భారత్ లోని తనకున్న వివిధ వ్యాపారాల్లో 500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. నివేదిక ప్రకారం తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. అమెజాన్ వెబ్ సర్వీసెస్, మానవ వనరులు, సపోర్ట్ ఫంక్షన్‌ల నుంచి ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సమాచారం. ఈ తాజా తొలగింపులు మార్చి 2023లో చేసిన 9వేల ఉద్యోగాల కోత ప్రకటనలో భాగమని అమెజాన్ తెలిపినట్లు తెలిసింది. మార్చిలో అమెజాన్ తన క్లౌడ్ సేవలు, ప్రకటనలు, ట్విచ్ యూనిట్ల నుంచి మాంద్యం భయాల కారణంగా దాదాపు 9వేల ఉద్యోగాలను తగ్గించేందుకు నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత కంపెనీ సుమారు 18వేల మంది ఉద్యోగులను తొలగించారు. గత కొన్ని సంవత్సరాలుగా కంపెనీ గణనీయమైన మొత్తంలో ఉద్యోగుల్ని తీసుకుంది. అయితే అనిశ్చిత ఆర్థిక వ్యవస్థతో ఉద్యోగుల కోత తప్పలేదని కంపెనీ తెలిపింది. 'మేము నివసించే అనిశ్చిత ఆర్థిక వ్యవస్థ, సమీప భవిష్యత్తులో ఉన్న అనిశ్చితి కారణంగా మేము మా ఖర్చులు, హెడ్‌కౌంట్‌లో మరింత క్రమబద్ధీకరించాలని ఎంచుకున్నాము' అని సిఇఒ ఆండీ జాస్సీ ఉద్యోగులకు జారీచేసిన మెమోలో పేర్కొన్నారు.




# కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించిన గూగుల్

**న్యూఢిల్లీ, మే 16:** ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం కారణంగా దిగ్గజ కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా గూగుల్ కూడా ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ చేపట్టింది. యూట్యూబ్ వివిధ సేవలకు మద్దతిచ్చే దాని సంబంధించిన




కాంట్రాక్ట్ వర్క్‌ఫోర్స్‌ను గూగుల్ తగ్గిస్తోంది. బిజినెస్ ఇన్‌సైడర్ ప్రకారం ప్రభావితమయ్యే కార్మికులు ప్రధానంగా యూట్యూబ్‌కి పనిచేసేవారే అని తెలుస్తోంది. వీరంతా యూట్యూబ్ సోషల్ మీడియా ఖాతాలకు సంబంధించిన పనులను నిర్వహిస్తారు. గూగుల్ జనవరి నెలలో కంపెనీ పేరోల్‌లో ఉన్న తన ఉద్యోగులను తొలగించడం ప్రారంభించింది. సెర్చ్ దిగ్గజం దాదాపు 12వేల మంది ఉద్యోగుల ఉద్యోగాలను తొలగించింది. కాగ్నిజెంట్ తన మొత్తం శ్రామిక శక్తిలో దాదాపు ఒక శాతం ఉన్న 3,500 మంది ఉద్యోగులను రెండేళ్ల వ్యవధిలో తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఐటి కంపెనీ పొదుపును పెంచుకోవడానికి కార్యాలయ స్థలాన్ని కూడా ఆప్టిమైజ్ చేస్తుంది.

# వాణిజ్యం

**ముంబై, మే 16:** అంతర్జాతీయ కంపెనీలు వరుసగా ఉద్యోగాలకు కోతలు పెడుతున్నాయి. అమెజాన్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 18వేల మందిని తొలగించగా, మరో 9వేల మందిని కూడా ఇంటికి పంపించనున్నట్లు తాజాగా ప్రకటిం చింది. ఇందులో భారత్ నుంచే 500 మంది ఉన్నారు. దీనికి తోడు ఇప్పుడు బ్రిటిష్ టెలికం జెయింట్ వొడాఫోన్ కూడా 11వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. కంపెనీ షేరు ధర రెండు దశాబ్దాల కనిష్ట స్థాయికి పడిపోయిన సమయంలో ఈ

# వొడాఫోన్‌లో 11వేల మంది ఇంటికి..

నిర్ణయం వెలువడడం విశేషం. పోటీతత్వాన్ని పెంచుకునేం దుకు, కస్టమర్ల సేవల అనుభవాన్ని పెంచేందుకు పునర్ నిర్మాణంపై దృష్టిపెడతామని వొడాఫోన్ ప్రకటించింది. కంపెనీ వ్యయాలను పెద్ద మొత్తంలో తగ్గించుకోవడం ఉద్యోగుల తొలగింపునకు కారణంగా ఉంది. సులభంగా, చురుగ్గా సంస్థ నిర్మాణం ఉండాలని కోరుకుంటున్నట్లు వొడాఫోన్ నూతన సిఇఒ మార్గరిటా డెల్లా వల్లే తెలిపారు. ఆమె గత నెలలో వొడాఫోన్ కొత్త సిఇఒగా నియమితులయ్యారు. 'నా ప్రాధాన్యం కస్టమర్లు, సులభత్వరం, వృద్ధి. సంస్థను మరింత సరళంగా మార్చేస్తాం. సంక్లిష్టతలను తగ్గించి పోటీతత్వాన్ని పెంచుతాం. కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించడంపై వనరులను వినియోగిస్తాం అని ప్రకటించారు. 11వేల మందిని తొలగించడం అనేది వొడాఫోన్ చరిత్రలోనే అతిపెద్ద కోత కావడం విశేషం. వొడాఫోన్ నిర్ణయం భారత్‌లోని వొడాఫోన్ ఐడియా ఉద్యోగులపై ఎలాంటి ప్రభావం పడదు.




**ముంబై, మే 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. ఏ దశలోనూ సూచీలకు కొనుగోళ్ల మద్దతు దొరకలేదు. చివరికి సెన్సెక్స్ 413.24 పాయింట్లు క్షీణించి 61,932.47 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 131.95 పాయింట్లు నష్టపోయి 18,266.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.21 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్,

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్‌కంపెనీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, సన్ ఫార్మా, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నాలుగవ త్రైమాసికంలో వెసువియస్ ఇండియా ఫలితాలు ఇన్వెస్టర్లను మెప్పించడంతో మంగళవారం ఈ షేరు 20శాతానికిపైగా పెరిగి రూ.2,268.80 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకింది. రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుపై ఎంపిఎస్ లిమిటెడ్ రూ.20 డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఈ షేరు 20శాతం ర్యాలీ తీసి 1082 రూపాయల వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps